



శ్రీమహాగణాధిపతయే నమః

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ మహాత్రిపుర సుందరీ సమేత శ్రీమేధా దక్షిణామూర్తి దేవతాభ్యో నమః

మధుర వారి

శ్రీ విలంబ నామ సంవత్సర పంచాంగము

జ్యోతిష విజ్ఞాన కేంద్రము, విశ్వవిజ్ఞాన ప్రతిష్ఠానం వ్యవస్థాపకులు, వాచస్పతి, జ్యోతిషవిజ్ఞానభాస్కర, వాస్తుకళానిధి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహామహోపాధ్యాయ

18-3-2018 కీ.శే. శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రిగారి ఆశీస్సులతో..... **06-4-2019**













పంచాంగ కర్త:

'దైవజ్ఞ' యం.పి. శర్మ

(మధుర పాలశంకరమూర్తిశర్మ) బి.కామ్., బి.ఎల్., యం.ఏ., (జ్యోతిషం)





మధురవారి
సాయన - నిరయన శాస్త్రీయ
సంపూర్ణ దృక్సిద్ధాంత పంచాంగము

60 ఏళ్లుగా హైందవ సనాతన ధర్మాన్ని తూట్లుపొడుస్తున్న కమిటీ రిపోర్టు

అర్చకుల కష్టాలు తీరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలో మధుర వారి తొలి పంచాంగ కర్త:
దైవజ్ఞ గొడవర్తి సంపత్‌కుమార్ అప్పలాచార్య, పాల్వంచ

అడ్రసు: 17-14-6/1 కృష్ణనగర్, సీతంపేట రాజమహేంద్రవరం - 533 104.

వెల : అమూల్యం

విషయసూచిక

ఫోన్ : **0883-2426436** సెల్ : **9397919902**

వ్యవస్థాపకులు, రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ శ్రీ మధురకృష్ణమూర్తి శాస్త్రిగారి ఆశీస్సులతో....

విశ్వవిజ్ఞాన ప్రతిష్ఠానం(రి)రాజమండ్రి వారి

(వివిధ విజ్ఞాన పరిశోధనా గ్రంథాలయ సహిత సంస్థ) అనుబంధ సంస్థ

శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి కళాశాల

17-14-6/1, కృష్ణనగర్, సీతంపేట, రాజమండ్రి - 533104.

విద్యార్జన పిపాస కలిగిన పెద్ద వారి ఆశీస్సులతో.....

శ్రీమాన్ కె.యస్.ఆర్. వరదాచార్యులు గారు
రిటైర్డు సూపర్ఇన్‌డెంట్-ఎ.పి.జెన్‌కో,
శ్రీమధురకృష్ణమూర్తిశాస్త్రిగారి శిష్యులు - **ఖమ్మం**

శ్రీ పాలెపు బదరీనాథ్ శర్మ గారు
స్మార్త, ఆగమ, జ్యోతిష పండితులు ధర్మపురి
(తెలంగాణ) సెల్ : 9440857117

శ్రీ మధురవారి పంచాంగ గణితం నేర్చుకొన్న మొదటి సంIIరం (2017-18) బ్యాచ్ విద్యార్థులు

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు గారు
పూర్వ పద్ధతి పంచాంగ కర్త, దైవజ్ఞులు
విజయవాడ. సెల్ : 9848520336

శ్రీ బొర్రా శ్రీ వేంకటేశ్వర శర్మ అవధాని గారు
వేద,శ్రౌత, స్మార్త, జ్యోతిష పండితులు,
చైత్ర పక్ష పంచాంగ కర్త, హైదరాబాద్
సెల్ : 9848126845

శ్రీ డి. భవాని ప్రసాద శర్మ గారు
స్మార్త, జ్యోతిష మనోవిజ్ఞాన నిపుణులు
కాకినాడ; సెల్ : 9866031250

శ్రీ దిట్టకవి సుదర్శనాచార్యులు గారు
స్మార్త, ఆగమ, జ్యోతిష పండితులు మరియు దేవాలయ అర్చకులు - విజయవాడ
సెల్ : 9705791369

శ్రీ మధురవారి పంచాంగ గణితం నేర్చుకొన్న మొదటి సం॥రం (2017-18) బ్యాచ్ విద్యార్థులు

శ్రీ ఈరంకి సుబ్బారావు (సుబ్రహ్మణ్యశర్మ) స్మార్త, ఆగమ, జ్యోతిష పండితులు-జంగారెడ్డిగూడెం సెల్ : 9849095966	**శ్రీ గొడవర్తి సంపత్ కుమార్ అప్పలాచార్యులు** స్మార్త, ఆగమ, జ్యోతిష పండితులు-పాల్వంచ (తెలంగాణ) సెల్ : 9393569333	**శ్రీ సిహెచ్. గోపి శర్మ సిద్ధాంతి** భువనేశ్వరి దేవి పీఠాధిపతులు పెద్దాపురం సెల్ : 9866193557
శ్రీ ఎ.శివకుమార్ స్మార్త, జ్యోతిష పండితులు మదనపల్లి సెల్ : 9440350226	**శ్రీ ఎ. ఫణికుమార్** స్మార్త, జ్యోతిష పండితులు శ్రీకాకుళం సెల్ : 9676560554	**శ్రీ సిహెచ్. ప్రకాష్ శర్మ** దేవాలయ అర్చకులు మార్టేరు సెల్ : 9963226936
శ్రీ కె. సదాశివ కుమార శర్మ దేవాలయ అర్చకులు కాతేరు సెల్ : 9848825119	**శ్రీ ఎన్.వి.ఎన్.ఆర్. ప్రసాద్** జ్యోతిష పండితులు విశాఖపట్నం సెల్ : 9848293524	**శ్రీ కె. శశిమౌళి** శ్రీవిద్యోపాసకులు పాలకొల్లు సెల్ : 7207710100
శ్రీ పి. భరత్ శర్మ స్మార్త, ఆగమ,జ్యోతిషపండితులు ధర్మపురి (తెలంగాణ) సెల్ : 490039298	**శ్రీ చింతా శివయ్య** స్మార్త, ఆగమ పండితులు నిడదవోలు సెల్ : 9440739089	**శ్రీ ఎన్. బాలభాస్కర** ప్రముఖ వాస్తు పండితులు కొమరగిరి పట్నం సెల్ : 9949250888
శ్రీ వై. వి. వి. శివ రామకృష్ణ చిత్రకారులు తిరుపతి సెల్ : 7207222577	**శ్రీ యు. ఎన్. శాస్త్రి** రిటైర్డ్ ఆర్.ఐ. కిర్లంపూడి సెల్ : 9618145959	**శ్రీ ఎ. చక్రపాణి** దేవాలయ అర్చకులు జగ్గయ్యపేట సెల్ : 9848163192
శ్రీ ఎన్.ప్రసాదు కంప్యూటర్ లెక్చరర్ రామచంద్రాపురం 08855-236473	**శ్రీమతి కవితా రెడ్డి** హిందీ టీచర్ మరియు ఆయుర్వేదం డాక్టర్ హుజూర్‌నగర్ సెల్ : 9666637704	**శ్రీ యలమంచిలి నాగ సిద్ధాంతి** దేవాలయ అర్చకులు, ఏలేశ్వరం సెల్ : 9949559436

శ్రీమతి సిహెచ్. స్రవంతి
కడప
9908955368

జ్యోతిష విజ్ఞానకేంద్రము
17-14-6/1, కృష్ణనగర్, సీతంపేట, రాజమండ్రి - 533104. ఫోన్ (0883-2426436), సెల్ : 9397919902e-mail : sarma.astro@gmai.com



శ్రీపాద వెంకటరమణ
దైవజ్ఞ శర్మగారు
జననం 3-10-1884
మరణం 20-11-1968

శ్రీ మహాగణాధిపతయే నమః
శ్రీ మహాత్రిపుర సుందరీ సమేత శ్రీ మేధా దక్షిణామూర్తి దేవతాభ్యో నమః
శ్రీరస్తు   శుభమస్తు   అవిఘ్నమస్తు

శ్రీ విలంబ
నామ సంవత్సర పంచాంగము

(శాస్త్రీయ దృగ్గణిత పంచాంగము-సౌరాది సర్వ సిద్ధాంత సమ్మతములైన
ఛాయార్క-సంస్కృత కరణార్కానీతములైన అయనాంశములు 18-3-2018
(ఉగాది)కి భా॥ 21^{o}-6'-59"



శ్రీ మధుర కృష్ణమూర్తి
శాస్త్రి గారు
జననం 28-02-1928
మరణం 06-04-2016

దైవ ప్రార్ధన

శ్లో॥ విఘ్నేశవిధి మార్తాండ చంద్రేంద్రోపేంద్రవందిత। నమోగణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే
అచింత్యావ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే। సమస్త జగదాధారమూర్తయే బ్రహ్మణే నమః॥ లంబోదర పదాంభోజ ముఖచంద్ర కరోత్కరః। ప్రత్యూహ తిమిరాపూరం దూరీ కరోతునః। శారదేందు సమదీప్తి సుందరీం సుదరీం సలిలం జన్మ జన్మనః। భక్తపాలనసకలా విశారదాం శారదాం సతతమాశ్రయా మహే॥

గురుస్తుతిః:- శ్రీమచ్ఛ్రీపాద వంశాంబుధి హిమకిరణంధీ విశేషాత్త కీర్తిం శ్రౌతస్మార్తాది విద్యాచణ మలఘు గుణం సాహితీ సత్రపూర్ణం। సిద్ధాతార్కాద్యనేకాగమ గణితలసద్గోళ తత్వార్ధ విజ్ఞం శిష్యైఘైరర్చి తాంఘ్రిం శచీదేవీ వేంకటరమణ గురుంభావ యామ్యం తరంగే॥ శిష్యోహం కృష్ణశాస్త్రీతి విఖ్యాతో మధురాన్వయః। శచీదేవీ వేంకయార్య సుత శ్శాస్త్రజ్ఞ పూజితః। సౌరాది సర్వసిద్ధాంత సంమతం సుస్ఫుటం హియత్॥ పండితై ర్భహుభిర్మాన్యం శ్రౌతస్మార్త క్రియార్హకం॥గురుమార్గానుసారేణశాస్త్రీయస్ఫుటకర్మణా ।గణితేన తనోమ్యేతత్పం చాంగం సౌరమార్గతః॥

మా గురుపరంపరలో మొదటివారు శ్రీశ్రీశ్రీ బాపూదేవశాస్త్రిగారు వీరి శిష్యులు మహా మహోపాధ్యాయ శ్రీ సుధాకర ద్వివేది మహాశయులు. వీరి శిష్యులు మహా మహోపాధ్యాయ, శ్రీ ఝోపాఖ్య మురళీధర్మశర్మగారు, వీరి శిష్యులు జ్యోతిషాచార్య శ్రీ వే॥బ్రహ్మశ్రీ శ్రీపాద వెంకటరమణదైవజ్ఞ శర్మగారు అందరకు వందశతములనర్పించి, వీరి శిష్యుడు మధుర శచీదేవీ వెంకయ్యదంపతుల ప్రధమపుత్రుడు మరియు మా తండ్రిగారైన మహామహోపాధ్యాయ శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రిగారి ద్వితీయ కుమారుడను, శిష్యుడనైన నేను మధుర పాలశంకర మూర్తి శర్మ మరియు నా శిష్యులు కలిసి గురూపదేశమార్గమున సూర్య సిద్ధాంతోక్త గణితప్రక్రియ ననుసరించి దృక్తుల్య (దృగ్గణిత) పంచాంగమును రచించి ప్రకటించుచుంటిమి. ఆస్తిక మహాశయులు దీని సత్యత్వమును గ్రహించి, ఆచరించి సత్ఫలితములను పొందగలరని మనవి చేయుచుంటిమి.

జ్యోతిశ్శాస్త్రప్రశంసా:-జ్యోతిశ్శాస్త్రంమహాపుణ్యం ప్రత్యక్ష మపిగోపితం।చంద్రార్కౌసాక్షిణౌతత్రశ్రౌతస్మార్తాది సాధనం।

తా. జ్యోతిశ్శాస్త్రము గొప్ప పుణ్యమును కలుగచేయును. ప్రత్యక్షముగ నున్నట్లు కనుపించినను చాల రహస్యములతో కూడినది. ఈ శాస్త్రమునకు సూర్యచంద్రులే ప్రత్యక్షసాక్షులు. మరియు యీ శాస్త్రము శ్రౌత, స్మార్తాది సర్వకర్మలను ఆచరించుటకు సాధనముగ నున్నది.విశేషము:- వేదములందు విధించబడిన యజ్ఞయాగాదులను చేయుటకు, స్మృతులందు మహర్షులు చెప్పిన క్రియలను చేయుటకు తిధి-నక్షత్ర-యోగ-కరణములు ముఖ్యము. ఈనాలుగు సూర్య-చంద్రుల సంబంధమువలన సాధించబడును. 1 చంద్ర-సూర్యాంతరమువలన తిధినిసాధించుట 2 చంద్రుడేనక్షత్ర మందున్నాడో తెలుసుకొని నక్షత్రమును సాధించుట. 3 చంద్రసూర్యుల కలయిక వలన యోగమును సాధించుట 4 తిధి ప్రమాణములో సగభాగమును గ్రహించి కరణమును సాధించుట. 5 వారము శాస్త్రపరంపరగ గ్రహించబడును. ఈ 5 అంగములకు పంచాంగమనిపేరు. సమస్త కర్మానుష్ఠానములకు యీ 5 అంగములు ముఖ్యములు.

స్కంధ త్రయాత్మకం శాస్త్ర మాద్యం సిద్ధాంత సంజ్ఞకం।ద్వితీయంజాతక స్కంధం తృతీయం సంహితా హ్వాయమ్।

తా. జ్యోతిశ్శాస్త్రము 3భాగములుగనున్నది. 1సిద్ధాంతభాగము 2 జాతకభాగము 3 సంహితా భాగము అనబడుచున్నది.

వేదాస్తావద్యజ్ఞ కర్మప్రవృత్తాయజ్ఞాః ప్రోక్తాస్తేతు కాలాశ్రయేణ।శాస్త్రాదస్మాత్కాల బోధోయత స్స్యాద్వేదాంగత్వం జ్యోతిష స్యోక్తమస్మాత్।

తా. వేదములు యజ్ఞములను చేయవలయునని చెప్పుచున్నవి. యజ్ఞములు కాలాధీనములై యున్నవి. అనగా ఏ కాలమందు యే యజ్ఞము చేయవలెనో తెలుసుకొనవలెను. అట్టి కాలమును జ్యోతిశ్శాస్త్రము తెలుపును. కాలమును తెలియచేయునది గనుక యీ శాస్త్రము వేదాంగమైనది.

శబ్ద శాస్త్రం ముఖం జ్యౌతిషం చక్షుషీశ్రోత్రముక్తం నిరుక్తం కల్పఃకరౌ।
యాతు శిక్షాస్య వేదస్యసానాసికా పాద పద్మద్వయం ఛందాద్యై ర్బుధైః।

తా. పూర్వపు ఋషీశ్వరులు వేదములకు శబ్ద (వ్యాకరణ) శాస్త్రము ముఖమని, జ్యోతిషము రెండు నేత్రములని, నిరుక్తము చెవులని, కల్పము చేతులని, శిక్ష వేదమునకు ముక్కు అని, చంధస్సు రెండుపాదములని తెలిపిరి. విశేషం:- వేదాంగములు 6గ నున్నవి 1 శిక్ష 2 వ్యాకరణం 3 ఛందస్సు 4 నిరుక్తము 5 జ్యోతిషము 6 కల్పము అని వాని నామములు.

వేద చక్షుఃకిలేదం స్మృతం జ్యోతిషం ముఖ్యతాంగేషు మధ్యేస్యకే నోచ్యతే॥
సంయుతోపీతరైః కర్ణనాసాది భిశ్చక్షుషాంగే నహీనోన కించిత్కరః।

తా. జ్యోతిశ్శాస్త్రము వేదమునకు నేత్రములని చెప్పుటచేత సర్వాంగములలోను అతిముఖ్యమైనదిగ చెప్పబడెను. ఏ మనుజుడైనను ముక్కు,చెవులు కాళ్ళు,చేతులు మొదలైనవి కలవాడైనను నేత్రములులేనివాడు (గ్రుడ్డివాడు) లోకములో ఎందుకును పనికిరాడో అట్లే కాలబోధక శాస్త్రములేనిదే వేద ములు కూడ అట్లే అగును. అనగా ఉపయోగములేకుండ వుండును అని భావము.

అథ దైవజ్ఞలక్షణం।అద్వేషీ నిత్యసంతోషీ గణితా గమపారగః।

ముహూర్తగుణదోషజ్ఞో వాగ్మీకుశల బుద్ధిమాన్‌శాంతశ్చామృత వాక్సౌమ్యః త్రికాలజ్ఞో జితేంద్రియః। నిత్యకర్మరతో యోవై సదైవజ్ఞః ప్రకీర్తితః॥

తా. దైవజ్ఞుడు ద్వేషములేనివాడు, నిత్యము సంతోషము కలవాడు, గణితశాస్త్రమును సమగ్రముగ నేర్చినవాడు, ముహూర్తములందుగల గుణ దోషములను బాగుగ తెలిసినవాడు, మంచివాక్కు కలవాడు, క్షేమమును తలంచు బుద్ధికలవాడు, శాంతచిత్తముకలవాడు, సౌమ్యుడు, భూతభవిష్య ద్వర్తమానములను తెలిసినవాడు. ఇంద్రియనిగ్రహము కలవాడు, నిత్యకర్మానుష్ఠానమును చేయువాడునై యుండవలెను.

దశదిన కృతదోషంహంతి సిద్ధాంత వేత్తా త్రిదిన జనితమంహస్తంత్ర వేత్తానరాణామ్॥

కరణభగణ వేత్తాచైకరాత్రోత్థపాపం జనయతి బహుపాపం చైవనక్షత్ర సూచీ॥ నక్షత్రసూచీలక్షణం॥

తా. సిద్ధాంత గ్రంథములను (సూర్య,బ్రహ్మ,వసిష్ఠాది సిద్ధాంత గ్రంథములను) బాగుగ చదివినవాడు 10 దినములలో చేసిన పాపమును పోగొట్టువాడు, తంత్ర గ్రంథములను చదివినదైవజ్ఞుడు 3 దినముల పాపమును పోగొట్టు శక్తికలవాడు, కరణ గ్రంథములను, గ్రహ భగణాది గణితమును నేర్చినవాడు, 1రోజు పాపమును పోగొట్టువాడు అగును. (ఇట్టి వారిని ఎవరు దర్శించెదరో వారి పాపములను పోగొట్టువారని భావము) నక్షత్ర సూచి యగు వానిని చూచినచో ఎక్కువ పాపము వచ్చును.

నక్షత్ర సూచీ లక్షణము - నక్షత్ర సూచి అనగా ఎవరు?

అవిదిత్వైవ యశ్శాస్త్రం దైవజ్ఞత్వం ప్రపద్యతే॥ నక్షత్రసూచీ స భవేత్సర్వకర్మ బహిష్కృతః।

అగణిత సాంవత్సరిక షడ్గుణ హీనస్తు జగతియో మంత్రీ॥ శాస్త్రవిహీనో వైద్యస్త్రయశ్చ పురుషాభవంతి యమదూతాః॥

తా. జ్యోతిశ్శాస్త్రమును గురుముఖతః ఎవరు చదువకుండ దైవజ్ఞుడని చెప్పుకుంటారో వానిని నక్షత్ర సూచి అందురు. ఇట్టివాడు సర్వ కర్మలయందు అనర్హుడుగ బహిష్కరింపబడును. గణిత శాస్త్రమును తెలియని దైవజ్ఞుడు, సద్గుణ సంపదలేని మంత్రి, వైద్యశాస్త్రమును చదువకుండ వైద్యం చేయువాడు, యీ ముగ్గురు యమ దూతలుగ చెప్పబడినారు.

రాజ్ఞో దైవజ్ఞ పూజాప్రకారః॥ యస్తుసమ్యగ్వి జానాతి హోరాగణిత సంహితాః అభ్యర్చస్స నరేంద్రణ స్వీకర్తవ్యోజయైషిణా। అప్రదీపా యథారాత్రి రనాదిత్యం యథానభ। తథా సాంవత్సరో రాజాభ్రమత్యంధ ఇవాధ్వని॥ నా సాంవత్సరికే దేశేవస్తవ్యం భూతి మిచ్చతా । చక్షుర్భూతోహి యత్రైషః పాపం తత్ర న విద్యతే। తస్మా ద్రాజ్ఞాధిగం తవ్యోవిద్వాం త్సాంవత్సరాగ్రణీః। జయామాయుః శ్రియంభోగా యశస్స మను భీప్సతా॥ అబ్దాదౌ ప్రాతరుత్థాయ దంతధావన పూర్వకం। స్నాన సంధ్యాధికం కృత్వా వర్ణాచార క్రమేణచ। అబ్దాదౌ మిత్ర సంయుక్తో మంగళ స్నాన మాచరేత్। వస్త్రైరాభరణైః దేహమలం కృత్యతతశ్శుచిః। ఉదఙ్ముఖో ప్రాఙ్ము ఖోవా దైవజ్ఞస్యతు సన్నిధౌవిఘ్నేశం భారతీం ఖేటాన్ దైవజ్ఞం బ్రాహ్మణాన్ గురూన్ । సంపూజ్య వత్సరఫలం సాంగో పాంగం యథాక్రమమ్॥ వికాస వదనో ధీమాన్‌సమ్యక్ జ్ఞాత్వాఫలంలభేత్ । యద్వర్షాదౌనింబ కుసుమశర్క రామ్లఘృతైర్యుతం॥ భక్షితంపూర్వ యామేస్యాత్తద్వర్షం సౌఖ్య దాయకమ్. శ్రీ మహాగౌతమీ తీర్థస్థరాజమహేంద్ర నగర్యాః ద్వాదశాం గుళశంకుజనిత విషువచ్ఛాయాంగుళాని 3-52 యల్లంకో జ్జయనీ పురోపరి కురుక్షేత్రాది దేశాన్ స్పృత్వాసతం మేరు గతంబు ధైర్నిగదితా సామధ్యరేఖాభువ ఇత్యుక్త భూమధ్యరేఖాతః ప్రాగ్దేశాంతర వినాడికాః 61 పరమ దినప్రమాణం 32-33 పరమక్షయ దినప్రమాణం 27-37.

తా॥ పూర్వము జయమును అపేక్షించే మహారాజులు తమ ఆస్థానములోనున్న దైవజ్ఞుని (జ్యోతిషశాస్త్ర పండితుని)ని గౌరవించి పూజించేవారు. నేటిపరిపాలకులు తమ పరిపాలనలో నున్న రాష్ట్రమునందు ముఖ్యమంత్రివర్యుల సమక్షములో జాతక, సిద్ధాంత, సంహితలందు సమగ్రమైన జ్ఞానముకల జ్యోతిశ్శాస్త్రజ్ఞుని పూజించవలెను. దీపములేని రాత్రి యందు, సూర్యదర్శనము కాకుండ చీకటి కమ్మిన పగటియందు వస్తువులను గ్రుడ్డివానివలె వెతికినట్లు దైవజ్ఞుడు (మార్గదర్శకుడు)లేని రాజు కూడ గ్రుడ్డివాడిగా వీధిలో తిరిగినట్లు తిరుగును. ధర్మబద్ధమైన సకలైశ్వరములను కోరు వారు దైవజ్ఞుడులేని దేశమందు నివసింపరాదు. నేత్రస్థానీయుడైన దైవజ్ఞుడెక్కడ వుండునో అక్కడ ఏవిధమైన పాపమున్ను ఉండదు. పై కారణములవలన జయము, ఆయువు, సంపదలు, భోగము యశస్సును కోరుకొను ప్రభువు దైవజ్ఞుని తప్పక పొందియుండవలెను. సంవత్సరాది దినమున ఉ దయముననే నిద్రనుండి లేచి దంతధావనాదికముతో స్నానము చేసి, వారి వారి వర్ణాచార క్రమముగ సంధ్యావందనాదికమును కూడ పూర్తిచేసిన తరువాత, మిత్రులతో కూడినవాడై అభ్యంగన స్నానమును (తలను అంటుకొనుట) చేయవలెను. మధుమాసమనగా చైత్రమాసము ప్రవేశించగానే, ఆనాటి శుద్ధ పాడ్యమిరోజున సూర్యదర్శనమైన తరువాత ప్రతిమనుజుడు తన స్నేహితులతో కలసి అభ్యంగన స్నానమును చేయవలెను. స్నానమైన పిమ్మట నూతన వస్త్ర-ఆభరణాదులతో దేహమునలంకరించుకొని, శుచిమంతుడై దైవజ్ఞుని సమీపమందు తూర్పు లేక ఉత్తరముఖమున ఆసీనుడై విఘ్నేశ్వరుడును-సరస్వతిని-రవ్వాదిగ్రహములను-దైవజ్ఞుడను-గురువులను వీరినందరిని పూజించి, సాంగోపాంగముగ సంవత్సర ఫలమును వికాసవదనుడై బుద్ధిమంతుడై సావధానముగ బాగుగ తెలుసుకొని మంచి ఫలితములను పొందవలెను. ఈనాడే(సంవత్సరాది)మొదటి యామములో ననగా ఉదయము 9గం॥లలోపుగ, పటికబెల్లం,చింతపండు, నెయ్యితో కలిపిన వేపపూవును తినినచో ఆ సంవత్సరమంతయు సుఖము కలుగును.

మహాగౌతమీ నదీతీరమందు గల రాజమహేంద్రనగరమునకు ద్వాదశాంగుళ శంకువువలన కలిగిన విషువచ్ఛా యాంగుళములు 3-52' లంక-ఉజ్జయిని పట్టణముల మీదుగ కురుక్షేత్రాది దేశములను తగిలిన సూత్రమేరు వును చేరునను పండిత వచనములచేత యీ రేఖ భూమధ్య రేఖయి చెప్పిన రేఖ నుండి తూర్పుగ దేశాంతర వినాడికలు (విఘడియలు) 61. ఇక్కడ పరమ దిన ప్రమాణము 32 ఘ-33 వి॥ఘ॥ పరమ క్షయదిన ప్రమాణము 27 ఘ 37 వి॥ఘు॥లు.

మేషాది రాశుల ప్రమాణము (రాజమండ్రి ప్రాంతమునకు)

మేషస్య: 4-20 వృషభస్య:4-56, మిథునస్య:5-26, కర్కటకస్య:5-31, సింహస్య: 5-20 కన్యాయాః:5-15 తులాయా: 5-24, వృశ్చికస్య:5-33, ధనుషః: 5-19; మకరస్య: 4-43; కుంభస్య: 4-11, మీనస్య: 4-2.

ముఖచిత్ర వివరణ :

60సం॥లుగా సనాతన ధర్మమునకు తూట్లు పెడుతున్న కేలండర్ రిఫార్మ్ కమిటి రిపోర్టు

కేలండర్ రిఫార్మ్ కమిటి అంటే ఏమిటి? వాళ్ళ రిపోర్ట్‌లో ఉన్న అంశాలేమిటి? అవిఅందరికి ఆమోద యోగ్యమేనా? అసలు ఈ కమిటీవారికి పంచాంగాలపై, భారతీయసిద్ధాంతాలపై అభిప్రాయం ఏమిటి? ఈ విషయాల సమహారమే ఈవ్యాసం. మాగురువుగారు కీ.శే.బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రిగారు కేలండర్ కమిటివారి లోపాలపై 50సం.రాలు తమ జ్యోతిష విజ్ఞానపత్రికలోను, వివిధ ఇతరపత్రికలలోను, జాతీయ వేదికలపై తెలియ చేసినా, మనవారికి స్వతసిద్ధంగా వుండే నిర్లిప్త ధోరణి,జరుగుతోందిగా ఇప్పుడు మార్పు అవసరమా అనే దాటివేత ధోరణి, వివిధ పంచాంగకర్తలు తమ సిద్ధాంతాలు మాత్రమే సరియైనవనే అభిప్రా యముల కారణంగా ఎటువంటి సంస్కరణలు అమలులోకి రాలేదు సరి కదా! మాదే సరియైనది,ప్రభుత్వ ఆమోదిత దృక్సిద్ధమనే వాక్యాలతో తాము చేసే పనులను సమర్ధించుకుంటు న్నారు. ఏ బుద్ధితో ఈ కమిటి రిపోర్ట్ ఇచ్చింది. మన పంచాంగాలను సంస్కరించడమంటూ హిందు సిద్ధాంతా లను దారుణంగా విమర్శిస్తూ, మనకు ఏమి చేతకాదనే అభిప్రాయం కలిగివున్నారు. ఇపుడు ఈ రిపోర్ట్‌లోని అంశాలను క్లుప్తంగా పరిశీలిద్దాం.

కమీటి ఏర్పాటు : కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి, భారత ప్రభుత్వం వారిచే 1952లో ఏర్పాటు చేయబడిన సంస్థ.

ఉద్దేశం : ఈ దేశంలో ప్రస్తుతం వాడుకలోవున్న పంచాంగములను శాస్త్రీయ పద్ధతిలో పరిక్షించి, భారతదేశమంతా వాడుకునేవిధంగా నిర్ధిష్టమైన ఏకరీతి పంచాంగాన్ని రూపొందించడం.

ఇందులో సభ్యులు : (1).ప్రొ.యం.యస్.సాహా,ఛైర్మెన్, (2). డా.కే.యల్.ధప్తారీ (3).డా.గోరఖ్‌ప్రసాద్,(4).జే.యస్.కరిందికర్, (5).ఎన్.సి.లహరి (6).ఆర్.వి.వైద్య,(7).ప్రొ.ఏ.సి.బెనర్జీ. ఈ కమీటి వ్యవహారాలన్ని నడిపినవారు పైనచూపిన 5,6. మధ్యలో చిన్న మార్పులు జరిగినా ప్రధాన మైన సభ్యులు వీరే.

అనుసరించిన పద్ధతి : దేశంలో వాడుకలో వున్న పంచాంగములను పంపమని పంచాంగకర్తలను కోరూతూ, వారి గణిత పద్ధతి, అయనాంశ మొదలైన సాంకేతిక వివరాలను తెలియచేయమని నమూనా పత్రాన్ని విడుదలచేసారు. పంచాంగనిర్మాణంలో తగుసూచనలు చేయమని ప్రజలను, వివిధ సంస్థలను కోరుతూ పత్రిక ప్రకటనలను విడుదల చేసారు. దీనికి సమాధానంగా 58మంది సిద్ధాంతులు తాము రూపొదించిన పంచాంగములు, వారు అనుసరించే పద్ధతులకు సంబంధించి నమూనా పత్రాన్ని సమాధానాలతో పంపించారు. ఇక పంచాంగ సంస్కారముల కోసం వివిధ వ్యక్తులు, సంస్థల నుండి అందుకున్న సూచనలు అందినవి 47.

(నోట్-మా గురువుగారు చెప్పిన విశేషాలనుసరించి మరికొంత మంది పంపించినప్పటికి అవి అందలేదని, సమయానికి అందలేదని కొందరివి తిరస్కరించారని అందులోను శ్రీశ్రీపాదవారిది, మా గురువుగారి పంపిన సూచనలు ఉన్నాయని చెప్పారు)

కమిటీ మీటింగులు : కమిటీవారు నిర్వహించిన సమావేశాలు మొత్తం 3. మొదటి సమావేశం ప్రకృతివనరులు&శాస్త్రీయ పరిశోధన సహాయమంత్రి గౌ.డి.కే.మాలవ్యగారి అద్యక్షోపన్యాసంతో ప్రారంభమైంది. విధి విధానాలు, సాధరణ పంచాంగ స్వరూపం, కాలగణన గురించి పంచాంగం రూపొందించ వలసిన పద్ధతిపై చర్చలు చేసారు. (1953 ఫిబ్రవరి 21). రెండవ సమావేశానికి ఇద్దరు సభ్యులుహాజరుకాలేదు.ప్రస్తుత యిబ్బందు లకు కారణమైన నిర్ణయాలను ఈ సమావేశంలో పరిశీలించి, **వివిధ రాష్ట్రములలో అమలయ్యే పండుగలను పంచాంగాలలో తెలియచేయాలని, నక్షత్రగణన కృత్తికనుండి ప్రారంభించాలని, ఇది శాస్త్రీయ పద్ధతని డా.గోరఖ్ ప్రసాదు సూచించినా దానిని మిగిలిన సభ్యులు అంగీకరించ లేదు. కొందరు స్థిరఅయనాంశను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. స్థిర అయనాంశలు శాస్త్ర విరుద్ధమని దానిని తిరస్కరించారు. మరికొందరు (స్థిర అయనాంశవారు) మేము ఒక అయనాం శను అనుసరించి 4సం.రాల పంచాంగాన్ని తయారుచేసామని, ఈ సమయంలో ఏవైనా మార్పులు చేసినా, మేము తయారు చేసిన పంచాంగాన్ని పునర్విమర్శ చేయవలసిలసి వస్తుంది ఇది ఎంతో సమయం, శ్రమతో కూడుకున్న విషయమని, లాహరి, శ్రీవైద్య చెప్పడం, ఏదైనా 2,3నిమిషాలు తేడాలుంటే పెద్దగా శ్రమించకుండానే మార్పులు చేసుకోవచ్చని నిక్కచ్చిగా చెప్పడం జరిగింది.**(1954 మార్చి 8). 3వది చివరి సమావేశం 13సెప్టెంబరు 1954నాడు జరిగింది. ఈ సమావేశంలో తమ ప్రతిపాదనలను, తాము ప్రయోగాత్మకంగా రూపొందించిన పంచాం గాన్ని ప్రభుత్వానికి పంపడానికి ఏర్పాటు జరిగాయి. ఈ సమావేశానికి డా.దఫ్తారీ, డా.గోరఖ్ ప్రసాద్, శ్రీకరిందికర్ వీరు ముగ్గురు అనారోగ్య కారణాలచే రాలేదు.

కమిటివారి సూచనలు.

1.వసంత విషువత్తు మరుసటి దినం నుండి సంవత్సర ఆరంభం.

2.సాధరణ సంవత్సరం 365రో, లీపు సంవత్సరంలో 366 రోజులు. శక సంవత్సరానికి 78కలుపగా వచ్చిన మొత్తం 4చే భాగిస్తే అది లీపు సంవత్సరం అవుతుంది.

3.సంవత్సర ప్రారంభ మాసం చైత్రం. మాసముల అవధి ఇలా ఉంటుంది. చైత్రం 30రో(31లీపు),వైశాఖం, జ్యేష్ఠం, ఆషాఢ, శ్రావణం, భాద్రపద మాసాలు 31రోజులు, ఆశ్వయుజ, కార్తీక, మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణాలు 30రోజుల చొప్పున.

4.ఋతువుల ప్రారంభం ఇలా ఉండాలి.

గ్రీష్మ(వేసవి)-వైశాఖ & జ్యేష్ఠం,వర్ష(వానాకాలం)-ఆషాఢ& శ్రావణం,శరద్-భాద్రపద&ఆశ్వయుజ,హేమంత(శీతల)-కార్తీక&అగ్రహాయణ,శిశిర(ఆకురాలు)-పౌష్య&మాఘ, వసంత-ఫాల్గుణ& చైత్రములు.

5.చాంద్రమాసాలు- విషువద్బిందువుకు $23^{0}15'$దూరం లో ప్రారంభమవుతాయి.(1954సం.లో).ఈనెలలు సూర్యుని సాయన స్థితితో సారుప్యంగ సాగుతాయి. సౌరవైశాఖం $23^{0}15'$ తో ప్రారంభమవుతుంది. సౌర చైత్రం $353^{0}15'$తో ప్రారంభం.

6. మతపరమైన వ్యవహారాల్లో చాంద్రమాసాలు శుక్ల పాడ్యమితో ప్రారంభమవ్వడమే కాకుండా సౌరమాసాలకు చెప్పబడిన పేర్లతోనే ప్రారంభమవుతాయి. ఒక సౌరమాసంలో 2చాంద్ర మాసములు ఏర్పడితే మొదటి మాసాన్ని అధిక/మల మాసమని, తరువాత మాసాన్ని నిజ/శుద్ధమని పిలవాలి.

7. $13^{0}20'$ ప్రమాణం కలిగిన ఒక నక్షత్రం నుండి చంద్ర చలనం లేదా రవి ఆ నక్షత్రంలో ప్రవేశించడం అనేది స్థిరనక్షత్రాలతో కూడిన చర అయనాంశల ఆధారంగా లెక్కించాలి. 21మార్చి 1956 నాటికి అయనాంశ $23^{0}15'$గా తీసుకోబడింది.ఇక్కడ నుండి క్రమంగా 50' 27"వార్షికగతితో పంచాంగములను రూపొందించాలి.

8. పౌర వ్యవహారములలో దినమనేది భారతదేశ మధ్య స్థానానికి, అంటే $82^{0}30'$ తూర్పు రేఖాంశం, $23^{0}11'$ఉత్తర అక్షాంశం పై అర్ధరాత్రి నుండి అర్ధరాత్రివరకు, మతపరమైన వ్యవహారాలకు సూర్యోదయాదిగా దినగణన చేయడం.

9. రవి చంద్రుల స్థితులను అత్యాధునిక పద్ధతులద్వారా లెక్కించ డమే కాకుండా, ఈ స్థితిగతులు ప్రత్యక్షవేధకు సరిపోయే విధంగా చూడడం జరుగుతుంది. ఈ విషయాలన్ని కేలండర్ రిఫార్మ్ కమిటి రిపోర్ట్ మొదటి భాగంలో వివరంగా చూపబడ్డాయి. కేలండర్ కమిటీవారు తమ రిపోర్ట్ 2వ భాగంలో మతపరమైన పండుగలు సాధరణ నియమాలనే పేరుతో చాంద్రమాన,సౌరమాన పండుగలను ఇవ్వడం జరిగింది. ఈ కమిటివారికి భారతదేశమంటే తూర్పున బెంగాలు,ఒరిస్సాలు, అస్సాం, పశ్చిమంలో మహారాష్ట్ర,దక్షిణాది అంటే కేవలం తమిళనాడు, ఉత్తరాదిన జైనుల పండుగలను మాత్రమే ఉదహరించారు. ఆంధ్రప్రాంతమనేది ఉందనే స్పర్శ వీరికిలేదు. అనేక రాష్ట్రాల ఊసులేదు. ఉదాహరణకు దక్షిణభారతదేశంలో పండుగల విషయంలో ప్రమాణాలు చూపిస్తూ వారు ఉదహరించిన పండుగలు. పంగుణి ఉత్తరమ్, అవని అవిటమ్, ఋక్ ఉపాకర్మ, ఆదిపూరమ్, ఆదిఅమావాస్య, శ్రీజయంతి, అవని మూలమ్, ఓనమ్, కేదారగౌరి వ్రతం, అన్నాభిషేకం, కృత్తికాదీపం, వైఖానస దీపం, ధాయ్‌పూనమ్, మాసిమాఘమ్.

<u>పంచాంగకర్తలపై కమిటీవారి అభిప్రాయములు</u>

కాలండర్ రిఫార్మ్‌కమీటి రిపోర్ట్ పార్ట్1లో డా.గోరఖ్‌ప్రసాద్ అభిప్రాయంలో ***"ఈ సిద్ధాంతులందరు డైనమో(దీపం)లేకుండా సైకిల్ నడుపుతూ, పోలీసు కనబడితే వీధి చివరలో దిగిపోయి సైకిలును నడిపించుకుపోయేవారు".***

2. అనేకమంది జీవనోపాధి 'జ్యోతిశ్శాస్త్రంపై నమ్మకం' అనే ప్రతిపాదికపై ఆధారపడి ఉండడంతో భచక్రంలోని రాశులు కొన్ని నక్షత్రముల గుంపుతో సాపేక్షంగా స్థిరమైనవి మారవని భావిస్తారు

3. (అ).సాయన, నక్షత్ర సంవత్సరాలలో ఏది తీసుకున్నారు? మధ్యమసౌరదినముల ఆధారాంగా సంవత్సర ప్రమాణాన్ని ఎలా నిర్ణయించారు. ఈ సమస్యలను సరిగ్గా గ్రహించలేనందుకు క్రీ.శ. 500–900మధ్యకాలం నాటి ఖగోళశాస్త్రజ్ఞులును మనం నిందించలేము. కాని 20వ శతాబ్దములో సైతం వీరినే గుడ్డిగా అనుసరిస్తున్న వారిని గురించి ఏం చెప్పగలము. వారు నమ్మిన డోలన సిద్ధాంతాన్నే ఈనాడు నమ్మలా?

4. భారతీయ పంచాంగకర్తలలో ఎక్కువమంది ఎటువంటి మార్పులును అంగీకరించరు, లేదా అయనాంశ చలనాన్ని ఎక్కు వుగా ఇష్టపడరు.

కమిటివారికి భారతీయులపై, భారతదేశ చరిత్రపై చిన్నచూపు ?

మన విజ్ఞానమంతా విదేశీయుల భిక్షే అనే అభిప్రాయం వీరిలో ఎక్కువుగా కనిపిస్తోంది. శంకర బాలకృష్ణదీక్షిత్ అభిప్రాయాలను అతిక్రమించి మనవారి జ్ఞానమంతా విదేశీయులదే అని నమ్ముతారు. కేలండర్ రిఫార్మ్ కమిటి నివేదికలోని 3వ భాగమైన వివిధ కాలాల్లో వివిధ దేశాలలో కేలండర్ల చరిత్రలో బాలగంగాధర్ తిలక్, మేక్స్‌ముల్లర్, శంకరబాలకృష్ణ దీక్షిత్ వంటి లబ్దప్రతిష్టులు పరిశోధకులు వెలుబుచ్చిన అభిప్రాయాలను సైతం తోసిరాజని మనకు ఏమి తెలియదని నిరూపించ డానికి ప్రయత్నం చేసారు. ఈ భాగాన్ని ప్రొ. ఎం. యన్. సాహా, శ్రీఎన్.సి. లాహరి రూపొందించి, తాము చేసిన పరిశోధనకు రాజముద్ర వేయించు కున్నారు.

ఇది 5 అధ్యాయాలుగా, తిరిగి అనుబంధాలుగా విభజించబడింది. ఇందులోని విశేషాలను పరిశీలిస్తే **(1)** పంచాంగం తయారు చేయడంలో సాధరణ సూత్రములు, కేలండర్, కాల విభాగాలు, రోజులోని సహజ విభాగాలు, అహర్గణన–జూలియన్ దినాలు చర్చించబడ్డాయి. **(2)**.సౌర పంచాంగం–ప్రాచీన ఈజిప్ట్‌లోకాలగణన, ఇతరదేశాల కేలండర్లు, ఇరానియన్, ఫ్రెంచ్ రివల్యూషనరి కేలండర్, రోమన్, గ్రెగోరియన్, వరల్డ్ కేలండర్ల గురించి తెలియచేయబడ్డాయి. **(3)**.చాంద్రసౌర, చాంద్ర పంచాంగములలో చాంద్ర,సౌర పంచాంగనియమాలు, చాంద్రమాసం, బాబిలోనియన్ మెసిడోనియన్, రోమన్,యూదు కేలండర్ల (పంచాంగాల) స్వరూప విధాన ములు, శకాల ప్రారంభం, యూదు, యిస్లామిక్ కేలండరుల గురించి వివరాలు చూపబడ్డాయి. **(4)** పంచాంగ జ్యోతిషం– ఆకాశంలో చంద్రుని నడక, ఛాల్డియన్ సారస్‌చక్రం,ఛాయ శంకుగడియారం, రాత్రిపరిశీలనలు, క్రాంతివృత్తం, రాశీచక్రం, ఖగోళశాస్త్రం–ఛాల్డియన్ల సహకారం, ఖగోళ శాస్త్రం–గ్రీకులసహకారం, అయనాంశ చలన ఆవిష్కరణలు చూపబడ్డాయి . **(5)** ఇండియన్ కేలండర్–భారతదేశచరిత్రలో కాలములు, ఋగ్వేద, యజుర్వేద వేదాంగజ్యోతిష పంచాంగములు,శాశనాల్లో పంచాంగ వివరాలు, సిద్ధాంత జ్యోతిషకాలంలోని సౌర, చాంద్ర పంచాంగాలు, భారతీయ శకాలు. అనుబంధంలో ఋతువులు, రాశీచక్రపు ప్రారంభ స్థానం,భారతీయ ఖగోళశాస్త్రవేత్తలలో అయనాంశ, బార్హస్పత్య సం.రాలు. ఈ అధ్యాయాల్లో భారతీయ సిద్ధాంతంపై వీరికిగల అభి ప్రాయములను వీలైనంత వివరంగా పరిశీలిద్దాం. (1).నాగరికత ప్రారంభంమవుతున్న కాలంలో అంటే సుమారుగా క్రీ.పూ. 3000నాడు ఎవరైనా మేధావి ఉండి, ఏదైనా రోజును ఆరంభ తేదీగా (జీరోడేట్)భావించి తరువాత కాలంలో జరిగిన సంఘటనను ఆ రోజునుండి ఇన్ని రోజులకు జరిగింది అని తెలియచేసిన ఎంత బాగుండేది. అటువంటి మేధావిలేడు కాబట్టి ఇన్ని రకములైన పంచాంగములు ఇబ్బంది పెడుతున్నాయి. శాస్త్రీయ కాల పరిశోధ కుడు ఒక సమస్యను ఎదుర్కోవలసి వస్తోంది. (కమిటివారి దృష్టిలో మనవాళ్ళు శాస్త్రజ్ఞులు కారు)

(2).అహర్గణన గురించి నమగ్రంగా విచారణ ను చేసిన బ్రౌన్ యూనివర్సిటికిలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు చెందిన డా. ఓలాఫ్ స్చిమిట్ (Dr.Olaf Schmidt of the Brown University and the Institute of Advanced study)అభిప్రాయంలో ప్రస్తుతం భారతీయపద్ధతి కలతపెట్టే అంతరాలతో చికాకును కలిగిస్తోందని తెలియ చేయడం జరిగింది. (మనకు అర్థం కాకపోతే మొత్తం పద్ధతిని విమర్శించడం).

(3). నిరంతరాయంగా నడిచే ఏడురోజుల వారాన్ని 1వ శతాబ్దం ముందు ఛాల్డియన్లో లేదా గ్రీకులో పేరు తెలియని ఖగోళ శాస్త్రజ్ఞులచే పేరులేని శకంలో ప్రారంభించి ఉండవచ్చును. (మన వారి మీద వీరికి ఏమాత్రము నమ్మకము లేదు).

(4). అత్యంత ప్రాచీన దేశాలైన గ్రీకులు, రోమన్లు, హిందువులు, ఆదిక్రైస్తవులకు ఈ 7రోజులవారంగురించి తెలియదు. క్రీ.శ. 323లో రోమన్ పరిపాలకుడు కాన్‌స్టన్‌టైన్ క్రైస్తవ ప్రపంచంలో ప్రవేశపెట్టాడు.

(5). నక్షత్రాలను గురించిన ప్రస్తావనలు ఋగ్వేదంలో కనిపిస్తున్నాయి. ఉన్న ఆధారాలుబట్టి క్రీ.పూ. 1200కి ముందుదైన ఋగ్వేదంలో కనిపిస్తున్నా, పూర్తి వివరాలు మాత్రము క్రీ.పూ. 600 నాటిదైన యజుర్వేదంలో మారుపేర్లతో లభిస్తున్నాయి. ఈ విషయములో భారతీయుల నక్షత్రగణన ప్రాచీనతను అంగీకరించిన మాక్స్‌ముల్లర్ వాదన లను కొట్టి పారవేయలేదు. ఆయన ఋగ్వేదసంహిత ముందుమాట 35వ పేజీలో ఇలా తెలియచేసారు.

"ఇక్కడ ఒప్పుకోవలసిన విషయం ఏమిటంటే చాంద్రరాశీచక్రం శాస్త్రీయంగా అభివృద్ధి చెందడానికి ముందే, అంటే క్రాంతివృత్తం ఖగోళమధ్యరేఖలపై అవగాహన ఏర్పడడానికి పూర్వమే ఏర్పడింది. గ్రహాదులు ఎక్కడున్నాయో తెలుసుకోవడానికి ఈ నక్షత్రాలను గుర్తుంచుకున్నారు. ప్రతి రాత్రి చంద్రుడు ఏదోక నక్షత్రం దగ్గర లేదా నక్షత్రాల గుంపువద్ద ఉండడాన్ని గుర్తుంచుకున్నారు. భారతీయ నక్షత్రాలుగా చెప్పబడ్డ అనేక నక్షత్రాలు క్రాంతి వృత్తంపై లేకపోవడం, అలాగే చంద్రుని దారిలోను లేకపోవడం,పైగా ఇవి క్రాంతివృత్తానికి ± 5^0 దూరంలో ఉన్నప్పటికి వాటిని పరిగణనలోకి తీసుకున్నారు."

అయితే ఈ నక్షత్రముల ఆరంభ అంత్యములు భారతదేశంలో నిర్ణయించబడ్డాయనే ఆలోచనను మేము అంగీకరించం. (తాంబూలాలు ఇచ్చేసాం తన్నుకు చావండి అన్నట్లుగా వున్నాయి వీరి చేష్టలు)

(6) సంవత్సరంలోని 4దిగ్బిందు స్థానాలైన వసంత విషువత్తు, ఉత్తరాయనాంతం, శరద్విషువత్తు, దక్షిణాయనాంత దినాలు వీటిగురించి సూర్యసిద్ధాంతం 3వ అధ్యాయంలో పూర్తిగా వివరించబడ్డాయి. దీనిని బట్టి ప్రాచీనకాలంనుండి ఇవి వాడుకలో ఉన్నాయి. శంకువును ఉపయోగించి దిగ్బిందుదినాల్లో సాంవత్సరిక సత్రాలు (యాగాలు)ప్రారంభించేవారనే విషయానికి సంబంధించిన వివరాలు ఐతరేయ బ్రాహ్మణంలో చెప్పబడ్డాయి. క్రీ.పూ. 600నాటికే భారతీయులకు గ్రీకులతో సంబంధం ఉండాలి. లేదా అంతకు పూర్వంనుండైన సంబంధాలు ఉండిఉండవచ్చును. (గ్రీకుల సంబంధంతో గాని మనకు దిగ్బిందువులగురించి తెలియదని వీరి ఆలోచన.)

(7). వరాహమిహిరుడు తెలియచేసిన రాశులపేర్లు గ్రీకుపేర్లకు భ్రష్టరూపముగా సంస్కృతములోకి రూపాంతరం చెందినపేర్లు. కేవలం వృశ్చికానికి 'కౌర్పి'అనే పేరు చెప్పబడింది. బహుశ ఇది ధ్వనిసంబంధ బాబిలోనియన్ సాంకేతిక నామమైన 'అక్రాబు'కు సారుప్యం కావచ్చు.

(8). దీనినిబట్టి రాశులపేర్లని బాబిలోనియన్ మూలాలనుండే పుట్టాయని తెలుస్తోంది. వీటిని గ్రీకో–ఛాల్డియన్ జ్యోతిశ్శాస్త్రంనుండి ఎటువంటి మార్పులు చేయకుండా గ్రీకులు, తరువాత కాలంలో రోమన్లు, తరువాత హిందువులు కూడా తీసుకోవడం జరిగింది.

(9). క్రీ.శ. 400కాలంలో గ్రీకు ఖగోళశాస్త్రం వల్లనే భారత దేశంలో పంచాంగ సంస్కరణ(సిద్ధాంత జ్యోతిషపంచాంగం)జరిగిందనే విస్తృతమైన అభిప్రాయం వుంది. (మనవాళ్ళ ప్రతిభ ఏమిలేదు అని వీరి ఉద్దేశం)

10).వైదిక ఆర్యులకు గ్రహములు, స్థిరమైన నక్షత్రముల గురించి ప్రత్యేకంగా తెలుసునని అంటారుగాని ఇది సందేహమే.

(11). క్రీ.శ. 100నుండి 400వరకు భారతీయ కాలానుక్రమణిక చరిత్రలో అంధకారయుగమని చెప్పవచ్చును.

(12). క్రీ.పూ. 300–క్రీ.శ. 100కాలంలో శకదేశాలకు చెందిన అనేకమంది ఖగోళశాస్త్రజ్ఞులు భారతదేశంలో ప్రవేశించి స్థిరపడడమే కాకుండా వీరు భారతీయ సమాజంతో కలసిపోయి శకద్వీపి లేదా సిథియన్ బ్రాహ్మణులనే పేర్లతో స్థిరపడ్డారు.

(13). **వేదకాలం–** వేదరచన ఏకాలంనాటికి పూర్తయ్యాయనే విషయమై క్రీ.శ. 1889లో ఫిజికల్ రిలీజియన్ అనే విషయమై గిఫార్ట్ చేసిన ప్రసంగాల్లో "వేదసూక్తాలు క్రీ.పూ, 1000, 2000, 3000సం. కాలంలో ఎప్పుడైనా సంకలనపరిచి ఉండవచ్చని, వీటిని గుర్తించడానికి భూమిపై ఎటువంటి శక్తిలేదు" అని తెలియచేస్తే.

ఇది సరికాదని మేక్స్‌ముల్లర్ వంటి పండితులు క్రీ.పూ. 1200 –1000 ఋగ్వేదకాలమని నిరూపించినట్లు చెపుతారు. ఇతర ప్రముఖు లలో శ్చార్డర్, తిలక్, జాకోబి, పి.సి. సేన్‌గుప్తాలు తమ పరిశోధనలో ఋగ్వేదము అత్యంత ప్రాచీనమైనదని నిరూపించారు. నిజానికి ఋగ్వేద కాలంనాటి సంఘటనల ఆధారంగా క్రీ.పూ. 4000కంటే కూడా ప్రాచీనమై నదని భావించారు. అయితే వారివాదనలు, చూపిన ఖగోళశాస్త్రాధారాలు

అంతబలమైనవి కావు.(ఎవరు చెప్పినాసరే మేం వినంకాక వినము ఇదే ధోరణి ప్రతిచోట కనిపిస్తుంది.)

(14). యుష్మాదత్తస్య...(ఋ.5.54.13), సూర్యాయవహతు(ఋ.10.85.13)..ఈ ఋగ్వేద మంత్రాలను చూపిస్తూ ఏ విధంగా చూసినా క్రీ.పూ. 1200సం.రాలనాటివని తెలుస్తోంది.

వింటనిడ్జ్ అభిప్రాయం ప్రకారం శుక్లయజుర్వేదం కంటే కృష్ణ యజుర్వేదం చాలా ప్రాచీనమైనది. సంప్రదాయ ఆలోచనాపరుడైన బెర్రిడీల్ క్రీత్ ఉద్దేశంలో క్రీ.పూ.600నాటికి యజుర్వేద సంకలనం పూర్తయినట్లు చెప్పినా, లభిస్తున్న ఆధారాలు బట్టి అంతకంటే ప్రాచీన మైనదని తెలుస్తోంది. (దీనిని పట్టుకుని వేదకాలాన్ని వీళ్ళకుకావలసినంత దగ్గరకు తెచ్చుకున్నారు.)

(15).మధు మాధవ అనేవి క్రాంతివృత్తంపై రవి -30^0నుండి 30^0మధ్య ప్రయాణంచేసే దూరాన్ని సూచిస్తాయి. ఇలాగే మిగిలిన మాసాలకు చూసుకోవాలి. (యజుర్వేద బ్రాహ్మణులకు ఇంత చక్కటి గణిత జ్ఞానం ఉంటుందని చెప్పడానికి ఆధారాలు లేవు).

(16).ఖగోళశాస్త్రపరంగా ఆరంభస్థానం పీషియం 19^0నుండి వెనుకకు జరుగుతున్నా అయనాంశల నిరంతర చలనశీలతపై సరియైన అవగాహనలేని సంప్రదాయ పంచాంగకర్తలు అశ్విని నుండి గణన చేస్తున్నారు. క్రీ.పూ.400లో సంకలనం చేయబడిన మహాభారతంతో సహా ఇతర ప్రాచీన గ్రంథాలన్నిటిలోను కృత్తిక ప్రారంభ నక్షత్రమని చెప్పబడింది.

(17).ప్రస్తుతం ఉపయోగిస్తున్న నక్షత్రములపేర్లకు ఆనాటి పేర్లకు తేడాలున్నప్పటికి ఇవి క్రీ.శ.500లో ప్రవేశించి ఉండాలి.

(18). భారతీయ పంచాంగ చరిత్ర యజుర్వేదకాలం ముగిసిన తరువాత సిద్ధాంత జ్యోతిషకాలంలో ప్రారంభమైనట్లు చెప్పబడడం, దీనిని గురించి బ్రాహ్మణాలు, సూత్రాలు, మహాభారతంలో విశేష ఆధారాలు కనిపిస్తున్నాయి. కాలమానిని ప్రకారం క్రీ.పూ.1300- 300మధ్యన ప్రారంభమై ఉండాలి.

(19).వేదాంగ జ్యోతిషం ప్రకారం దీర్ఘపగలుకు అల్పరాత్రికి మధ్య నిష్పత్తి 3/2గా ఉంటుందని మొదటగా డా.థిబొ గమనించడం జరిగింది. బాబిలోనియన్ రికార్డులను పరిశీలించిన ఫాదర్‌కుగ్లర్ ఇదే నిష్పత్తి తెలియచేసారు. ఈ నిష్పత్తి 35^0ఉత్తరం రేఖాంశంపై చెప్పబడింది. (బాబిలాన్ రేఖాంశం $32^0 40'$).దీనిని బట్టి వేదాంగ ఖగోళజ్యోతిషవేత్తలు ఈ నిష్పత్తిని సెలుసిడియన్ బాబిలాన్‌నుండి గ్రహించారని తెలుస్తోంది. (మనకు ఏలెక్కలు చేతకాదనే అభిప్రాయం).

(20).జ్యోతిషం, నక్షత్రాది అంతరిక్ష పదార్థాలను కొలిచే విధానం భారతదేశంలో ప్రవేశించడానికి ప్రధానకారకులు శకద్వీపి బ్రాహ్మణులు. వారు భారతదేశానికి ఆహ్వానించబడడం, శ్రీకృష్ణుని కుమారుడైన సాంబునికి కుష్ఠువ్యాధి సోకినపుడు సూర్యారాధన చేయమని చెప్పడం జరిగింది. భారతదేశంలో విరివిగా అన్ని ప్రాంతాలలో ఉన్న కులపరమైన వృత్తిగా జ్యోతిష్యం అభ్యసించే జ్యోతిషులు, ఈ శకద్వీపి బ్రాహ్మణుల వారసులే కావడమే కాకుండా భారతీయ జ్యోతి శ్శాస్త్రములో మహోన్నత స్థానం అలంకరించిన ఆర్యభట్టు, వరాహ మిహిరాదులు ఈ జాతికి చెందిన వారే. మధ్య ఆసియాదేశా లలో(కనిష్కులు)సూర్యారాధన విశేషమైన స్థాయిలో ప్రచారంలో వుండేది.(ఆఖరికి మన దిగ్గజ పండితులను విదేశీయులను చేసేసారు. మనకు ఇలాంటివి అబ్బవని నిర్ధారణ చేసేసారు.)

(21).**అపౌరుషేయాలు**-క్రీ.పూ.100- క్రీ.శ.400 మధ్య కాలంలో పాశ్చాత్య దేశాలనుండి సంగ్రహించబడిన వివిధ రకాల పంచాంగ సంప్రదాయాలను కలిపి సిద్ధాంత గ్రంథములు తయారు చేయడం చేత, ఒకే వ్యక్తిచే చెప్పబడినవి కాదు కాబట్టి ఈ సిద్ధాంత గ్రంథాలు అపౌరుషేయాలని మనకు బలమైన అభిప్రాయం ఉంది. (మనకు లేదుకాని ఈ కమిటివారే మన అభిప్రాయమని చెప్పేశారు)

(22).**సూర్యసిద్ధాంతం**-ఈ సిద్ధాంతం అసురుడైన మయునికి సూర్యునిచే చెప్పబడింది. మయుడు భారతీయ ఋషులకు దీనిని బోధించాడు అంటే పాశ్చాత్యుల నుండి ఈ జ్ఞానాన్ని పొందినట్లు తెలుస్తోంది. (దీనిని విమర్శించవలసిందని చెపుతూనే వేరే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చేసారు.)

(23). సూర్యసిద్ధాంతంలోని కొన్ని శ్లోకాలకు వివరణను ఇస్తూ 12వ అధ్యాయంలోని 43శ్లోకానికి అర్థంలో ఆకాశంలో స్థిరంగా ఉన్న రెండు ధృవనక్షత్రాలు గురించి వివరిస్తుంది. ఈ గ్రంథకర్తకు ధృవనక్షత్రం గురించి తెలుసు. అయితే ఇదే ఊహతో దక్షిణధృవం దగ్గర ధృవనక్షత్రం ఉండవచ్చని దానియొక్క ఉనికిని ఊహించారు. అయితే దక్షిణ ధృవంలో ఇటువంటి నక్షత్రమేమి లేదు. దీనినిబట్టి దక్షిణాగ్రంలోని ఆకాశం గురించి వీరికి సరియైన అవగాహనలేదు (24). సూర్యసిద్ధాంతం 15-9/10శ్లోకాలు (తయోర్మకరసం..) వివరణలో సూర్యసిద్ధాంతం కూర్చినవారికి నిస్సంశయంగా క్రాంతి వృత్తపు,భూమధ్య ఖండన బిందువే రాశీచక్రపు ప్రారంభస్థానం అవుతుంది.క్రాంతివృత్తంపై 30^0ప్రమాణం రాశి అవుతుంది.

సరిగ్గా ఆలోచిస్తే సూర్యసిద్ధాంతంలో కనిపిస్తున్న ఖగోళ పరి జ్ఞానమంతా గ్రీకోఛాల్దియన్ల మూలాలనుండి తీసుకోబడింది. సూర్య సిద్ధాంతాన్ని పరిశీలిస్తే దీని సంకలనకర్తలకు అయనాంశపై సరియైన అవగాహనలేదనిపిస్తోంది.

(25). సూర్యసిద్ధాంతం అనుసరించి సంవత్సరమంటే సాయనమే. సూర్యసిద్ధాంతం కూర్చిన పండితులకు అయనాంశ జ్ఞానం లేకపోవ డమే కాకుండా, సాయన,నాక్షత్ర సంవత్సరాలకు మధ్య తేడా కూడా తెలిసి ఉ ండక పోవచ్చును. నిరంతర పరిశీలనల్లో భారతీయ సిద్ధాంతులు సరియైన సంవత్సర ప్రమాణాన్ని ఖచ్చితంగా సాధించారు. మరోవిధ ముగా చెప్పాలంటే ఈ విలువను గ్రీకో ఛాల్దియన్ ఖగోళశాస్త్రము నుండి తీసుకుని ఉండాలి.(గ్రీకో ఛాల్దియన్లపై అనన్య భక్తివిశ్వాసాలు అడుగ డుగునా చూపించారు).

(26.) పై సమస్యలు సరిగ్గా ఊహించలేనందుకు క్రీ.శ. 500 -900మధ్యకాలంలోని ఖగోళశాస్త్రజ్ఞులను నిందించలేము. గాని 20వ శతాబ్దములో సైతం వీరినే గుడ్డిగా అనుసరిస్తున్న వారిని గురించి ఏమి చెప్పగలము. వారు నమ్మిన డొలన సిద్ధాంతాన్నే ఇప్పు టికి నమ్మాలా?

(27). సెల్యుసిడ్ కాలంలో తూర్పుదేశాలలో అమలులోనున్న గ్రీకోఛాల్దియన్ పంచాంగాలకు అనుగుణంగా భారతీయ సిద్ధాంతులు తమ పంచాంగాలను పై నియమాలద్వారా సరిచేసుకున్నారు.

(28). దీర్ఘవృత్తంగా ఉన్న భూకక్ష్యస్థిరమైనదికాదు. మెల్లగా ఇది మారుతోంది. ఈ వృత్తాకారంగా లేని భూకక్ష్య మెల్లగా తగ్గుతూ వృత్తంగా మారుతోంది. దీనివల్ల ఎక్కువ ప్రమాణం కలిగిన మాస అవధి తగ్గుతుంటే, తక్కువ ప్రమాణం కలిగిన మాసాల అవధి పెరిగి పోతోంది. ఈ ఆధునిక కక్ష్యామార్పు సిద్ధాంతం భారతీయ సిద్ధాంత కర్తలకు తెలియదు.

(29). **సంక్రాంతి నియమాలు**-బెంగాలు, ఒరిస్సా, తమిళ, మలబారు నియమాలు పేర్కొన్నకమిటీవారు ఆంధ్రులకు, మిగిలిన రాష్ట్రాల వారికి లేవనుకున్నారా లేదా అక్కరలేదనుకున్నారా?

(30). అన్ని వ్యవహారాలకు సౌరపంచాంగమును ఉపయో గించుకోవడం మంచిదని కేలండర్ కమిటి ఉవాచ.

(31). **శకాలు**-చారిత్రాత్మిక ఆధారాలు బట్టి భారతదేశంలో శకాలను నమోదుచేసే పద్ధతి ఉజ్జయినిని పాలించిన శకశాత్రపుల కాలంలో అంటే కుషాన చక్రవర్తుల కాలంలో ప్రారంభమైంది.

(32). **సప్తర్షిశకం**-కాశ్మీరు మరియు దాని సమీపప్రాంతాలలో వాడుకలో ఉంది. నిజానికి సప్తర్షులకు లేదా నక్షత్రాలకు ఎటువంటి సంబంధం లేదు. ఇది ఊహతో ఏర్పడినదే.

(33). **మహాభారతం**-వసంత విషువత్తు వద్ద కృత్తికలను గురించి ప్రస్తావనలు కనిపిస్తున్నాయి. దీనిని అనుసరించి మహాభారత కాలాన్ని గణనచేస్తే, అందలి సంఘటనలు క్రీ.పూ. 2449నాటివని తెలుస్తోంది. దీనిని గ్రంథస్థం చేసింది క్రీ.పూ. 400లో. అప్పటి సంఘటనలు గుర్తుంచు కుని, తిరిగి రాయడమనేది అసాధ్యమనే చెప్పవచ్చు. మహాభారత యుద్ధంలో జరిగిన సంఘటనలు బట్టి కొందరు గ్రంథకర్తలు ఆ సంఘటనా కాలాన్ని ఎంతో శ్రమపడి గణించి ఉండవచ్చును లేదా అవి ప్రక్షిప్తాలు కావచ్చును.ఒకవేళ మహాభారతం క్రీ.పూ.2449 నాటిదనుకున్నా అందులో యుధిష్ఠర శకం,పాండవుల కాలాల గురించి ఎటువంటి శాశనాలు లేవు.

(34). **కలియుగశకం**-క్రీ.శ.3102లో ప్రారంభమైన కలియుగ శకం, క్రీస్తుశకంవలె, ఆ సంఘటనలు జరిగిన చాలాకాలం తరువాత వాడుకలోకి వచ్చిన శకం. దీనిని మొదటిసారి చర్చించింది పాటలీ పుత్రానికి చెందిన ప్రఖ్యాత ఖగోళశాస్త్రజ్ఞుడు 1వ ఆర్యభటుడు. తనకు 23సం.రాలు వచ్చేసరికి అనగా శక.421(క్రీ.శ.499)నాటికి కలియుగం ప్రారంభమై 3600సం.రాలు గడిచిందని చెప్పుకున్నాడు. దీని గురించి ఏ గ్రంథాల్లోను గాని శాశనాలలోను కనిపించదు. దీనిగురించి మొదటి సారి క్రీ.శ.634-35 బాదామి చాళుక్య వంశానికి చెందిన రెండవ పులకేశి శాశనాలలో కనిపిస్తోంది. నెబోనెస్సార్ శకం ఏర్పడినట్లే జ్యోతిషపరమైన కారణాల దృష్ట్యా ఆర్యభటుడు లేదా ఇతర ఖగోళశాస్త్రజ్ఞులలో ఆనాడు వాడుకలో ఉన్న(శక,భేది,గుప్త) శకాలకంటే ఉన్నతంగా భారతీయ నాగరికత ప్రాచీనతను

మరింత ముందుకు తీసుకువెళ్ళాలని భావించి దీనిని ప్రవేశపెట్టి ఉండవచ్చును.(అప్పటిలోనే దారుణమైన ఆలోచనలు)

(35).కలియుగ ప్రారంభంలో గ్రహాలన్ని ఒకే స్థానంలో ఉండడం తప్పు– దీనికి గల జ్యోతిష పరమైన కారణాలను పరిశీలిస్తే **కలియుగ ప్రారంభంలో రవ్యాది గ్రహాలన్ని ఒకేరాశిలో సిద్ధాంతపరమైన మేషాదిలో, మరి కొందరి ఉద్దేశంలో(రేవతిలో, చిత్రానక్షత్ర ధృవకానికి 180^0దూరంలో ఉన్నాయని చెపుతారు. వీరికున్న జ్యోతిశ్శాస్త్ర జ్ఞానం గణితంలో నేర్పుతోను గ్రహగతులను వెనక్కి లెక్కించి ఉండవచ్చును.** గ్రహముల గతులకు సంబంధించి ఆధునిక వివరాలను ఉపయోగించి దీనిని తిరిగి లెక్కించి నపుడు ఇదంతా తప్పని నిరూపణ అవుతోంది. ప్రొ. సేన్‌గుప్తా ప్రాచీన భారతీయ కాలగణనలో (Ancient Indian Chronology by Prof. Sen Gupta pp,35-39) బర్జెస్ అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని దీనిని గణన చేయడం జరిగిందని తెలియచేయడం జరిగింది.

(36). ఖగోళీయ కలియుగమా లేదా ఖగోళీయ కల్పనా?– కలియుగ ప్రారంభం క్రీ.పూ. 3102 ఫిబ్రవరి 17నాటి అర్ధరాత్రినుండి ప్రారంభమైనట్లు సూర్యసిద్ధాంతాలను, బ్రహ్మగుప్తుని ఖండఖాద్యంలోను చెప్పినట్లు 2వ ఆర్యభటుడు తెలియచేసాడు. శాస్త్ర పరిశోధకులైన బైలి, బెంట్లే మరియు బర్జెస్ అభిప్రాయంలో కలియుగ ప్రారంభంలో ఇన్ని గ్రహాలు కలిసే అవకాశం లేదు. దీనిపై బర్జెస్ "గ్రహగతులను వెనుకకు లెక్కించడం ద్వారా ఈ ఖగోళీయ కలి శకాన్ని సాధించారనే చెప్పవచ్చును." దీనిపై వీరే నిర్ణయానికి వస్తూ. క్రీ.పూ. 3102నుండి క్రీ.శ499 వరకు లేదా ఆర్యభటుని సమయం వరకు గడచిన అయనాంశ ప్రమాణాన్ని గణితం చేసి సాధిస్తే $49^0 32' 39''$. క్రీ.శ. 3102 ఫిబ్రవరి 17 ఉజ్జయినిలో 24గంటలకు మధ్య(సగటు) గ్రహములు గణనచేస్తే వచ్చిన విలువలు పట్టికలో చూడవచ్చును. ఇవి సాయన విలువలు. దీనికి పై అయనాంశను కలిపితే ఆర్యభటుని కాలంలో వసంత విషువత్తునాటికి గ్రహ ప్రమాణాలు రావాలి. కాని ఈ విలువలు రావడం లేదు. దీనిని బట్టి కలిశకమనేది నిజమైనదికాదని తెలుస్తోంది. కాబట్టి ఖగోళీయ కలిశక మనేది గ్రహగతులను వెనక్కి లెక్కించడం ద్వారా నిర్మించబడినదని, ఇది పూర్తిగా ఖగోళపరమైన అభూత కల్పనని, తరువాత కాలంలో ఎప్పుడో సిద్ధాంతాలలో ప్రవేశించిందని దీనికి సంబంధించిన ఏ సంస్కృత గ్రంథం లేదా శాశనాలలోను లభించడం లేదని, క్రీ.శ. 449తరువాత శాశనాల్లో మాత్రమే కనిపిస్తోందని నిరూపణ అయ్యింది. (37). సూర్యసిద్ధాంత సంకలన కర్తలు అనేక విషయాలలో గ్రీకు ఖగోళశాస్త్రములోని అనేక విషయాలను గ్రహించారని తెలుస్తోంది. దీనికి ఉదాహరణగా హొర, లిప్తిక, కేంద్రం వంటి మాటలే.

(38). భారతీయ సిద్ధాంతుల మధ్య అయనాంశ– మేషారంభ బిందువు వెనక్కు నడుస్తున్నట్లు హిప్పార్చస్ తెలుసుకున్నాడు. ఈ విషయాన్ని మొట్టమొదటిసారి గుర్తించినవాడు క్రీ.శ. 682నాటి వాడైన బ్రహ్మగుప్తుడు. ఈ విషయాన్ని గుర్తించినవాడు వసిష్ఠ సిద్ధాంతకర్త క్రీ.శ. 578వాడైన విష్ణుచంద్రుని, ఈయనను సమర్ధించిన శ్రీశేణుని గురించి తన గ్రంథములలో తెలియచేయడం జరిగింది. ఈ విషయా లను గ్రహించలేక, గందరగోళపడి అసలు విషయాన్ని అర్ధంచేసు కోలేక బ్రహ్మగుప్తుని అనరాని మాటలతో విమర్శించడం జరిగింది.

ఈ విధంగా కేలండర్ కమిటీవారు తాము రూపొందించిన రిపోర్టుకు అనుగుణంగా చరిత్రనే మార్చివేయడం జరిగింది. ఖగోళ శాస్త్రమునకు సంబంధించిన ప్రతి విషయం మనది కాదని, మన వారికి చేతకాదనే దృక్పధాన్నే చూపించారు.

ఈ విషయమై మా గురువుగారు అనేక సందర్భాలలో తెలియ చేసినా, కేలండర్ రిఫార్మ్ కమిటి రిపోర్టు అందరికి అందుబాటులో లేకపోవడం, ఎవరు ఈ విషయాలను పరిశీలించపోవడంతో ఈ రిపోర్టును మా గురువుగారు వ్యతిరేకిస్తున్నారని భావించేవారు. తరువాత కాలంలో శ్రీకాళహస్తిలో జరిగిన సభలలో మా గురువుగారు, శ్రీశ్రీపాదవారు, పిడపర్తివారు, లాహిరి వంటివారు పాల్గొని చర్చించినా ఈ విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోలేని జగద్గురువులు సైతం, ఈ విషయాన్ని తరువాత నిర్ణయిద్దామని చెప్పి అక్కడకు వాదనలు ముగించారే కాని సత్యాన్ని వెలికితీయలేదు.

ఈ కమిటీలో 7గురు సభ్యులైనా మొదటి పర్యాయం ప్రొ.ఎస్. ఎన్.బోస్ మరియు డా.అక్బర్ ఆలీ మారి క్రొత్త సభ్యులను చేర్చడం జరిగింది. వీరిలో ఎన్.సి.లాహిరి, ప్రొ.ఆర్.వి.వైద్య మొత్తం సమావేశాలను నిర్వహించడమే కాకుండా వీరి కనుసన్నలలో మొత్తం కథనంతా నడిపారు. ప్రత్యేకించి ప్రధానమంత్రి జవహార్‌లాల్ నెహ్రూను ప్రభావితం చేయడంలో కృతకృత్యుడైన లాహిరి ఈ వ్యవహారాలను ఎలా కావాలంటే అలా మలుచుకున్నారు. ఈ కమిటీలో జ్యోతిశ్శాస్త్రములో పరిచయం కలిగినవారు కేవలం ముగ్గురే. వారు 1.ఎన్.సి.లాహిరి. 2.డా.గోరఖ్ ప్రసాద్, 3.డా.కే. యల్. ధప్తారీలు మాత్రమే. మిగిలినవారికి ఈ శాస్త్రంతో పరిచయడం లేకపోవడం గమనించవచ్చును. చరిత్రను వీరికి అనుగుణంగా మలుచుకోవడమే కాకుండా, భారతీయులకు ఏమి తెలియదనే వీరి ఊహను అల్లారు. మేక్స్‌ముల్లర్ చెప్పినా, బెర్జస్, శంకరబాలకృష్ణ దీక్షిత్, బాలగంగాధర తిలక్‌గారలు చెప్పినా మేము వినమనే ధోరణి. మధ్యలో అక్కడక్కడ హిందువులు ఈ విషయంలో సాధికారిత సాధించరనే మాట వేయడం జరిగింది. ఇది పేరుకు దేశానికి సంబంధించినదని చెప్పుకున్నా సంక్రాంతుల విషయంలో గాని, మరేతర పండుగల విషయంలో కనీసం ఒక్కసారి తెలుగువారి గురించిన సంగతులు ఉండవు. 4శతాబ్దాలకు పైగా ఈ రంగంలో పిడపర్తి వారిని సైతం పట్టించుకున్న దాఖలాలులేవు. ఈ రిపోర్టు వెలువడి 63సం.రాలు నిండినా ఇప్పటికి పరిస్థితులలో మార్పులు రాలేదు. పంచాంగాలు ఏకీకృతం కాలేదు.

(కేలండర్ రిఫార్మ్ కమిటీ రిపోర్టు పూర్తిగ్రంథం శ్రీయుతులు పుచ్చా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీకాంతశర్మగార్లు అనువదించారు. దీనిని మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరం వారి వద్ద లభించును .

–పంచాంగకర్త)

మధురవారి పంచాంగము నందు గల కొన్ని ముఖ్య విషయములపై పంచాంగ ర్త (సంపాదకుని) వివరణ

1. అధికమాసం : ఈ సంవత్సరం, మాగణిత రీత్యా అధిక ఆషాఢం వచ్చినది. మా గణితం సంపూర్ణముగా, జ్యోతిష సిద్ధాంత సంస్కర్త వరాహమిహిరుల వారి గురుపరంపరలో నిర్మితమైనది. బృహత్ సంహిత రవిచార అధ్యాయములో ఈ విషయాన్ని వరాహ మిహిరుల వారు సుస్పష్టంగా "రవి గతిలో–ఆనాటి సూర్య సిద్ధాంతము నందు చెప్పిన రవిగతికి మార్పువున్నదని చెప్పుట, ఈ విషయాన్నే ఆధునికులు కూడా తెలుపుటచే మధురవారి పంచాంగం కూడా ఆ గణితమునే స్వీకరించినది.

ప్రస్తుతం రాష్ట్రంలో వున్న వేరు, వేరు పద్ధతుల రీత్యా అధిక జ్యేష్ఠం వచ్చినది.

2. పంచాంగ గణిత విధానము బట్టి ధర్మశాస్త్ర నియమాలు. శాస్త్రధర్మం, ఆచార ధర్మం రెండు వేరు వేరు. శాస్త్రధర్మంలో ఒక పండుగ ఒక నక్షత్రంతో కలసి వున్నచో అది యోగం కాబట్టి ఆ కలయిక రోజునే పండుగ జరుపుకోవాలి అని అన్న ధర్మ శాస్త్ర కారుడే ఏ తిథి అయినా సూర్యునిచే శుద్ధి అవ్వాలి అన్నమాట చెబుతూ తిథి శుద్ధికే ఎక్కువ అవకాశం యిచ్చారు. ఆది గురువులు వ్యాసమహర్షి.

ఈ సంవత్సరం విజయదశమి 18–10–2018న దశమి సూర్యోదయా నికి లేదు, కాని శ్రవణం నక్షత్రంతో కలియుటచే శాస్త్ర రీత్యా కొంతమంది పంచాంగ కర్తలు దీనిని యోగం, అంటు న్నారు. ఈనాడు (18వతేదిన) అందరి పంచాంగల యందు సూర్యోదయ కాలానికి దశమి లేదు. 19వ తేది సూర్యోదయాంత రం దశమి వున్నందున వ్యాసులవారి ఉవాచ బట్టి19నే శాస్త్రరీత్యా ఆచార రీత్యా విజయదశమి చేసుకోవలెను.

3. కుజస్తంభన : ఈ సం॥ర కుజుడు ఏప్రియల్ 26న ఋజుగతిలో మకర రాశిలో సంచరిస్తూ ఇదే రాశిలో జూన్ 27 నుండి ఆగస్టు 27 వరకు వక్రించిన గమనంలో వుండి, మరల ఋజుగతిలో అక్టోబరు 31 వరకు అనగా 5 మాసాల కాలం ఒకే రాశిలో వుండుటను 'స్తంభన' అందురు. ఈ కుజ స్తంభన వలన ఆయిల్ ఉత్పత్తులు, గ్యాస్, 'రస' పదార్థముల ధరలు పెరు గుట, అగ్నితో పనిచేసివారికి ప్రమాదాలు అగ్నిప్రమాదాలు, దొంగ తనాలు పెరుగుట జరుగును.

గత హేమలంబ నామ సం॥రం చివరి నుండి ఈ విలంబ నామ సం॥రం 26 ఏప్రియల్ వరకు శని–కుజులు ధనుస్సు రాశులో కలిసి వుండుటచే ప్రభువుల యందు యుద్ధభీతి, కెమికల్ వాయువులతో కూడిన ప్రమాదములు జరుగును. కెమికల్ కంపెనీలవారు జాగ్రత్తలు వహించవలెను.

క్రింది చూపిన వధూవరుల గుణమేలాపక పట్టిక వివాహపొంతన విషయమై ప్రాధమిక విచారణకు మాత్రమే ఉపయోగపడును. జాతకములో 2,4,7,8,12 స్థానాలు, కుజదోషాదిగా గల వివాహ దోషాలు ఈ పట్టిక ద్వారా గుర్తించుట కష్టము. ఆనందకరమైన వైవాహిక జీవనమునకు జాతకములే ప్రధానముగా గుర్తించవలెను.

వధూవర గుణమేలాపక చక్రము

వధూ నక్షత్రం	అశ్వి	భ	కృ 1	కృ 3	రో	మృ 2	మృ 2	ఆర్ద్ర	పునః 3	పున 1	పుష్య	ఆశ్లే	మ	పు	ఉఫ 1	ఉఫ 3	హ	చి 2	చి 2	స్వా	వి 3	వి 1	అనూ	జ్యే	మూ	పూ	ఉషా 1	ఉషా 3	శ్ర	ధ 2	ధ 2	శ	పూభా 3	పూభా 1	ఉభా	రే
అశ్విని	28	33	28	18	21	22	26	17	18	22	31	28	21	26	17	11	9	13	22	26	22	19	26	15	13	27	24	26	24	21	21	15	16	14	24	26
భరణి	34	28	29	19	22	15	18	26	26	30	23	24	21	19	28	21	19	6	14	29	22	19	17	19	20	20	27	28	26	10	10	20	24	22	16	28
కృత్తిక 1	27	27	28	17	9	15	19	20	21	25	26	23	17	21	22	15	15	18	27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	27	19	17	19	11
కృత్తిక 3	18	18	19	28	19	25	16	17	18	22	23	20	19	23	24	21	21	23	22	10	14	21	25	31	20	13	9	14	10	23	29	31	23	20	22	14
రోహిణి	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20	19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
మృగశిర 2	22	13	15	27	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13	10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
మృగ 2	27	18	21	18	25	20	28	33	31	19	10	15	24	20	28	30	34	21	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	17
ఆర్ద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27	26	27	20	13	17	4	16	27	27	22	22	17	18	11	16	19	27	27
పున 3	19	26	22	19	23	24	[illegible]	24	28	16	23	16	22	27	21	23	24	25	18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
పున 1	21	28	23	20	24	25	19	10	14	28	35	28	15	20	14	18	18	20	20	27	20	19	26	10	8	20	21	28	27	21	12	7	11	17	25	25
పుష్య	30	21	26	23	24	17	10	18	21	35	28	30	18	14	23	26	27	12	11	26	21	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
ఆశ్రేష	25	23	22	19	12	21	13	12	15	28	28	28	15	15	17	20	20	26	25	11	16	18	20	26	22	16	8	12	13	27	18	13	12	18	20	12
మఖ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	16	16	22	15	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	22	16	16	30	28	34	24	22	8	11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
ఉ.ఫ. 1	18	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	16	14	17	26	17	24	32	19	10	27	28	22	20	11	18	12	16	15	26	24
ఉ.ఫ. 3	13	21	16	21	25	23	30	23	23	19	28	21	17	25	19	28	25	24	16	25	16	18	27	13	15	28	29	26	25	16	16	10	14	18	29	27
హస్త	11	20	16	21	26	26	33	23	23	19	28	21	17	22	17	26	28	27	19	36	17	19	26	12	14	26	27	23	24	19	19	7	14	19	27	27
చిత్త 2	13	6	19	25	20	12	19	26	24	20	12	26	23	9	15	24	27	28	20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
చిత్త 2	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21	28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
స్వాతి	27	29	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	25	21	28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	20	13
విశాఖ 3	22	22	20	15	10	18	19	21	21	22	21	19	17	19	18	17	18	27	34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	5
విశాఖ 1	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	18	19	28	23	8	17	28	27	31	23	17	9	12	12	27	27	26	22	21	18	9
అనూ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12	7	22	17	28	28	31	16	14	22	25	26	12	17	22	24	24	18	27
జ్యేష్ఠ	12	18	24	29	22	22	13	3	6	10	20	26	31	23	16	13	12	25	20	17	20	31	30	28	15	17	17	20	20	25	25	18	11	9	21	21
మూల	12	20	24	19	13	14	21	15	12	8	17	24	25	19	9	13	13	27	27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	21	11	17	25	27
పూ.షా.	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	9	27	27	26	11	11	26	19	18	18	19	27	28	34	25	23	8	15	22	29	32	23	32
ఉ.షా. 1	25	27	14	8	11	18	24	26	26	23	24	9	11	27	28	28	27	20	20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
ఉ.షా. 3	28	29	16	14	17	22	20	22	22	27	28	13	6	22	23	26	25	17	24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
శ్రవ.	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	25	18	25	23	16	14	28	23	17	25	15	24	28	30	20	18	23	32	31	24
ధనిష్ఠ 2	20	10	26	23	20	12	8	17	17	22	13	28	18	5	12	16	18	16	24	26	30	28	14	28	21	9	16	25	21	28	18	23	21	26	15	22
ధనిష్ఠ 2	20	11	26	30	27	19	10	19	19	14	5	20	25	11	19	17	21	18	19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	7	14
శతభిషం	15	21	28	32	25	25	18	10	10	7	15	20	26	20	13	11	8	26	26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	9	17	16
పూ.భా. 3	18	25	20	24	31	31	24	17	17	13	20	14	19	25	17	15	17	18	19	28	21	21	21	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
పూ.భా. 1	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19	12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	7	16	28	33	30
ఉ.భా.	24	15	18	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	9	3	19	12	19	20	22	24	22	31	29	20	14	6	16	21	33	28	34
రేవతి	25	24	11	14	17	26	25	24	25	24	27	13	12	22	22	24	26	20	13	11	5	19	27	22	27	30	21	19	22	[illegible]	14	16	18	29	33	28

అర్చకులకు ఆనందం కలిగించే జి.వో.


తక్కువ ఆదాయం కలిగిన ఎక్కువ శాతం మంది అర్చకులు ఆర్థిక ప్రయోజనం పొందేలా గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నా అవి అమలుకు నోచుకున్న దాఖలాలు లేవు.

నేటి ప్రభుత్వానికి అర్చక సమాఖ్యవారి విన్నపములు మేరకు దేవాదాయ శాఖ కమీషనర్ అనురాధగారు ఖచ్చితమైన ఉత్తర్వులు రాష్ట్రమంతటా జారీ చేయడం జరిగినది.

వివరాలలోకి వెళితే....5 లక్షల లోపు ఆదాయం కలిగిన దేవాలయముల నిర్వహణలో ఆ అర్చకునికే అన్ని రకముల దక్షిణలు దక్కుతాయి. దీనిపై అధికారుల పెత్తనాన్నీ చట్టప్రకారం ప్రశ్నించవచ్చు. ఇటువంటి అందని ద్రాక్షని చేతికంది వచ్చినప్పుడు ఒడిసిపట్టుకుని, ఆయా అర్చకులు నిర్వహిస్తున్న దేవాలయములకు ప్రతీనిత్యం దేవునికి ధూప,దీప,నైవేద్యములకు లోటు లేకుండా చూసుకుంటూ ఎక్కువ మంది భక్తులను ఆకట్టుకునేలా నియమ నిష్టలు, మంత్రశక్తిని పెంచుకుని నిర్వహించుకుంటే వారి వారి కుటుంబాలు ఆనందంగా వెళతాయనేది వారి నెలసరి ఆదాయంలోనే మనకు అవగతం అవుతోంది. అర్చక సోదరులు నిర్మాణాత్మకముగా ప్రయత్నించి మంచి ఫలాలు పొందాలని ఆదేవుణ్ణి వేడుకుంటున్నాను.

సంపూర్ణ చంద్రగ్రహణము

శ్రీ విలంబ నామ సంవత్సర నిజాషాఢ పూర్ణిమా శుక్రవారం తేది (27-07-2018) రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణము. ఈ గ్రహణం పట్టు విడుపులు సమయములు.



అస్తమాది స్పర్శకాలం : రా॥గం॥ 11-54 ని॥
గ్రహణ సమీనకాలము : రా॥గం॥ 1-00 ని॥
గ్రహణ మధ్యకాలము : రా॥గం॥ 1-52 ని॥
గ్రహణ ఉన్మీలకాలము : రా॥గం॥ 2-43 ని॥
గ్రహణ మోక్షకాలము : రా॥గం॥ 3-49 ని॥
ఆద్యంత మోక్షకాలము : 3 గం॥ల 55 ని॥లు

ఈ గ్రహణము ప్రాగీశాన్య మధ్యలో తూర్పునకు సమీపమున స్పర్శము, పశ్చిమ వాయువ్య మధ్యలో పశ్చిమమునకు సమీపమున సంమీలనము ఉత్తరీశాన్య మధ్యలో ఉన్మీలనము పశ్చిమ నైఋతి మధ్య మోక్షము. కేతుగ్రస్తము, పింగళవర్ణము.

బింబము 1గంట43 ని॥లు కనిపించదు. తూర్పు భారతదేశంలో ఛాయాగ్రహణం మాత్రమే వుండును. ఈ గ్రహణము శ్రవణ నక్షత్రములో పట్టుటచేత ఈ జాతకులు చూడరాదు. శాంతి చేసుకొనవలయును.

రాత్రి రెండవ జాములో పట్టుటచేత, పగలు 3 గం॥లలోపు నిత్య భోజన ప్రత్యబ్ధికాదులను జరిగించుకొనవలయును. అన్నార్తులు (షుగరు వ్యాధికలవారు) పిల్లలు, వృద్ధులు, గ్రహణమునకు 3 గం॥ల ముందు రస ద్రవములు తీసుకొనుట మంచిది.

శ్రవణం చంద్ర నక్షత్రం కావున విశేషమైన పూజలు, మంత్రోపదేశములు చేసుకొనుట మంచిది.

దైవ ప్రార్థనలు

అన్నివేళలయందు సర్వ విఘ్నములకు, ఎటువంటి అవాంతరములకైననూ ఈ శ్లోకములు1,3,9,11,27,54,108, 1008సార్లు పఠించుటవలన కార్యవిజయములు, అష్ట ఐశ్వర్యములు కలిగి ఋణ, రోగ విముక్తులు కాగలరు.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

నవగ్రహ స్తోత్రములు

ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః

రవి॥ జపాకుసుమ సంకాశం । కాశ్యపేయం మహద్యుతిం।
తమోరిం సర్వపాపఘ్నం । ప్రణతోస్మి దివాకరం ॥

చంద్ర॥ దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవం ।
నమామి శశినం సోమం । శంభోర్మకుట భూషణం॥

కుజ॥ ధరణీగర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం ।
కుమారం శక్తిహస్తం తం । మంగళం ప్రణమామ్యహం॥

బుధ॥ ప్రియంగు గుళికాశ్యామం । రూపేణ ప్రతిమం బుధం।
సర్వసౌమ్యగుణోపేతం ।తంబుధం ప్రణమామ్యహం ॥

గురు॥ దేవానాంచ ఋషీణాంచ । గురుంకాంచన సన్నిభం ।
బుద్ధిమంతం త్రిలోకేశం । తం నమామి బృహస్పతిం॥

శుక్ర॥ హిమకుంద మృణాలాభం । దైత్యానాం పరమంగురుం।
సర్వశాస్త్ర ప్రవక్తారం । భార్గవం ప్రణమామ్యహం ॥

శని॥ నీలాంజన సమాభాసం । రవిపుత్రం యమాగ్రజం ।
ఛాయామార్తాండ సంభూతం । తం నమామిశనైశ్చరం॥

రాహు॥ అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్దనం ।
సింహికాగర్భసంభూతం।తంరాహుం ప్రణమామ్యహం॥

కేతు॥ పలాశ పుష్ప సంకాశం । తారకాగ్రహ మస్తకం ।
రౌద్రంరౌద్రాత్మకంఘోరం।తం కేతుం ప్రణమామ్యహం॥

నేత్ర దోషములు తొలగుటకు

.......గోత్రస్య...........నామధేయస్య............నేత్ర సంబంధి సర్వవికార నివారణార్థం చాక్షుషోపనిషత్పారాయణ పూర్వక జపం కరిష్యే॥
ఓం ఆదిత్యాయనమః ఓం అస్య చాక్షుషోపనిషదః అహిర్బుధ్న్య ఋషిః సవితాదేవతా । గాయిత్రీ ఛందః చక్షూరోగ నివృత్తయే వినియోగః॥
ఓం చక్షుః చక్షుః చక్షుః తేజః స్థిరోభవ ।
మాంపాహిపాహి । త్వరితం చక్షూరోగాన్ శమయ శమయ।
మమజాతరూపం తేజో దర్శయ దర్శయ ।
యధాహం అంధోనస్యాం తథా కల్పయ కల్పయ।
కల్యాణం కురుకురు । యానిమమ పూర్వజన్మోపార్జితాని
చక్షుఃప్రతిరోధకదుష్కృతానిసర్వాణినిర్మూలయ నిర్మూలయ
ఓం నమః చక్షుస్తేజోదాత్రేదివ్యాయ భాస్కరాయ।
ఓం నమః కరుణాకరాయామృతాయ।ఓం నమస్సూర్యాయ
ఓం నమోభగవతే సూర్యాయాక్షితేజసేనమః ఖేచరాయనమః
మహతేనమః । రజసే నమః। తమసే నమః।
అసతోమాసద్గమయ । తమసోమా జ్యోతిర్గమయ ।
మృత్యుర్మా అమృతంగమయ । ఉష్ణోభగవాన్ శుచిరూపః
హంసో భగవాన్ శుచిర ప్రతిరూపః।
య ఇమాం చాక్షుష్మతీం విద్యాం
బ్రాహ్మణో నిత్య మధీతే న తస్యాక్షిరోగో భవతి ।
నతస్య కులే అంధోభవతి ।
అష్టౌ బ్రాహ్మణాన్ గ్రాహయిత్వా విద్యా సిద్ధిర్భవతి ॥
అనేన జపేన మమ అక్షిబాధా నివారణ మస్తు
ఏతత్ఫలం సర్వం శ్రీ సూర్య దేవతార్పణ మస్తు ॥

ఉదయం నిద్రలేవగానే పఠించవలసినది

కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ ।
కరమూలే స్థితా గౌరీ ప్రభాతే కర దర్శనమ్ ॥

నదుల యందు స్నానముచేయునపుడు

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ ।
నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు ॥

నూతనముగా ఏదైనా కార్యము ప్రారంభించినపుడు

వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ ।
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా ॥

నిద్రించుటకు ముందు

రామం స్కంధం హనూమంతం వైనతేయం వృకోదరం।
శయనే యఃస్మరేత్ నిత్యందుఃస్వప్నం తస్య నశ్యతి ॥

అనారోగ్యానికి ఔషధం ప్రారంభించినపుడు

ధన్వంతరిం గరుత్మంతం, ఫణిరాజం చ కౌస్తుభమ్ ।
అచ్యుతం చామృతం చంద్రం స్మరే దౌషధ కర్మణిః॥

ప్రతీనిత్యం భోజనం చేసేముందు

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే ।
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి చ పార్వతి ॥
మాతాచ పార్వతీదేవీ పితాదేవో మహేశ్వరః ।
బాంధవా శ్శివభక్తాశ్చ స్వదేశో భువనత్రయమ్ ॥

భోజనం చేసిన తరువాత

అగస్త్యం కుంభ కర్ణంచ శమంచ బడబానలం ।
ఆహార పరిణామార్థం స్మరామిచ వృకోదరమ్ ॥

ఏదైనా ముఖ్యమైన కార్యంతలచి, బయలుదేరినపుడు

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం॥

శ్రీ మహా మృత్యుంజయ మంత్రం

ఓం త్ర్యయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం
ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ముక్షియమామృతాత్॥

నూతన పుస్తకం ప్రారంభంలో (ఉచ్ఛారణకోసం)

తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్,
నీవు నా యుల్లంబందున నిల్చి
జృంభణముగానుక్తుల్ సుశబ్దంబుల్ ।
శోభిల్లన్ బల్కుము నాదు వాక్కుననుసంప్రీతిన్జగన్మోహినీ,
పుల్లాబ్జాక్షి సరస్వతీ । భగవతీ । పూర్ణేందు బింబాననా॥

జ్ఞానం, ధైర్యం, ధారణశక్తి, చైతన్యం, ఏకాగ్రత పెరుగుటకు చేయవలసిన శ్లోకాలు

శ్రీ గణపతి ప్రార్థన

అగజానన పద్మార్కం । గజానన మహర్నిశమ్ ।
అనేకదం తం భక్తానాం । ఏకదంత ముపాస్మహే ॥

శ్రీ ఆంజనేయ ప్రార్థన

అంజనానందనం వీరం । జానకీ శోకనాశనం ॥
కపీశ మక్షహన్తారం । వందే లంకా భయంకరమ్ ॥

శ్రీ సరస్వతీ ప్రార్థన

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మేసదా ।
పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణినీ ।
నిత్యం పద్మాలయా దేవీ । సామాం పాతు ।
సరస్వతీ భగవతీ భారతి నిశ్శేష జాడ్యాపహ ॥

శ్రీరామ రక్షా స్తోత్రం

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే ।
రఘునాథాయ నాథాయ । సీతాయాః పతయే నమః॥

గురుపౌర్ణమినాడు, చదువు విషయమై పరీక్షల ముందు పఠించవలసినది

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః ॥
అస్మత్ గురు చరణారవిందాభ్యాం నమోనమః

దక్షిణామూర్తి ప్రార్థన

గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్ ।
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః॥

హయగ్రీవ ప్రార్థన

జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిం ।
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే ॥

మనలోని ప్రజ్ఞ పెరుగుటకు : ప్రజ్ఞా వివర్ధన స్తోత్రం

యోగీశ్వరో మహాసేనః కార్తికేయోగ్ని నందనః
స్కందః కుమారః సేనానీః । స్వామీశంకర సంభవః॥
గాంగేయస్తామ్ర చూడశ్చ । బ్రహ్మచారీ శిఖిధ్వజః
తారకారి రుమాపుత్రః క్రౌంచారిశ్చ షడాననః॥
శబ్దబ్రహ్మ సముద్రశ్చ । సిద్ధసారస్వతో గుహః
సనత్కుమారో భగవాన్ । భోగమోక్ష ఫలప్రదః॥
శరజన్మా గణాధీశ పూర్వజో ముక్తి మార్గకృత్ ।
సర్వాగమ ప్రణేతాచ । వాంఛితార్థ ప్రదర్శనః॥
అష్టావింశతి నామాని । మదీయానీతియః పఠేత్ ।
ప్రత్యూషే శ్రద్ధయాయుక్తో మూకోవాచస్పతి ర్భవేత్ ॥
మహామంత్ర మయానీతి । మమనామాను కీర్తనం ।
మహాప్రజ్ఞామవాప్నోతి । నాత్ర కార్యా విచారణా ॥

అథ ద్వితీయ ప్రజ్ఞాకరం హయగ్రీవ స్తోత్రం

ప్రాచీ సంధ్యా కాచి దంతర్నిశాయాః
ప్రజ్ఞాదృష్టేరంజనీ శ్రీరపూర్వా ।
వక్త్రీవేదాన్ పాతుమేవాజివక్త్రా
వాగీశాఖ్యా వాసుదేవస్య మూర్తిః
ప్రణతాజ్ఞాన సందోహ । ధ్వాంతధ్వం సనకర్మఠమ్ ।
నమామి తురగగ్రీవం । హరిం సారస్వత ప్రదం ॥
శ్లోకద్వయమిదం ప్రాతర ష్టా వింశతి వారకం॥
ప్రయతః పఠతే నిత్యం కృత్స్నవిద్యా ప్రసిద్ధ్యతి ॥

దత్తాత్రేయ ప్రార్థన

కర్పూరకాంతి దేహాయ బ్రహ్మమూర్తి ధరాయ చ ।
వేదశాస్త్ర పరిజ్ఞాయ దత్తాత్రేయ నమోస్తుతే ।
శ్రీ దత్తశ్శరణం మమ ॥

సర్వమంగళకరమైన పనులు ముందుచేయవలసినది లక్ష్మీ కటాక్షం కొరకు

లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం ॥
శ్రీమన్మందకటాక్షలబ్ద విభవబ్రహ్మేంద్ర గంగాధరాం ।
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందేముకుందప్రియాం
శుద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయలక్ష్మీ స్సరస్వతీంశ్రీర్లక్ష్మీ వరలక్ష్మీశ్చ
ప్రసన్నా మమ సర్వదా వరాంకుశౌపాశ మభీతి ముద్రాం
కరైర్వహంతీం కమలాసనస్థాం॥ బాలార్క కోటి ప్రతిభాం
త్రినేత్రాం భజేహమంబాంజగదీశ్వరీంతామ్॥
సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే ।
త్ర్యంబకే దేవీ నారాయణ నమోస్తుతే ॥

విష్ణు ధ్యానం

శాన్తాకారం భుజంగశయనం పద్మనాభం సురేశం ।
విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం ॥
లక్ష్మీకాంతం కమలనయనం యోగి హృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ ॥

శివ స్తోత్రమ్

శంకర స్సర్వదాపాతు । శంభుః పాతు సదాహరః ।
ఉమాపతి స్సదాపాతు । మాంపాతు భువనేశ్వరః ॥

ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రమ్

సౌరాష్ట్రే సోమనాథం చ శ్రీశైలే మల్లిఖార్జునమ్ ।
ఉజ్జయిన్యాం మహాకాళ మోంకార మమలేశ్వరమ్ ।
ప్రజ్వల్యాం వైద్యనాథంచ ఢాకిన్యాం భీమశంకరమ్ ।
సేతు బంధేతు రామేశం । త్ర్యంబకం గౌతమీతటే ।
హిమాలయేతు కేదారం । ఘృష్ణేచ శివాలయే ॥
ఏతాని జ్యోతిర్లింగాని సాయంప్రాతః పఠేన్నరః
సప్తజన్మ కృతం పాపం । స్మరణేన వినశ్యతి ॥

శ్రీ గాయిత్రీ మహా మంత్ర వైభవం

ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ర్ముఖైస్త్ర్యక్షణైః ।
యుక్తా మిన్దు నిబద్ధ రత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికాం॥
గాయిత్రీం వరదాభయాంకుశ కశా శ్శుభ్రం కపాలంగదాం॥
శంఖం చక్రమథారవిన్దయుగళం హస్తైర్వహంతీంభజే॥

దీప దర్శనం చేస్తున్నప్పుడు

ఘృతవర్తి సమాయుక్తం అంధకార వినాశకం ।
దీపం దాస్యామి దేవేశ గృహాణ ముదితోభవ ॥

ధూపానికి (అగరవత్తులు మొ॥వాటికి)

దశాంగం గుగ్గులోపేతం సుగంధంచ మనోహరం
ధూపందాస్యామి దేవేశ గృహాణముదితోభవ॥

శ్రీ సూర్య స్తోత్రమ్

తేజోరాశిం శ్రియాయుక్తం తప్త కాంచన సన్నిభం ।
కిరీటినం పద్మనేత్రం పద్మరాగవిభూషితం ॥
పద్మాసనం పద్మకరం పద్మగర్భ సమద్యుతిమ్ ।
సప్తాశ్వరథ మారూఢం ద్విభుజం వరదం రవిమ్ ॥

1 ఓం మిత్రాయ నమః 2 ఓం రవయే నమః 3 ఓం సూర్యాయ నమః 4 ఓం భానవే నమః 5 ఓం ఖగాయ నమః 6 ఓం పూష్ణే నమః 7 ఓం హిరణ్యగర్భాయ నమః 8 ఓం మరీచయే నమః 9 ఓం ఆదిత్యాయ నమః 10 ఓం సవిత్రే నమః 11 ఓం ఆర్కాయనమః 12 ఓం భాస్కరాయ నమః

మిత్ర రవి సూర్యభాను ఖగపూష హిరణ్యగర్భ
మరీచ్యాదిత్య సవిత్రర్క భాస్కరేభ్యో నమః ॥
వినతా తనయో దేవః కర్మసాక్షీ సురేశ్వరః॥
సప్తాశ్వః సప్తరజ్జుశ్చ అరుణోమేప్రసీదతు ॥
ఓం అర్కసాక్షిణే అరుణాయ నమః

నవగ్రహ సంబంధమైన, వివిధ దోష నివారణ స్తోత్రములు సమర్పించవలసిన దానములు అలంకరించుకొనవలసిన రాళ్ళు

1. రవి : రోగ బాధ విముక్తికి
నిత్యమూ ఉదయం మరియు ముఖ్యముగా ఆదివారము నాడు పలుమార్లు ఈ స్తోత్రము చేయవలెను.

ద్విభుజం పద్మహస్తం చ వరదం మకుటాన్వితం ।
ధ్యాయే ద్దివాకరం దేవం సర్వాభీష్ట ఫలప్రదమ్ ॥

రవి దోష నివారణకు : గోధుమలు దానము, కెంపు రాయిని ధరించుట మంచిది.

2. చంద్ర : దేహారోగ్యమునకు, ధనలాభమునకు

గంగాధరం దేవసమం శ్వేతవర్ణం నిశాకరమ్ ।
ధ్యాయే దమృత సంభూతమ్ సర్వకామ ఫలప్రదం ॥

చంద్రదోష నివారణకు బియ్యం దానము. మంచి ముత్యం ధరించడం మంచిది.

3. కుజ : ఋణబాధలు తీరుటకు
రక్తమాల్యాంబర ధరం హేమరూపం చతుర్భుజం ।
శక్తి శూలగదాపద్మం ధారయంతం కరాంబుజే ॥
(ఋణవిమోచనకు ప్రత్యేకం కుజనామ స్తోత్రం చేయవలెను.)
రక్త మాలాంబరధరః శూలశక్తి గదాధరః ।
చతుర్భుజః మేషగతః । వరదః॥ మంగళః ఋణహరః
ధనప్రదః లోహితః యమః రోగాపహారకః॥
సర్వదేవ పూజితః అంగారకః । మహీపుత్రః భగవాన్॥
కుజదోషమునకు కందులుదానం, పగడం ధరించాలి.

4. బుధ : మనోరథసిద్ధి, బంధుమిత్రుల, వ్యాపారాలకు
సింహారూఢం చతుర్భుజం ఖడ్గచర్మగదాధరం ।
సోమపుత్రం మహాసౌమ్యం ధ్యాయేత్సర్వార్థ సిద్ధిదం ॥
బుధ దోషములకు పెసలుదానం, మరకతం ధారణమంచిది.

5. గురు : శుభకార్యములు ఫలించుటకు, సంతానంకొరకు
వరాక్షమాల దండంచ కమండలధరం విభుం ।
పుష్యరాగాంకితం పీతం వరదం భావయేద్గురుం ॥
గురుగ్రహదోషమునకు శనగలుదానం,పుష్యరాగం ధరించుట

6. శుక్ర : సుఖదాంపత్యమునకు, ఆయురారోగ్యములకు
జటిలం సాక్షసూత్రంచ వరదండ కమండలం ।
శ్వేత వస్త్రావృతం శుక్రం ధ్యాయేద్దానవ పూజితం ॥
శుక్ర దోషనివారణకు బొబ్బర్ల దానం, వజ్రం ధారణమంచిది.

7. శని : కార్యసిద్ధికి గ్రహబలం చేకూర్చుటకు
నీలాంబరో నీలవపుః కిరీటీ గృధ్రస్థితశ్చాపకరో ధనుష్మాన్॥
చతుర్భుజః సూర్యసుతః ప్రశాంతః
సచాస్తు మహ్యాంవరదః ప్రసన్నః॥
శని ప్రీత్యర్థం మరియొక ప్రత్యేక ప్రార్థన :
నమస్తే । కోణ సంస్థాయ । పింగళాయ । నమోస్తుతే ।
నమస్తే । బభ్రురూపాయ । కృష్ణాయచ । నమోస్తుతే ।
నమస్తే రౌద్రవేషాయ । నమస్తే శాంతి దాయచ । ప్రసీద
మమదేవేశ దీనస్య ప్రణతస్యచ ॥
శనిదోష నివారాణార్థం నువ్వుల దానము, నీలమణిధారణ.

8. రాహువు : దారిద్ర్యబాధా నివారణకు, అదృష్టభాగ్యమునకు
కరాళవదనం ఖడ్గచర్మశూల వరాన్వితం ।
నీలసింహాసనస్థం చ ధ్యాయే ద్రాహుం ప్రశాంతయే ।
రాహు దోషమునకు మినుములదానం, గోమేధికం ధారణ.

9. కేతువు : చోరులు, అగ్నిప్రమాదములు, పైశాచిక బాధల నివారణకు

ధూమ్రవర్ణం ద్విబాహుంచ కేతుం తు వికృతాననం ।
గృధ్రాసనగతం నిత్యం ధ్యాయేత్సర్వ ఫలాప్తయే॥
కేతుగ్రహ దోషమునకు ఉలవలు దానం, వైఢూర్య ధారణ.

(జాతకములయందు గల విశేష దోషాలకు ప్రత్యేక జపాలు, శాంతులు చేయించుకొనవలెను.)

శ్రీ విలంబ నామ సంవత్సర ఫలం

నవనాయకుల నిర్ణయము : 1. రాజు-రవి 2. మంత్రి-బుధుడు 3. సైన్యాధిపతి-చంద్రుడు 4. సస్యాధిపతి-శుక్రుడు 5. ధాన్యాధిపతి-గురుడు 6. అర్ఘ్యాధిపతి-కుజుడు 7.మేఘాధిపతి-కుజుడు 8. రసాధిపతి-రవి 9. నీరసాధిపతి-శుక్రుడు.

గురుమూఢమి : కార్తిక శు. పంచమి సోమవారం (12-11-2018) నాడు గురుమూఢమి ప్రారంభము. మార్గశిర శు. తదియ సోమవారం (10-12-2018) నాడు పూర్తగును.

శుక్ర మూఢమి : ఆశ్వీయుజ ఏకాదశీ శనివారం (20-10-2018) నాడు శుక్రమూఢమి ప్రారంభమగును. ఆశ్వీయుజ బ. అష్టమీ గురువారం (1-11-2018) నాడు పూర్తగును.

తామ్రపర్ణినదీ పుష్కరములు : బృహస్పతి (గురుడు) భాద్రపద శు. పూర్ణిమ మంగళవారం (25-9-2018) ఉద. గం.11-01 ని॥లకు (విశాఖ-4) వృశ్చికరాశిలో ప్రవేశించుటచే దివి. 25-9-2018 నుండి 6-10-2018 వరకూ 12 రోజులపాటు తామ్రపర్ణి నది పుష్కర ప్రారంభములు జరుగును. (నోట్:- తామ్రపర్ణి తమిళనాడు రాష్ట్రంలో అంబసముద్రం, తిరునల్వేలిపట్టణ సమీపములలో కలదు.)

కర్తరి ప్రవేశము : 4-5-2018న డొల్లుకర్తరీ ప్రారంభమయి, 8-5-2018 నుండి నిజకర్తరి ప్రారంభమయి 22-5-2018 నాడు పూర్తగును. ఈ సమయమున నూతన నిర్మాణములు చేస్తున్న (కర్ర,రాయి,మట్టి) పనులు నిలుపుదల చేయుట మంచిది.

దేశారిష్ట యోగములు :

ఈ సంవత్సరమున శని ఉగాది నుండి 7-9-2018వరకు ధనస్సు రాశిలో వుంటూ వక్రగతి పొందెను. సంవత్సర ఆరంభం నుండి 25-09-2018 వరకు గురు,శనులకు త్రిలాభస్థితి వలన ఈ కాలములో వింధ్య పర్వతము నుండి లంకానగరము వరకు గల ప్రాంతపు ప్రజలు ఎక్కువగా మరణింతురు. 25-9-2018 నుండి 20-2-2019 వరకు గురు శనులకు ద్విద్వాదశ స్థితికలిగి ఉన్నది. గురుడు 16-4-2018 నుండి 10-7-2018 వరకు వక్ర స్థితిలో నుండును. గురుడు అతిచారముచే మూడు రాశులు సంచరించుట వలన ధరలు నియంత్రణలో లేకుండుట జరుగును. శని ధనస్సు నందు సంవత్సరాంతము వరకు ఉండుట వలన యుద్ధభయము, కరువు ఉండును. గురుడు అతిచారములో నుండి శని 17-4-2018 నుండి 7-9-2018 వరకు వక్రించి ఉన్న సమయం నందు ప్రపంచమంతటా హాహాకార ములు చేయును. దక్షిణ దేశము నకు దుర్భిక్షము. సంవత్సరారంభము నుండి 25-4-2018 వరకు ధనస్సులో శని,కుజుల యుతి వలన యుద్ధభయము, అగ్ని, శస్త్ర, ఆకాశయాన సంబంధిత విపత్తులు జరుగును. శని ఈ సంవత్సర మంతయు ధనుస్సులో ఉండుటచే యుద్ధమును సూచించును. జన నష్టము ఎక్కువగా నుండును. విచిత్రమైన రోగములతో జనులు మరణింతురు.

సంవత్సర ఆరంభం నుండి 30-10-2018 వరకు కాలసర్ప యోగము వలన పంటలు నాశనమగును. 21-2-2019 నుండి సంవత్సరాంతము వరకు గురు శని యుతి వలన వృష్టి నాశనము కలిగి దుర్భిక్షము కల్గును. జనులు వాత రోగముచే పీడింపబడుదురు. శని ధనస్సు నందుంటచే ఉత్తరప్రదేశ్, బెంగాల్,ఒరిస్సా,కాశ్మీర్, గుజరాత్ ప్రాంతములలో అశుభములు కల్గను.

1. ఆదాయ వ్యయములు

రాశులు	ఆదాయము	వ్యయము
మేష-వృశ్చికములు	02	14
వృషభ- తులలు	11	05
మిధున-కన్యలు	14	02
కర్కటకము	08	02
సింహము	11	11
ధనుర్మీనములు	05	05
మకర కుంభములు	08	14
సర్వాదాయం- 59; సర్వ వ్యయం-53		

2. రాజ పూజ్యావమానములు

రాశి	రా-అ	రాశి	రా-అ
మేషం	5-7	తుల	2-2
వృషభం	1-3	వృశ్చికం	5-2
మిధునం	4-3	ధనుస్సు	1-5
కర్కటకం	7-3	మకరం	4-5
సింహం	3-6	కుంభం	7-5
కన్య	6-6	మీనం	3-1

3. కందాయ ఫలములు

అశ్వి	భరణి	కృత్తిక	రోహి	మృగ	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్రే
0	3	6	1	4	7	2	5	0
1	2	0	1	2	0	1	2	0
3	0	2	4	1	3	0	2	4
మఖ	పూఫ	ఉఫ	హస్త	చిత్ర	స్వాతి	విశా	అనూ	జ్యేష్ఠ
3	6	1	4	7	2	5	0	3
1	2	0	1	2	0	1	2	0
1	3	0	2	4	1	3	0	2
మూల	పూషా	ఉషా	శ్రవ	ధని	శత	పూభా	ఉభా	రేవతి
6	1	4	7	2	5	0	3	6
1	2	0	1	2	0	1	2	0
4	1	3	0	2	4	1	3	0

4. సంవత్సర ఫలము

అశ్విని	పుష్యమి	స్వాతి	అభిజిత్తులకు	ధనలాభం
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణములకు	మనస్తాపం
కృత్తిక	మఘ	అనురాధ	ధనిష్ఠలకు	రాజ్యపూజ్యం
రోహిణి	పూ. ఫ	జ్యేష్ఠ	శతతారలకు	యుద్ధభయం
మృగశిర	ఉత్తర	మూల	పూర్వభాద్రలకు	అలంకారప్రాప్తి
ఆర్ద్ర	హస్త	పూషా	ఉత్తరాభాద్రలకు	రోగభయం
పునర్వసు	చిత్ర	ఉషా	రేవతులకు	ఆయుర్వృద్ధి

శ్రీ విలంబి నామ సంవత్సరములో ముఖ్య పండుగలు

(18-03-2018 నుండి 5-04-2019)

2018 - చైత్రమాసము

మార్చి 2018

18 తెలుగు సంవత్సరాది, ప్రపాదానమ్, వసంత నవరాత్రారంభం
19 చంద్రదర్శనం
20 సౌభాగ్య గౌరీవ్రతం
21 గణేశపూజ
22 శ్రీపంచమి, నాగపంచమి
25 శ్రీరామనవమి
26 ధర్మరాజ దశమి
27 మతత్రయైకాదశీ (కామదైకాదశీ)
28 వామన ద్వాదశీ
31 చైత్రపూర్ణిమ

ఏప్రిల్ 2018

05 మత్స్య జయంతి
11 మేష సంక్రమణం
12 మతత్రయైకాదశీ (వరూధిన్యైకాదశీ)
14 వరాహజయన్తీ, మాసశివరాత్రి
15 సర్వేషామమవాస్య

వైశాఖమాసము

17 చంద్రదర్శనం
18 అక్షయ తృతీయ, బలరామజయన్తి
19 నాగచతుర్థి
23 అపరాజితాదేవి పూజ
25 శంకరజయంతి
26 మతత్రయైకాదశీ (మోహిన్యైకాదశీ) పరశురామద్వాదశీ
28 నృసింహజయన్తీ
29 వైశాఖపూర్ణిమ, మహావైశాఖీ సంపద్గౌరీవ్రతం

మే 2017

10 హనుమజ్జయంతి
11 వృషభ సంక్రమణం మతత్రయైకాదశీ (అపరైకాదశీ)
14 మాసశివరాత్రి
15 సర్వేషామమావాస్య

జ్యేష్ఠమాసము

16 చంద్రదర్శనమ్
24 దశపాపహర దశమీ, సేతుబంధనరామేశ్వర ప్రతిష్ఠా
25 నిర్జలైకాదశి, మతత్రయైకాదశీ
26 శనిత్రయోదశీ
29 అగస్త్యాస్తమయం,జ్యేష్ఠపూర్ణిమ, సావిత్రీ వ్రతం, వృషభపూజ, ఏరువాక పూర్ణిమ

జూన్ 2018

10 మతత్రయైకాదశీ (యోగిన్యైకాదశీ)
11 కూర్మజయన్తీ
12 మిథున సంక్రమణం,మాసశివరాత్రి
13 సర్వేషామమావాస్య

అధిక ఆషాఢమాసము

15 చంద్రదర్శనమ్
23 మతత్రయైకాదశీ
27 ఆషాఢ పౌర్ణమి

జూలై 2018

9 మతత్రయైకాదశీ
11 మాసశివరాత్రి
12 సర్వేషామమావాస్య

నిజ ఆషాఢమాసము

13 కర్కాటక సంక్రమణం, దక్షిణాయనం ప్రారంభం
14 చంద్రదర్శనం పూరీజగన్నాథ రథోత్సవము
17 స్కంద పంచమి
18 కుమారషష్ఠి
23 శయనైకాదశీ, తొలిఏకాదశి,మతత్రయైకాదశీ
24 చాతుర్మాస్య వ్రత ప్రారంభం
27 గురుపూర్ణిమ, ఆషాఢపూర్ణిమ,వ్యాసపూజ

ఆగస్టు 2018

7 మతత్రయైకాదశీ (కామ్యైకాదశీ)
9 మాసశివరాత్రి
11 సర్వేషామమావాస్య

శ్రావణమాసము

12 చంద్రదర్శనం
13 సింహసంక్రమణం
14 దూర్వాగణపతి వ్రతం, నాగపూజ
15 నాగపంచమి, సామవేదులకు ఉపాకర్మ
22 మతత్రయైకాదశీ(పుత్రైకాదశీ)
23 అగస్త్యోదయం
24 వరలక్ష్మీ వ్రతం,ఋగ్వేదులకుఉపాకర్మ
26 శ్రావణపూర్ణిమ, యజుర్వేదులకు, వాజసనేయులకు ఉపాకర్మ హయగ్రీవోత్పత్తి
30 సంకటహర చతుర్థీ

సెప్టెంబరు 2018

02 శ్రీకృష్ణాష్టమీ, శ్రీకృష్ణజయన్తీ
03 వైష్ణవ శ్రీకృష్ణాష్టమీ
06 మతత్రయైకాదశీ (అజైకాదశీ)
08 మాసశివరాత్రి, అగస్త్యార్ఘ్యం
09 సర్వేషామమావాస్య,పోలాలాంబావ్రతం

భాద్రపదమాసం

11 చంద్రదర్శనం
12 షోడశోమావ్రతం (16కుడుములతద్దె)
13 వినాయకచవితి, కన్యాసంక్రమణం
14 ఋషిపంచమి
15 సూర్యషష్ఠి, బౌద్ధజయంతి
18 కేదారవ్రతం
20 మతత్రయైకాదశీ(పరివర్తన్యైకాదశీ)
21 వామనజయంతి
22 శనిత్రయోదశీ
24 అనంతపద్మనాభ వ్రతం
25 భాద్రపద పూర్ణిమ మహాలయ పక్షప్రారంభం

అక్టోబరు 2018

05 మతత్రయైకాదశీ
07 మాసశివరాత్రి
08 సర్వేషామమావాస్య

ఆశ్వయుజమాసం

10 చంద్రదర్శనం, దేవీశరన్నవరాత్ర ప్రా.
14 తులాసంక్రమణం
15 సరస్వతీపూజ
16 దేవీ త్రిరాత్రవ్రతం
17 దుర్గాష్టమీ
18 మహానవమి
19 విజయదశమి, శమీపూజ
20 మతత్రయైకాదశీ (మహాజ్ఞేయేకాదశీ)
24 ఆశ్వయుజపూర్ణిమ, ఆగ్రయణం
27 అట్లతద్దె

నవంబరు-2018

03 మతత్రయైకాదశీ (రమైకాదశీ)
05 నరకచతుర్దశి
06 మాసశివరాత్రి
07 దీపావళి,సర్వేషామమావాస్య

కార్తికమాసం

08 ఆకాశదీపప్రారంభం,
అఖండదీపప్రారంభం
09 చంద్రదర్శనం, భగినిహస్త భోజనం
11 నాగులచవితి
12 నాగపంచమి
13 వృశ్చిక సంక్రమణం
19 బోధనైకాదశీ,మతత్రయైకాదశీ క్షీరాబ్దిద్వాదశి
20 చిలుకుద్వాదశి
22 జ్వాలాతోరణం
23 కార్తిక పూర్ణిమ, మహాకార్తీకి

డిశంబరు-2018

03 మతత్రయైకాదశీ(ఉత్పత్త్యైకాదశీ)
05 మాసశివరాత్రి
06 సర్వేషామమావాస్య

మార్గశీర్షమాసం

08 చంద్రదర్శనం,పోలేరమ్మ స్వర్గం
13 ధనుస్సంక్రమణం, ధనుర్మాసప్రారంభం సుబ్రహ్మణ్యషష్ఠి
15 కాలభైరవాష్టమీ
19 మతత్రయైకాదశీ (ధృతైకాదశీ)ఉత్తమైకాదశీ ముక్కోటి ఏకాదశి
20 హనుమద్వ్రతం
21 దత్తాత్రేయోత్పతి, దత్తజయంతి
22 మార్గశీర్ష పూర్ణిమ
24 పరశురామ జయన్తీ

జనవరి-2019

01 మతత్రయైకాదశీ (సఫలైకాదశీ)
04 మాసశివరాత్రి
05 సర్వేషామమావాస్య

పౌషమాసం

07 చంద్రదర్శనం
11 భోగి
12 మకరసంక్రమణం,సంక్రాంతి, ఉత్తరాయన పుణ్యకాల ప్రారంభం

13 కనుమ
14 ముక్కనుమ
17 మతత్రయైకాదశీ,వైకుంఠ ఏకాదశీ
ముక్కోటి ఏకాదశీ, మోక్ష ఏకాదశీ
21 పౌష పూర్ణిమ
31 మతత్రయైకాదశీ (తిలైకాదశీ)

ఫిబ్రవరి - 2019

02 శనిత్రయోదశి
03 మాసశివరాత్రి
04 సర్వేషామమావాస్య

మాఘమాసం

06 చంద్రదర్శనం
10 శ్రీపంచమి, మదనపంచమి
కుంభసంక్రమణం
12 రథసప్తమి, సూర్యజయంతి
16 మతత్రయైకాదశీ (జయైకాదశీ)
భీష్మైకాదశీ
19 మహామాఘి, మాఘపౌర్ణమి

మార్చి-2019

02 మతత్రయైకాదశీ (విజయైకాదశీ)
04 మహాశివరాత్రి
05 మాసశివరాత్రి
06 సర్వేషామమావాస్య

ఫాల్గునమాసం

08 చంద్రదర్శనం
11 మీన సంక్రమణం
17 మతత్రయైకాదశీ (అమలైకాదశీ)
18 నృసింహద్వాదశీ
20 హోళికాపూర్ణిమ, హోళిపండుగ
31 మతత్రయైకాదశీ (పాపవిమోచనైకాదశీ)

ఏప్రిల్-2019

03 మాసశివరాత్రి
05 సర్వేషామమావాస్య
06 శ్రీ వికారి నామ సంవత్సరాది
(నూతన సంవత్సరాది)

గుర్వారాధన దినములు
(ఏతాని అపరాహ్ణవ్యాపినీ గ్రాహ్యాని)

2018-ఏప్రి25 శ్రీ శంకర జయంతి (వై.శు.10.
మే-2018 26 శంకర భగవత్పాదాచార్యాణాం
కైలాసగమనం (జ్యే॥శు॥ 12శీ)
27 శ్రీవిద్యారణ్య స్వామి నామారాధనం
(జ్యే॥శు॥13శీ)
నవంబర్ 14
శ్రీ జగద్గురు శ్రీవిద్యాశంకర తీర్థ
స్వామినాం లంబికాయోగప్రవేశః(కా.శు.7మీ)
మార్చి 26 శ్రీమదభినవ సచ్చిదానందభారతీస్వామి
నామారాధనం (ఫా.బ. 6)

మధ్వ పుణ్యదినములు (అపరాహ్ణవ్యాపినీ)

మార్చి19 చైత్రశు.2 సత్యప్రజ్ఞతీర్థపుణ్యతిథి
వేదవ్యాసతీ.పు.
24 చై.శు. 8 శ్రీ సత్యధ్యాన తీ॥పు॥
25 చై.శు. 9 శ్రీ కవీంద్ర తీ॥పు॥
29 చై.శు. 13 శ్రీ సత్యప్రియ తీ॥పు॥
ఏప్రి4 చై.బ. 4 శ్రీ వాగీశ తీ॥పు॥
10 చై.బ. 10 శ్రీ సత్యవిజయ తీ॥పు॥
16 వై.శు. 1 శ్రీ సత్యానంద తీ॥పు॥
18 వై.శు. 3 శ్రీ విద్యాధిరాజ తీ॥పు॥
21 వై.శు. 6 శ్రీ రామచంద్ర తీ॥పు॥
మే17 జ్యే.శు. 3 శ్రీసత్యసంధా తీ॥పు॥
29 జ్యే.శు. 15 శ్రీపాదరాజ తీ॥పు॥
శ్రీసత్యభినవ తీ॥పు॥
30 జ్యే.బ. 1 శ్రీకృష్ణద్వైపాయన తీ॥పు॥
31 జ్యే.బ. 2 శ్రీసత్యపూర్ణ తీ॥పు॥
జూన్1 జ్యే.బ. 3 శ్రీరఘువర్మ తీ॥పు॥
07 జ్యే.బ. 9 శ్రీసత్యధీర తీ॥పు॥
09 జ్యే.బ. 11 శ్రీ విద్యాపతి తీ॥పు॥
11 జ్యే.బ. 13 శ్రీవిజయీంద్ర తీ॥పు॥
జూలై21 ఆ.శు. 9 శ్రీ సత్యాధిరాజ తీ॥పు॥
27 ఆషా.శు 15 శ్రీసత్యసంకల్ప తీ॥పు॥
ఆగ2 ఆషా.బ. 6 శ్రీజయతీర్థ తీ॥పు॥
11 ఆషా. 30 శ్రీసత్యాధీశ తీ॥పు॥
17 శ్రా.శు 7 శ్రీసత్యవర తీ॥పు॥
28 శ్రా.బ.2 శ్రీరాఘవేంద్ర తీ॥పు॥
సెప్టె7 శ్రా.బ 13 శ్రీసత్యధర్మ తీ॥పు॥
20 భా.శు11 శ్రీసత్యేష్ణ తీ॥పు॥
26 భా.బ. 2 శ్రీశ్రీనివాస తీ॥పు॥
అక్టో10 ఆశ్వ.శు.1 శ్రీమాధవ తీ॥పు॥
15 ఆ.శు.7 శ్రీసత్యపరాక్రమ తీ॥పు॥
20 ఆశ్వ.శు11 శ్రీవిష్ణు తీ॥పు॥
నవ10 కా.శు.3 శ్రీసత్యప్రమోద తీ॥పు॥
26 కా.బ. 4 శ్రీవిద్యానిధి తీ॥పు॥
డిశ6 కా.బ.30 శ్రీపద్మనాభ తీ॥పు॥
10 మా.శు.3 శ్రీరఘువీర తీ॥పు॥
17 మా.శు10 శ్రీసత్యనిధి తీ॥పు॥
18 మా.శు.11 శ్రీసత్యనాథ తీ॥పు॥
27 మా.బ 5 శ్రీ అక్షోభ్య తీ॥పు॥

2019 జనవరి

17 పుష్యశు.11 శ్రీరఘోత్తమ తీ॥పు॥
25 పు.బ. 5 శ్రీసత్యకామ తీ॥పు॥
28 పు.బ. 8 శ్రీసత్యాభిజ్ఞ తీ॥పు॥
ఫిబ్రవరి
04 పు.బ.30 శ్రీవిద్యాధీశ
శ్రీపురందరదాస తీ॥పు॥
13 మా.శు.9 శ్రీమధ్వాచార్య
బదరికాశ్రమప్ర.; శ్రీరామానందతీ॥పు॥
15 మా.శు.11 శ్రీసత్యజ్ఞాన తీ॥పు॥
మార్చి13 ఫాల్గు.శు 7 శ్రీసత్యవ్రత తీ॥పు॥
21 ఫా.బ.1 శ్రీసత్యబోధ తీ॥పు॥
22 ఫా.బ. 2 శ్రీవాదిరాజ తీ॥పు॥
24 ఫా.బ. 4 శ్రీరతివ్యాసరాజ తీ॥పు॥
ఏప్రి5 ఫా.బ.30 శ్రీసత్యసంతుష్ట తీ॥పు॥

<u>వైష్ణవ తిరునక్షత్రములు</u>

గమనిక:పూర్వాచార్యాణాం జన్మనక్షత్రం
కలామాత్రేణ సంగవ స్పర్శి గ్రాహ్యమ్।

మీనమాసం

2018 - మార్చి
21 భర భూతోత్తాత్రిశిరియ తి.న

మేషమాసం

2018 - ఏప్రిల్
15 రేవ పెరియ పెరుమాళ్ తి.న
16 అశ్వి వడుగనంబితాద్రికలియన్‌స్వామి తి.న
18 కృత్తి ఉయ్యక్కొండార్ తి.న
21 ఆర్ద్ర ఉడయవర్ తి.న
22 పున చక్రవర్తి తిరుమగనార్‌తి.న
28 హస్త తేవప్పెరుమాళ్ తి.న

వృషభమాసం

మే27 స్వాతి అళహసింగర్ పెరియర్ తి.న
28 విశా నమ్మాళ్వార్ తిరువాయ్‌మెడిప్పిళ్ళైతి.న
29 అనూ పెరియభటర్ శ్రీరామపిళ్ళై తి.న

మిధునమాసం

జూన్16 పుష్యమర్నూర్ నంబి తి.న
21 హస్త బదరీనారాయణప్పెరుమాళ్ తి.న
25 అనూ శ్రీమన్నాథముని తి.న
30 ఉ.షాఢ యాళందార్ తి.న

కర్కాటక మాసం

జూలై14 పుష్యప్రతివాద
భయంకర భయంకరపెరియణ్ణన్ తి.న
16 పూ.ఫ ఆండాళ్‌యదుగినాచ్చియార్‌కందాళై తి.న

సింహమాసం

ఆగ15 హస్త బదరీనారాయణప్పెరుమాళ్ తి.న
సెపె.3 రోహి పెరియవాచ్చాంబిళ్ళై తి.న
4 మృగ పరవస్తు పట్టరభిరాన్ తి.న

కన్యామాసం

21 శ్రవ తిరువేంగడముడయాన్ తి.న

తులామాసం

అక్టో15 మూల మనవాళమామునిగళ్ తి.న
16 పూ.షా శేవముదలియాళ్వార్ తి.న
18 శ్రవ పోయ్‌గైళ్వార్ తి.న
19 ధని పూదథ్తాళ్వార్ తి.న
20 శత పేయాళ్వార్ తి.న

వృశ్చికమాసం

నవ 22 భర అరుణాళప్పెరుమాళెం తి.న
23 కృత్తి తిరుమంగైయాళ్వార్ తి.న
24 రోహి తిరుప్పాణియాళ్వార్ తి.న
26 ఆర్ద్ర కూరత్తాళ్వార్ తి.న

ధనుర్మాసం

జనవరి-2019
03 జ్యేష్ఠ తొండరడిప్పొడియాళ్వార్ తి.న

మకరమాసం

23 మఖ తిరుమడిశెయాళ్వార్ తి.న
26 హస్త కూరత్తాళ్వార్ తి.న

కుంభమాసం

ఫిబ్ర17 పున కులశేఖరాళ్వార్ తి.న

శ్రీ గురుభ్యోనమః। అథాస్మిన్ దేశేలోకవ్యవహారార్థం చాంద్ర మానాబ్దోగ్రాహ్యః॥ వింధ్యస్యఉత్తరదేశేషు బార్హస్పత్య మానాబ్దో గ్రాహ్యః। చాంద్రమాన వశాదయం **'విలంబ'** నామ సంవత్సరః బార్హస్పత్య మానవశాదయం **'విరోధికృత్'** నామ సంవత్సరః। గురూ దయాబ్ద వశాత్ **వైశాఖాబ్దోగ్రాహ్యః।** అత్ర ప్రభవాది షష్టి సంవత్సరేషు పంచవత్సరాత్మ కాని ద్వాదశయుగానిసంతి। తదుక్తం శ్రీపతినా। యుగంభవేత్ వత్సర పంచకేన। యుగానితు ద్వాదశవర్ష షష్ట్యా। మిత్యేతేషాం ద్వాదశ యుగానాం మధ్యే **'పితరో'** దేవతాకం సప్తమం యుగం ప్రవర్త మానమ్ । పంచ సంవత్సరాత్మకే యుగే సంవత్సర పరివత్సరే దావత్స రాను వత్సరేద్వత్స రాణాం మధ్యే **'రవి'** దేవతాక **పరివత్సర** నామక **'విలంబ'** నామ సంవత్సరః। అథాస్మిన్ వర్షే **"పరిపూర్వే చ యద్దానం యవానాం ద్విజసత్తమ"** ఇత్యుక్త త్వాత్ **'యవదానమ్'** దానం కర్తవ్యమ్। (ఈసం॥ములో నువ్వులు దానము చేయవలయును.)

అస్య సమస్తకల్యాణభాజనస్య శ్రౌతస్మార్తాది నిత్యకర్మానుష్ఠాన క్రియాతంత్రవ్యవహార హేతుభూతస్య **"శ్రీవిలంబి"**నామ సంవత్సరస్య సాంగో పాంగంవత్సరస్య బ్రహ్మణో జన్మనః ఫలం॥ యేశ్రుణ్వంతిక్రతు ఫలం ప్రాప్నువంతి న సంశయ ఇత్యుక్తత్వాత్ బ్రహ్మాయుః ప్రమాణ మన్వింద్ర సప్తమాన ప్రమాణ వర్ష వర్షపాది తత్తద్గ్రహచార గ్రహణ గ్రహోదయాస్త వక్ర వక్రత్యాగాది యధాకాల సంభవలక్ష్మీ నారాయ ణాద్యలభ్యపుణ్యయాగకాల సహితం సాంగోపాంగం పంచాంగం దృక్సి మం క్రియతే ।

తత్రాదౌ బ్రహ్మాయుః ప్రమాణమ్ ॥ తీక్ష్ణసూచ్యాబ్జ పుష్పస్యదళ వేధస్సృటిర్భవేత్" దిత్యాదినా కాలనియమోస్తి బ్రహ్మణః పరమేష్ఠిన "ఇత్యంత బ్రహ్మసిద్ధాంతవాక్యానుసారేణ సౌరమానేన బ్రహ్మణః

1. తృటికాలప్రమాణంమాసములు5 దినములు27ఘ॥46 విఘ॥40
2. లవకాలప్ర॥ సం॥లు 49 మా॥4 ది॥17 ఘ॥46 వి॥40
3. నిమేషకాలప్ర॥ సం॥ 1481 మా॥5 ది॥23 ఘ॥20
4. గుర్వక్షరోచ్చారణ కాల ప్ర॥ సం॥40 వేలు
5. ప్రాణకాల ప్ర॥ సం॥4లక్షలు
6. విఘటికాప్రమాణ సం॥24ల॥
7. ఘటికాప్ర॥ సం॥ 14 కో॥ 40ల॥సం॥
8. పగటి ప్ర॥సౌరాబ్దములు సం॥432కోట్లు
9. అహోరాత్ర ప్ర॥ సం॥ 864కో॥
10. మాసప్ర॥ సౌరాబ్దములు సం॥ 25,920కో॥
11. ఋతుప్ర॥ సౌరాబ్దములు సం॥ 51,840కో॥
12. ఆయన ప్ర॥సౌరాబ్దములు సం॥ 1,55,520కో॥
13. ప్రమాణ సౌరాబ్దములు సం॥ 3,11,040కో॥
14. బ్రహ్మణః స్వమా నేన ఆయుర్వర్షశతమేవ, ఆయుః ప్ర॥సౌరాబ్దములు సం॥ 3,11,04,000కో॥

వర్తమాన స్యాస్యబ్రహ్మణఃపరాఖ్యస్య ఆయుషోర్ధంగతం॥ ద్వితీయపరార్ధే ప్రథమవర్షే ప్రథమవాసరే స్వమానేన త్రయోదశ ఘటికాః॥42,ద్విచత్వాదింశద్విఘటికాః॥ప్రాణకాలాః॥గుర్వక్ష రోచ్చారణకాల13,నిమేషకాలాః19,లవకాలా10, **తృటికాలా 61. సంప్రతి 62 తృటికాలే గతసౌరమాసాదయః మా॥ 2-22-33-00విఘ॥ ఏష్యమాసాదయఃమా॥3-05-13-40 విఘటికాః** ఏష్యమాసాదయఃమా॥3 ది॥19ఘ॥13 వి॥0విఘటికాః॥, సౌరమానేనబ్రహ్మణోపయోగతవత్సరాః15,52,197కో॥ 29ల॥ 49వే॥112సం॥రాలు.

వర్తమానశ్వేతవరాహకల్పమందు స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుషములు అనుపేర్లుగల ఆరు మన్మంతర ములు గతించినవి. వర్తమానమగు 7వదగు వైవస్వత మన్వంతర ములో 27మహాయుగములు గతించినవి. 28వ మహాయుగము నడుచు చున్నది. మనువు,ఇంద్రుడు,సప్తఋషులకు కూడా వారి మానముచేత నూరుసం॥ములు ఆయుర్దాయము. అట్టి ఆయుర్దాయము సౌరమాన ముచేత 71యొక్క మహాయుగముల సంవత్సర పరిమితమై యున్నది.

దాని సౌరాబ్దప్ర॥ 30,67,20,000.

మను సంధి కాలప్ర॥17,28,000.

మనువు, ఇంద్రుడు,సప్త ఋషులు ఒకసం॥ప్ర॥ 30,67,200.

అయనప్ర॥ 15,33,600 ఋతుప్ర॥ 5,11,200 మాసప్ర॥సౌ॥ 2,55,600

అహోరాత్రప్ర॥సౌ॥ 8520

దినప్ర॥సౌ॥ 4,260 ఘటికా ప్ర॥ 142సం॥.

వర్తమానములో వైవస్వత మనువునకు గతించిన సౌరసం॥ 12,05,33,113

మహాయుగ ప్ర॥సౌ॥	సం 43,20,000
కృతయుగ ప్ర॥సౌ॥	సం17,28,000
త్రేతాయుగప్ర॥సౌ॥	సం॥12,96,000
ద్వాపర యుగప్ర॥సౌ॥	సం॥8,64,000
కలియుగ ప్ర॥సౌ॥	సం॥4,32,000

సృష్టికాలమునకుముందు బ్రహ్మయొక్కధ్యానము నందు గతించిన సం॥1,70,64,000

వర్తమాన కలియుగములో గతసౌరాబ్దములు	**5,119**
సృష్ట్యాదిగతసౌరాబ్దాః	**195,58,85,119**
హరిశ్చంద్రమహారాజాబ్దాః	**2,38,24,260**
నలమహారాజాబ్దాః	**1,36,13,967**
కార్తవీర్యాబ్దాః	**1,28,35,118**
రావణాబ్దాః	**1,25,69,118**
శ్రీరామచంద్రమూర్తి రాజ్యాంతాబ్దాః	**1,25,58,118**
భరతాబ్దాః	**5161**
శ్రీకృష్ణా వతారాబ్దాః	**5118**
పాండవాబ్దాః	**5118**
శూద్రకమహారాజాబ్దాః	**3174**
విక్ర మార్కాబ్దాః	**2074**
శాలివాహనశకాబ్దాః	**1940**
శ్రీశంకరా చార్యాబ్దాః	**1227**
రాజరాజనరేంద్రాబ్దాః	**1249**
భోజ మహా రాజాబ్దాః	**990**
శ్రీరామానుజాచార్యాబ్దాః	**1000**
శ్రీమధ్వా చార్యాబ్దాః	**903**
శ్రీకృష్ణదేవరాయాబ్దాః	**525**
సంభూయవత్సరాః	**4,32,000**
వర్తమానశాలివాహనశక గతసౌరాబ్దములు	**1940**
ప్రభవాది గత సౌరాబ్దములు	**31**
వర్తమాన సంవత్సర నామం	**'విలంబి'**

ఈ కలియుగమున యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన, విజయాభి నందన, నాగార్జున, కల్కి అను 6 శకములు కలవు. యుధిష్ఠిర 3044, విక్రమార్క 135, శాలివాహనశక 18,000, విజయాభి నందన 10వే॥, నాగార్జున 4ల॥, కల్కిశక 821.

శ్రీ విలంబి నామ సంవత్సర పీఠికా ప్రారంభము

అథాస్య ప్రవర్తమానస్య విలంబి నామ సంవత్సరస్య శ్రీశైలాది మహేన్ద్రగిరి మధ్యస్థ త్రైలింగదేశస్య రాజాదినిర్ణయః॥

1. నవనాయకుల నిర్ణయము: 1 రాజు–రవి 2 మంత్రి– బుధుడు 3 సైన్యాధిపతి–చంద్రుడు 4 సస్యాధిపతి–శుక్రుడు 5 ధాన్యాధి పతి–గురుడు 6 అర్ఘాధిపతి –కుజుడు 7 మేఘాధిపతి – కుజుడు 8 రసాధిపతి–రవి 9 నీరసాధిపతి – శుక్రుడు.

2. పురోహితాదుల నిర్ణయము : 1. పురోహితుడు–శుక్రుడు 2. పరీక్షకుడు–గురుడు 3.గణకుడు–రవి. 4. గ్రామపాలకుడు–కుజుడు 5. దైవజ్ఞుడు–చంద్రుడు 6. రాష్ట్రాధిపతి–రవి 7. సర్వదేశోద్యోగాధిపతి –బుధుడు 8. అశ్వాధిపతి–బుధుడు 9. గజాధిపతి – శుక్రుడు10.పశువులకధిపతి–కుజడు 11. దేవాధి పతి–శుక్రుడు 12. నరాధిపతి–చంద్రుడు 13. గ్రామాధిపతి–గురుడు 14. వస్త్రాధిపతి–రవి 15. రత్నాధిపతి–కుజుడు 16. వృక్షాధిపతి– గురుడు 17. జంగమాధిపతి–శుక్రుడు 18. సర్వాధి పతి–రవి19. మృగాధిపతి–చంద్రుడు 20. శుభాధిపతి–రవి 21. స్త్రీలకధిపతి–కుజుడు. శుభులధిపతులైన వారికి శుభఫలితములు, పాపులధిపతులైన వారికి చెడు ఫలితములు కలుగును.

3. మేఘానయనము : ఈ సంవత్సరములో "ద్రోణ" నామక మేఘము వచ్చును తూర్పు దిక్కునందు మేఘోత్పత్తి అగును.

4.మేఘ చతుష్టాయానయనము : చతుర్మేఘపక్షమందు 1. 'ద్రోణ' నామక మేఘము వచ్చును. 2 ఉద్వహ నామక వాయువు వచ్చును. 3. విద్యుత్ నామక మెరుపు వచ్చును. 4. అబ్దము నామక ఉరుము వచ్చును. 5. ఘృత నామక సముద్రము వచ్చును. 6. విరాట నామక ఆదిశేషువు భూమిని మోయును. 7. వర్షాధిపతి శుక్రుడు అగు చున్నాడు. 8. యముడు పశుపాలకుడగుచున్నాడు. 9. ద్రోణ పరిమిత వర్షము కురియును.

5. ఆఢక హస్తంగతత్వ నిర్ణయము : శని సంవత్సరాది నుండి సంవత్సరాంతము వరకు ధనూరాశి యందుండుటచే బ్రాహ్మణ హస్తము నందు ఆఢకము ఉండును, దుర్భిక్షము కల్గును.

6. ఆఢక ప్రమాణము : ఆఢక ద్వయ పరిమిత వర్షము వచ్చుట చేత 10భాగములు సముద్రమందును, 7 భాగములు పర్వతముల పైన 2 భాగములు భూమిపైన వర్షించును.

6.1 వర్షధాన్యాదుల ప్రమాణములు: వర్షం11, ధాన్యం7, శీతం13, తృణం7, ఉష్ణం17, మారుతః13, ప్రజావృద్ధి15, ప్రజా క్షయము15, రాజవిద్వరము11, ఉగ్రం5, పుణ్యం5, పాపం5.

6.2 వ్యాధి11, ఉప11, ఆచాం17, అనాచార17, జననం15, మరణం15, దేశోపద్రవం21, దేశస్వాస్థ్యం19, చోరభయం 19, నాశ11, అగ్నిభయం17, నాశ5, మృగోపద్రవ11, నాశ21, కీటభయం19, నాశ5, మూషికోద్భవ15, నాశ17, సర్వోపద్రవ11, నాశ15, కామ13, క్రోధ 5, లోభ 9, మోహ9, మద5, మాత్సర్య15, సుఖ5, దుఃఖ9, భోగం11, విడంబ 11, మనోవ్యథా9, ద్వేషం5, ప్రతిష్ఠా17, అప్రతిష్ఠా11, ద్యూత21, ప్రమాదం13, నరోత్పత్తి21, స్త్రీ ఉత్పత్తి11, ధాతువాద 17, భయం5, శౌర్యం9, దుష్ట నిగ్రహం13, శిష్టప్రతి పాలన21, సత్యం7, అసత్యం9, విశ్వాసం11, అవిశ్వాసం13, దయ 15, నిర్భయం17, న్యాయం19, అన్యాయం3.

6.3 గోమాయువృ11,నాశం 9, సస్యకీటవృ3,నా9, శలభవృ 11, నా5, మశకవృ5,నా9, మత్కుణవృ7,నా9, వృశ్చిక వృ11,నా11, వ్యాఘ్ర వృ3,నా7.

6.4 ఖగవృ2,నా6, గోవృ6,నా2, మహిషవృ6,నా6, మృగవృ2 నా5, అజవృ1,నా2, అశ్వవృ4,నా4, గజవృ2,నా2, ఉష్ట్రవృ3,నా3, విప్రవృ4,నా3, క్షత్రియవృ6,నా5, వైశ్యవృ5,నా1, శూద్రవృ6,నా4, మ్లేచ్ఛవృ5, నా5, సంకరవృ4,నా2, వజ్రవృ4, వైడూర్యవృ6, గోమేదిక వృ3, పుష్య రాగవృ4. మరకతవృ5, మాణిక్యవృ1, నీలవృ1, మౌక్తికవృ 1, ప్రవాళవృ1॥

6.5 సువర్ణవృ6, రజతవృ2, తామ్రవృ8, కాంస్యవృ2, లోహవృ12, అయోవృ8, త్రపువృ10, సీసవృ10, రసవృ6.

6.6 జ్ఞానం 5, అజ్ఞానం5, కాపట్యం3, నిష్కాపట్యం13, ధార్మికం7, అధార్మికమ్13.

6.7 విద్యుత్4, శిలాపాతం3, గర్జితం6.

6.8 స్వప్నం6, సుషుప్తి2, జాగ్రత్8, పైశునం2.

6.9 అండజవృ11,నా7, స్వేదజవృ13,నా7, ఉద్భిజ్జవృ17, నా13,జరాయుజవృ15,నా15, స్థావరవృ11,నా5, జంగమవృ5,నా5.

6.10 వ్రీహివృ8, శాలివృ8, కుళత్థవృ8, తిలవృ12, మాషవృ10, ముద్గవృ8, వర్షపవృ18, చణకవృ4, ఆఢకవృ14, గోధూమవృ12, కోద్రవ వృ4, ప్రియంగువృ10, యావనాళవృ12, శ్యామాకవృ6, రాజమాషవృ14, నీవారవృ16, శింబిధాన్యవృ12.

6.11 క్షుత్9, తృష3, నిద్ర11, ఆలస్యం5, ఉద్యోగం11, శాంతం 13, క్రోధః11, దంభః3, మిత్రభేదః15, మైత్రీ5, రసనిష్పత్తిః7, ఉత్సాహం11, ప్రాణిసౌఖ్యమ్9.

7. సంవత్సరాది ఫలము

7.1 విలంబి నామ సం॥ర ఫలములు : విలంబి నామ సంవత్సరమందు రాజులకు యుద్ధాలు, అతివృష్టి, రోగబాధలు ఎక్కువగా ఉండును. లోకములు అధర్మముతో నిండి ధనమూలకమైన యుద్ధములతో, స్వల్పవృష్టి, స్వల్ప సస్యములతో కూడియుండును.

నవనాయకుల ఫలములు

7.2 రాజుఫలము : ఈ సంవత్సరములో రాజు–రవి అగుటచేత రాజులకు పరస్పర శత్రుత్వములు కల్గును. మేఘములు అధికముగా వర్షించును. రాజు, శస్త్ర, అగ్నిభయ బాధలుండును.

7.3 మంత్రిఫలము : ఈ సం॥రములో బుధుడు మంత్రగుట వలన మేఘములు వాయువులచే పీడింపబడును. జనులు పాపనిరతులగుదురు. సంవత్సరమంతటా మధ్యమ ఫలితములుండును.

7.4 సైన్యాధిపతి ఫలము : ఈ సం॥రములో చంద్రుడు సైన్యాధిపతి అగుట వలన సువృష్టి కలుగును. రోగములు తగ్గి జనులు సుఖింతురు. గోవులధిక క్షీరములనిచ్చును. అధిక వర్షము, అధిక ధరలుండును. రోగములుతగ్గి ప్రజలు సుఖింతురు.

7.5 సస్యాధిపతి ఫలము : ఈ సం॥రమున సస్యాధిపతి శుక్రుడు అగుటవలన పల్లపు మెట్ట ధాన్యములు, తెల్లని భూములు మంచి ఫలితములనిచ్చును. తెల్లని ధాన్యములు బాగుగా పండును. ఆరోగ్యము సువృష్టి అన్నిచోట్ల ఉండును.

7.6 ధాన్యాధిపతి ఫలము : ఈ సం॥రము ధాన్యాధిపతి గురుడు అగుటవలన సువృష్టి, సస్యసమృద్ధి కలుగును. గోవులు అధికముగా క్షీరముల నిచ్చును.

7.7 అర్ఘ్యాధిపతి ఫలము : ఈ సం॥రములో కుజుడు అర్ఘ్యాధిపతి అగుట వలన గాలులలతో కూడిన స్వల్ప వృష్టి కురియును. కొన్నిచోట్ల అతివృష్టి, కొన్నిచోట్ల కొద్ది ధాన్యము, ప్రజారోగ్యము అధిక భయము లుండును. రాజులకు భయంకర యుద్ధములు జరుగును. వ్యవసాయము, వాణిజ్యము, గోవులకు హాని జరుగును. ఎర్రధాన్యములు వృద్ధిగా నుండును.

7.8 మేఘాధిపతి ఫలము : ఈ సం॥రములో మేఘాధిపతి కుజుడగుట వలన వాయువులధికమగును. ధరలు సరిగా నుండవు. కొద్దిపాటి వర్షముండును. ఎర్రని ధాన్యములు పండును.

7.9 రసాధిపతి ఫలము : ఈ సంవత్సరము రవి రసాధిపతి అగుటవలన నెయ్యి, నూనెలు, బెల్లము, తేనె మొదలగు రసజాతుల ధరలు లేనట్లుండును.

7.10 నీరసాధిపతి ఫలము : ఈ సం॥రమున నీరసాధిపతి శుక్రుడు యగుటచే కర్పూరము, అగరు, గంధము, బంగారము ముత్యములు, వస్త్రములు, వీటి ధరలు అభివృద్ధిగా నుండును.

7.11 పురోహితాదులు : పురోహితాదుల కధిపతులు శుభులైనచో శుభమును, పాపులైనచో అశుభఫలములను కలిగించెదరు.

దేశ వ్యవస్థచేత రాజాధిఫలముల నిర్ణయము

1. రాజునకు చెప్పిన ఫలములు పాంచాల, సౌరాష్ట్ర, విదర్భదేశముల వారికి వర్తించును. 2. మంత్రిఫలములు పౌండ్ర, కళింగదేశములకు, 3. సస్యాధిపతిఫలములు ఘూర్జర, యవన దేశాలవారికి 4. రసాధిపతికి చెప్పిన ఫలితములు కొంకణ,మాళవదేశములకు5. నీరసాధిపతి ఫల ములు మగధదేశమునకు 6. సేనాధిపతిఫలములు వంగ, పులిందదేశములకు 7.ధాన్యాధిపతి ఫలములు కోసల, కుంతల దేశాలకు 8. అర్ఘాధిపతి మేఘాధిపతుల ఫలములు సమస్త దేశముల వారికి వర్తించునని ప్రాచీనుల నిర్ణయము. ఆంధ్రదేశమందు ఆర్ద్రా ప్రవేశకాల ఫలములు చెప్పవలెనని దైవజ్ఞ సంప్రదాయము కలదు.

2. మేఘాధి ఫలములు : ఈ సం॥రములో 'ద్రోణ' నామక మేఘము వచ్చుటచేత నిరంత వర్షము కురియును. తూర్పు దిక్కునందు మేఘోత్పత్తి అగును.

చతుర్మేఘ పక్షమందు 'ద్రోణ' నామక మేఘమందు మేఘము ఎర్రగా నుండి మధ్య దేశమందు మహావృష్టి కురిసి సస్యములు బాగుగా ఫలించును. 'ఉద్వహ'నామక వాయువు వీచుటచే సువృష్టి కలుగును. 'విద్యుత్' నామక మెరుపుచే మధ్యమ వృష్టి కురియును. 'అబ్ద' నామక ఉరుముచే సుభిక్షము, 'ఘృత' సముద్రమగుట వలన ఇంద్రధనుస్సులతో సుభిక్షమగును. 'విరాటుడను' ఆదిశేషువు భూమిని వహించుట వలన భూమి నిశ్చలముగా నుండి సుభిక్షమగును. వర్షాధిపతి 'శుక్రుడు' అగుటవలన జల, స్థల ధాన్యములు బాగుగా పండును. 'యముడు' పశుపాలకుడగుటచే గోవులు అల్ప క్షీరములిచ్చును. నిత్యము పశుపీడ సంభవించును. ఆఢకద్వయ పరమిత వర్ష ప్రమాణముచే మధ్యమ వర్షము కురియును. ఆఢకము బ్రాహ్మణ హస్తమందుట వలన సస్యనాశనము, దుర్భిక్షము కల్గును.

3. ఆర్ద్రా ప్రవేశ కాల ఫలములు : రవి అధిక ఆషాఢ శుద్ధ షష్ఠీ మంగళవారము (19-6-2018)వ తేదీ ఉ.గం. 8-09 ని॥లకు ఆర్ద్రా నక్షత్రమందు ప్రవేశమగుటచే కలుగు ఫలములు. షష్ఠి నందు ప్రవేశమగుటచే ధాన్యవృద్ధి, మంగళవారమగుటచే వర్షనాశనము, పూర్వఫల్గుణీ నక్షత్రమగుటచే శుభములు 'సిద్ధి' యోగమగుటచే కార్య సఫలత, 'తైతుల' కర్ణమగుటచే నిత్య శుభములు కలుగును. 'కర్కాటక' లగ్న మగుటచే సుభిక్షము కలుగును. పగటి భాగమగుటచే పంటలు నశించును. పగటి కాలమునందు రవి ఆర్ద్రా ప్రవేశమగుటచే ప్రపంచమునకు ఆపదలు, సస్యనాశనము, స్వల్పవృష్టి కలుగును. షణ్మండల పక్షమందు తృతీయ మండలమందు ప్రవేశమగుటచే వృష్టి నాశనము కలుగును.

గ్రహచార ఫలములు

1. రవిచార ఫలములు : రవి మేషరాశిలో బుధవారమందు ప్రవేశించుట చేత సౌభాగ్యము, పగటియందు సూర్యోదయము అనంతరమందు ప్రవేశముచే ధరలు పడిపోవుట, కలహములు, ధనిష్ఠా నక్షత్రమందగుటచే శుభములు కలుగును.

2. చంద్రచార ఫలము : జ్యేష్ఠ శు.పాడ్యమి బుధవారమగుటచే దుర్భిక్షము, ఆషాఢశు.పంచమి మంగళవారమగుటచే యుద్ధము, ఆషాఢ కృష్ణపక్షమందు రోహిణీ నక్షత్రము దశమియందు వచ్చుటచే సర్వ సస్యములు సమృద్ధిగా పండును. ఆషాఢశుక్ల పక్షమందు స్వాతీ నక్షత్రము నవమి యందు వచ్చుటచే అంతటా మహావాయువులు వీచును. బీజవాపనము (విత్తనములునాటుట) చేయరాదు.

3.పక్షవృద్ధి క్షయ ఫలములు : ఈ సం॥రములో శుక్లపక్షమందు భాద్రపద కార్తిక, పౌష మాసములు వృద్ధినీ చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, నిజఆషాఢ, ఫాల్గునమాసములు క్షయమునూ పొందినవి. కృష్ణ పక్షమందు చైత్ర, వైశాఖ, ఫాల్గున మాసములు వృద్ధినీ, శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తిక మార్గశిర, పౌష మాసములు క్షయమును పొందినవి. జ్యేష్ఠ కృష్ణపక్ష, అధికఆషాఢ మాస, నిజఆషాఢ కృష్ణపక్ష, శ్రావణ, ఆశ్వయుజ, మార్గశీర్ష, శుక్లపక్షములూ, మాఘమాసము సమదినములు కలిగి ఉన్నవి. వీటిఫలము శుక్లపక్షము పొందినప్పుడు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు వృద్ధి, కృష్ణపక్షము పొందినప్పుడు పైవారిని హాని, యితరులకు వృద్ధికల్గును. సమమాసముల యందు సమ ఫలముండును.

4. కుజచార ఫలములు : ఈ సంవత్సరారంభము నుండి కుజుడు ధనుస్సులో సంచరిస్తూ 18-6-2018న మకరరాశిలో వక్రారంభమయి 4-9-2018న వక్రత్యాగమగును. 26-4-2018న మకరరాశిలోనికి, 31-10-2018న కుంభరాశిలోనికి 18-12-2018న మీనరాశిలోనికి 1-2-2019న మేషరాశిలోనికి 17-3-2019న వృషభరాశిలోనికి ప్రవేశించి, సంవత్సరాంతమునకు వృషభరాశిలో నుండి ఇంచుమించుగా 6 రాశులు సంచరించును. కుజుడు మకర రాశిలో వక్రించుట శుభ ఫలముల నిచ్చును.

5. బుధచార ఫలము : ఈ సంవత్సరమున బుధుడు చైత్ర మాసమున అస్తమించి, ఉదయించును. జ్యేష్ఠమాసమున అస్తమించి అధక ఆషాఢ మాసమున ఉదయించును. నిజ ఆషాఢమున అస్తమించి, శ్రావణమాసమున ఉదయించును. శ్రావణ

మాసమున అస్తమించి ఆశ్వయుజ మాసమున ఉదయించును. కార్తికమున అస్తమించి, ఉదయించును. పౌషమాసమున అస్తమించి, మాఘమాసమున ఉదయించును. ఫాల్గున మాసమున అస్తమించి, ఉదయించును. అస్తమించిన మాసముల యందు ప్రజలకు క్షేమారోగ్యములు, సుఖసంతోషములు కలుగును.వుదయించిన మాసముల యందు ప్రజాపీడలు, అనారోగ్య ఈతి బాధలు గోచరించును.

6. గురుచార ఫలములు : గురుడు సంవత్సరారంభములో తులా రాశిలో విశాఖనక్షత్రములో వక్రములో నుండి 10-7-2018న వక్రత్యాగమగును. 25-9-2018న వృశ్చికరాశిలోనికి ప్రవేశించును. 12-11-2018న కార్తిక మాసమున పశ్చిమంలో అస్తమించి 10-12-2018న మార్గశిరమాసమున ఉదయించును. 21-2- 2019న ధనూరాశిలోకి ప్రవేశించి, సంవత్స రాంతమయ్యెను. గురుడు తులారాశిలో సంచరించు సమయంలో తులకు చెప్పబడిన సమస్త వస్తువులు దుర్లభముగా నుండును. సువృష్టి కురియును. సంపూర్ణముగా పంటలు పండును. వృశ్చిక ములో గురుడు సంచరించుకాలంలో మదించినరాజులు యుద్ధ ములోనశింతురు. అల్పవృష్టి, భయంకర యుద్ధములు జరుగును. వర్షములు, పంటలు పరిపూర్ణముగా నుండును. ధనుస్సులో సంచరించుకాలమున ప్రజలురోగముల నుండి విముక్తులగుదురు ఫలపుష్పములతోను, చెరుకు పంటలతోను, వర్షములతోనుభూమి అంతయు ఆనందము కలిగించునదిగా నుండును.

7. శుక్రచార ఫలములు : ఈ సంవత్సరములో శుక్రుడు ఆశ్వయుజ శు. ఏకాదశీ శనివారం (20-10-2018) నాడు అస్తమించి ఆశ్వయుజ బ. అష్టమీ గురువారం (1-11-2018) నాడు ఉదయించును. శుక్రచారము వలన శుభకరముగా నుండును. ధనము సమృద్ధిగానుండును. గోవులధిక క్షీరముల నిచ్చును. ధాన్యముతో భూమి సంపూర్ణముగా నుండును. అధిక వర్షములు కురియును. సస్యము, సంపదలు అభివృద్ధిలో నుండును. బ్రాహ్మణులకు అనిష్ట ఫలములు కలుగును. క్రూరులకు కీడుకలుగును.అప్పుడప్పుడు భయానకవాతావరణములుండును.

8. శనిచార ఫలములు :ఈ సంవత్సరములో 17-4-2018న పూ.షాఢ నక్షత్రము ధనూరాశిలో వక్రారంభమయి 7-9-2018న వక్రత్యాగమగును. ఈ సంవత్సరమంతయూ పూర్వాషాఢ నక్షత్రములో సంచరిస్తూ సంవత్సరాంతమున ఉ. షాఢ నక్షత్రములో సంచరించును. శని రెండు నక్షత్రముల సంచారమువలన సస్యములు, ధరలు, వర్షములు మధ్యమముగా నుండును. అంగ,వంగ,కోసల,గిరివ్రజ,మగధ,పాండు,మిథిల తామ్ర లిప్త నగర జనులు బాధింపబడుదురు. ఉత్తరాషాఢ యందు సంచారము వలన సర్వధరల నాశము, అనావృష్టి, యుద్ధ భయము, అంగ, యవన, పారియాత్ర, దశార్ణ దేశీయులకు, శబలురకు కీడు కల్గును. భోజులకు హాని కల్గును. భూమండల మంతయూ భీతి, చోరులతోను, అగ్నివలన, అనావృష్టి, రోగముల వలన పీడింపబడును. ధనూరాశిలో సంచారము వలన రాజులకు యుద్ధభయము కల్గును.

9. రాహుకేతు చార ఫలములు: ఈ సంవత్సరములో రాహువు ఆశ్లేష, పుష్య నక్షత్రముల యందు, కేతువు శ్రవణం, ఉ.షాఢ నక్షత్రములయందు అనగా రాహు కర్కాటక కేతువు మకర రాశులయందు సంచరించును. పై తెలిసిన నక్షత్రముల వారికి మనోవిచారములు, అనారోగ్యములు, ధనక్లేశములు సూచించును.

మకరసంక్రాంతి పురుష లక్షణము : ఈ సంవత్సరములో పుష్య శు.పంచమీ శుక్రవారం అనగా 11-01-2019న ఘ 38-8 వి.ఘ (రాగం.9-54)లకు రవి మకరరాశిలోనికి ప్రవేశ మగును.



శుక్రవారమందు ప్రవేశమగుటచే "మిశ్ర" నామధేయము, పశువులను నశింప జేయును. శంఖోదకముచే స్నానము చేయును, కావున ఆరోగ్యము. సంక్రాంతి పురుషుడు విచిత్ర వస్త్రము ధరించును గాన శుభకరముగా నుండును. కస్తూరీ గంధము(లేపనము) ధరించును గాన యుద్ధ భయము కలుగును. మినుగులు అక్షతలు ధరించుటచే హాని కలుగును. జాజీ పుష్పము ధరించును గాన కీర్తికలుగును. వెండి ఆభరణము ధరించునుగాన రజత (వెండి) నాశము కల్గును. రాగిపాత్ర ధరించుట వలన రాగి లోహము నాశనమగును. రోగముకల్గును. భక్ష్యము ఆహారముగా కలిగి వుండుట వలన దుర్భిక్షము. మామిడి పండు ఫలము భక్షణవలన సుఖము కలుగును. పందిని వాహనముగా కలిగి ఉండుట వలన దున్నలకు కీడు కలుగును. పీతవర్ణ ఛత్రము ధరించుటచే పీతవస్తు నాశము కలుగును. ఖడ్గము (కత్తి) ఆయుధముగా ధారణ వలన యుద్ధములు వచ్చును. తెల్లని పద్మము ధరించుటవలన రాజులకు శుభమగును. ఉత్తరదిక్కునకు పయనము గాన ప్రజలకు హానిజరుగును. సిగ్గుచేష్టగాన ప్రజలకు సుఖము, ఊర్ధ్వదృష్టి స్థితిచే రాజులకు యుద్ధములు కలుగును. షష్ఠీతిథి వలన భయము కలుగును. శుక్రవారమగుటచే అధికధరలు, పూర్వాభాద్ర నక్షత్రమందు ప్రవేశమగుటచే ఉగ్రములు, రాత్రికాలమునందు ప్రవేశించుటచే రాక్షసులకు హాని కలుగును. సింహ లగ్నమగుటచే గొప్పయుద్ధములు వచ్చును. ఇరువదవ ముహూర్తమున ప్రవేశించుటచే యుద్ధములు కలుగును. మకర సంక్రాంతి పుణ్యకాల మందు పవిత్ర నదీస్నానము చేసి దాన, శ్రాద్ధాదులను జరుపుకొనవలెను. శక్త్యానుసారము కందమూల ఫలాదులు, చర్మ వస్త్ర, ధాన్య, ఆభరణములు గోవులు మొ॥నవి దానమీయవలెను.

1) కూర్మచక్ర వశముచే కలుగు ఫలములు : శని ఈ సం॥రములో పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్రముల యందు సంచరించుటచేత పారావతము, బర్బర, అవంతీ, పూర్వమాలము, సైంధవము, సురాష్ట్రము, త్రిగర్త మొ॥లగు దేశములకు, ఘూర్జర దేశము, మరుద్దేశము, సరస్వతీ నదీతీరము, జలంధర, వరాహ దేశములు, వాలుకా, దధి ప్రాంతములు, వాయవ్య కోణము నాశ్రయించిన పర్వత శిఖరములకు హాని కల్గును.

2) పూర్వసస్య వృద్ధి క్షయ నిర్ణయము : ఈ సం॥రము మంత్రి బుధుడగుట వలన పూర్వసస్య (తొలిపంట) వృద్ధిగా నుండును.

శ్రీ విలంబ నామ సం॥లో వాతావరణము-వర్షయోగములు - 2018-2019

1. చైత్రమాసము :- (ఉగాది నుండి) మార్చి 18 నుండి 31 వరకు సాధారణ ఎండలు, ఉదయ కాలము నందు చల్లగానుం డుట, రాత్రులయందు ఉష్ణోగ్రతలు పెరుగుట జరుగును. ఏప్రియల్ 1 నుండి క్రమేపి ఎండలు పెరుగుట, చల్లదనము తగ్గి ఉష్ణోగ్రతలు ఏప్రియల్ 12 వరకు క్రమేపి పెరుగును. ఏప్రిల్ 12 వరకు ఎండలు పెరుగుటకాని చల్లదనముఉండు టకుఆస్కారములేదు. ఈరీతినచైత్రమాసముచివరవరకువుండును.

2. వైశాఖమాసము :- ఏప్రియల్ 16 నుండి క్రమముగా ఎండలు పెరుగుట ఉదయము నుండి వాతావరణము వేడిగా ఉండుట, రాత్రుల యందు కొంత చల్లదనము ఉండును. ఈ క్రమమున ఏప్రియల్ 30 వరకు గోచ రించుచున్నది. ఏప్రియల్ 17నుండి జలప్రదేశముల యందు, కొండ ప్రాంతముల యందు అగ్ని పీడలు వుండును. ఈ విధముగా మే11 వరకు గోచరించు చున్నది. మాసాంతము వరకు ఉష్ణోగ్రతలు పెరుగును.

3. జ్యేష్ఠమాసము :- 16 మే నుండి 31 వరకు శుక్ర, రవి, బుధుల గ్రహస్థితిచేత ఎండలు బాగుగా పెరుగుట, వాతావరణ ములో తేమశాతము తగ్గుట సాయంత్రముల యందు ఉత్తరపు వాయువ్యదిక్కు నుండి గాలులువీచును. జూన్1నుండి వాతా వరణములో కొద్దిపాటి చల్లదనము ఉన్నప్పటికి జూన్ 14వరకు చెప్పుకోతగ్గ మార్పులు ఏమియు గోచరించుట లేదు. సాయంత్ర ముల యందు గురు,శనుల త్రిలాభస్థితుల వలన క్యుములో నింబస్‌వాతావరణము ఏర్పడు స్థితి ఎక్కువగా హైదరాబాదుకు గోచరించుచున్నది. హఠాత్తుగా వర్షములు కురియును.

4. అధిక ఆషాఢమాసము :- జూన్ 14 నుండి గోచార రీత్యా బుధ, శుక్రులు రవి యొక్క స్థితి వలన మేఘములు ఏర్పడుట, వర్షము కురియుచున్నట్లు గంభీరముదాల్చుట లాంటి పరిస్థితి ఏర్పడి వర్షము కురవకుండా వుండును. జూన్ 24 నుండి జూలై 2 వరకు వర్ష వాతావరణము ఏర్పడి అక్కడక్కడ వర్షము కురియును. జూలై 2 నుండి 13 వరకు వర్షములు రాష్ట్రమం తటా కురియుటకు ఆస్కారం కలదు.

5. నిజ ఆషాఢం :- జూలై 13 నుండి రెండు రోజులు తెరిపి తోటికూడి మరల జూలై 23 వరకు వర్షాలు కురియును. 24 నుండి 26 వరకు తెరిపి యిచ్చును. మరల 27 నుండి ఆగస్టు 3 వరకు వర్షములు వుండును. అక్కడి నుండి 11వతేది వరకు వర్షాభావం కలుగును.

6. శ్రావణమాసము :- ఆగస్టు 12 నుండి శ్రావణమాస మంతయు మేఘాడంబరములు పగటిపూట ఉక్కపోత, వాతా వరణం చికాకు కలిగించునట్లుగా నుండుట వుండును. యించుమించు శ్రావణమాసం అంతయూ అనగా సెప్టెంబరు 1 వరకు వర్షములు తక్కువగా నుండునట్లు తోచుచున్నది.

7. భాద్రపదమాసము:- సెప్టెంబరు 10 నుండి 23 వరకు వర్ష ములు కురియునట్లు వాతావరణం వుండును. కాని వర్షములు కురియు పరిస్థితి కనబడుటలేదు. మేఘాడంబరములు ఉక్క పోత,గుబులు వుండును. 24 నుండి భాద్రపదమాసం అంతం వరకు వర్షములు వుండును. కాని చికాకు కలిగించునట్లు వాతావరణం వుండును.

8. ఆశ్వీయుజమాసము :- అక్టోబరు 9 నుండి వాతావర ణం చల్లబడుట, పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమేపి తగ్గుట జరుగును. ఉదయంపూట చల్లగా నుండుట జరుగును. 17 నుండి 24 వరకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరుగుట జరుగును. కాని చల్లదనంవుండును. 24 నుండి నవంబరు 8 వరకు సాధారణవాతావరణం కలిగి ఉష్ణోగ్రతలందు ఒకరోజుకి మరివొక రోజుకి తేడాలతో కలిగినట్లు వుండును.

9. కార్తికమాసము:- నవంబరు 8 నుండి 21 వరకు వాతావర ణంలో చల్లదనం పెరుగుట, ఉదయం నుండి క్రమేపి ఉష్ణోగ్రత పెరిగి మరల చల్లబడుట జరుగును. 22 నుండి డిశెంబరు 7 వరకు అప్పుడప్పుడు ఉష్ణోగ్రతలు కొంచెం ఎక్కువగా నున్ననూ మొత్తంమీద చల్లగానే వాతా వరణం వుండును. మంచు మాత్రం వుండదు.

10. మార్గశీర్షమాసము :- డిశెంబరు 8 నుండి 12 వరకు వాతావరణంలో గతంలోవలె నుండును. 13 నుండి 17 వరకు వాతావరణం చల్లగా నుండును. చలి పెరుగును. 18 నుండి మార్గశిర మాసాంతము వరకు చలిపెరుగుట, ఉష్ణోగ్రతలు బాగుగ తగ్గుట, రాత్రులయందు చలి బాగుగా నుండుట, తెల్లవారు జామున మంచు కురియుట జరుగును.

11. పుష్యమాసము :- జనవరి 6 నుండి -14 వరకు కొద్దిచలి తగ్గిననూ, సాధారణ చలి వుండును. తెల్లవారు జామున మంచు కురియుట జరుగును. జనవరి 31 వరకు క్రమేపి దినదినం చలి తగ్గుట, ఉష్ణోగ్రతలలలో మార్పులు ఏర్పడును. ఫిబ్రవరి 1 నుండి 5 వరకు పగటి పూట చలి తగ్గుట జరుగును.

12. మాఘమాసము :- ఫిబ్రవరి 6 నుండి మాఘమాసం అంతయూ పగటి ఉష్ణోగ్రతలు క్రమేపి పెరుగుట జరుగును. చల్లదనం హఠాత్తుగా తగ్గినట్లుగా వుండును. ఉక్కపోతలు మొదలగును.

13. ఫాల్గుణమాసము :- మార్చి 7 నుండి ఫాల్గుణ మాసాంతము వరకు వాతావరణములో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పెరుగుట, రాత్రులందు కొంచెం చల్లదనం వుండుట జరుగును. పగటిపూట గాలిలో తేమ శాతం క్రమేపి తగ్గి ఉక్కపోత మొద లగును.

-// సమాప్తం //-

అనుబంధం

శ్రీ మహాగణాధిపతయే నమః

ఉపయుక్తాంశములు

1. వ్యవసాయదారులకు

1.1 పశువులనుకట్టుటకు : ఆది,సోమ,గురు,శుక్రవారములు, కృత్తి,మృగ, ఆర్ద్ర,మూల,పూర్వాషాఢ,పూర్వాభాద్ర,రేవతి నక్షత్రము లందు పశుశాలలో పశువులనుకట్టుట మంచిది. అష్టమి,చతుర్దశి, అమావాస్య, రోహిణి,ఉత్తర,చిత్త,ఉత్తరాషాఢ,శ్రవణం నక్షత్రములు పనికిరావు. తక్కిన తిథి వారాదులు మధ్యమములు.

1.2 భూమిలో ప్రవేశించుటకు : కుజ,బుధ,గురు,శుక్రవారములు, అశ్విని,రోహిణి,మఘ,ఉత్తర, హస్త,చిత్ర, స్వాతి,అనూ, మూల,ఉషా, ధని, ఉభా, రేవతులు,అమావాస్య,పాడ్యమి,చవితి,నవమి,చతుర్దశి తిధులుగాక తక్కిన తిథులు, వ్యతీపాతము, వ్యాఘాత, వైధృతి అనెడి యోగములు కాక మిగిలిన యోగములు, భద్రకరణమును విడిచి మిగిలిన కరణములు వ్యవసాయారంభమునకు, భూమిలో ప్రవేశించుటకు శ్రేష్ఠములు.

1.3 విత్తనములు జల్లుటకు : తదియ, పంచమి, ఏకాదశి, త్రయోదశి పూర్ణిమలు శ్రేష్ఠములు. పాడ్యమి, షష్ఠి, సప్తమి, దశమి తిథులు మధ్యమము, మిగిలిన తిథులు పనికిరావు. రోహిణి,పుష్య,ఉత్తర,హస్త, స్వాతి, అనూ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి 9నక్షత్రములు శ్రేష్ఠములు. భరణి, కృత్తిక, ఆశ్రేష, పుబ్బ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర 7 నక్షత్రములు పనికిరావు. మిగిలిన 11 నక్షత్రములు మధ్యమముగా గ్రహింపవచ్చును.

1.4 దుంపతోటలు వేయుటకు :భరణి,కృత్తిక,ఆశ్రేష,మఘ,పుబ్బ, విశాఖ, మూల,పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రములందు, మంగళ, గురు,శని వారములందు కంద,పెండలం,దుంపలు,పసుపు మొదలగు దుంపతోటలను వేయుటకు మంచిది.

1.5 సెనగలు,గోధుమ,కంది, మొ॥ విత్తనములు జల్లుటకు : రోహిణి, మృగ,పున,ఉత్తర,స్వాతి,అనూ,మూల,ఉ॥షాఢ,శ్రవణ,ధని,ఉ॥భాద్ర,రేవతి 12 నక్షత్రములు బుధ,గురు,శుక్రవారములు మంచివి, మరియు పుష్య,మఖ,ఉత్తర,విశాఖ,అనూ,మూల,ఉషా,శ్రవణ,ఉభా, రేవతి యీ నక్షత్రములందు సమస్త విత్తనములు జల్లుటకు మంచిది.

1.6 అరటి, మామిడి వేయుటకు : అశ్వి, మఘ,పుష్య,ఉత్తర,అనూ, ఉభా,రేవతి నక్షత్రములందు, 3,5,8,10,13,15 తిథులందు బుధ, గురు,శుక్రవారములందు వేయుటకు మంచిది.

1.7 కొబ్బరిచెట్లునాటుటకు : అశ్వి,మృగ,పుష్య,హస్త,అనూ,మూల,ఈ 6నక్షత్రములందు కొబ్బరి,ఉసిరి,పోక మొ॥గు చెట్లనునాటుట మంచిది.

8. పొగతోట : అశ్వి,భర,మృగ,ఆర్ద్ర,పుష్య,స్వాతి నక్షత్రములందు ఆది,మంగళ,గురువారములందు పొగతోట వేయుటకు మంచిది.

1.9 ఉల్లితోట : అశ్వి,మృగ,పున,పుష్య,హస్త,అనూ,జ్యేష్ఠ,మూల, శ్రవ,శతభిష,ఉభా,రేవతి నక్షత్రములందు. ఆది,సోమ,గురు వారములందు 5,10,15 తిథులందు సింహ,వృశ్చిక,ధనుః,మకర, కుంభ,మీనలగ్నములందు ఉల్లితోట పాతుటకు మంచిది.

1.10 కొత్తధాన్యం తెచ్చుటకు : మృగ,పుష్య,హస్త,చిత్ర,అనూ,రేవ నక్షత్రములందు సోమ,గురు,శుక్రవారములందు పొలము నుండి క్రొత్తధాన్యము ఇంటికి తెచ్చుటకు మంచిది.

1.11 భూమి దున్నుటకు : రోహి, పునర్వసు, పుష్యమి,ఉత్తర, హస్త, అనూరాధ, మూల, ఉ.షాఢ, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములు, సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

2. సర్వకర్మలయందు సాధారణముగా పాటించవలసిన నియమములు

2.1 శుభకార్యములు చేయకూడని కాలములు :

జన్మమాసము, జన్మతిథి, వ్యతీపాతయోగము, భద్రకరణము. వైధృతియోగము, అమావాస్య, మాతాపితరుల మరణదినము, శ్రాద్ధదినములు, క్షయతిథి (ఒకదినములో 60 ఘడియలలో మూడు తిథులు కలిసినప్పుడు ఆ దినమందు మధ్యతిథికి (క్షయతిథికి) క్షయతిథి అనిపేరు), వృద్ధితిథి (ఒక తిథి మూడుదినములతో సంబంధం కలిగి యున్నప్పుడాతిథికి వృద్ధితిథి అనిపేరు), అధికమాస, క్షయమాసములు, కులిక ముహూర్తము అర్ధయామము, వ్యతీపాత, వైధృతీయను మహాపాత దినములు వీనిని తిథులలో వ్రాయబడు వ్య॥ప్ర., వై.ప్ర., అను సంకేతములను బట్టి గుర్తించవలెను. విష్కంభ, వజ్రయోగముల యొక్క మొదటి 8ఘ॥లు, పరిఘయోగము యొక్క మొదటి 3ఘ॥లు (పరిఘయోగము యొక్క మొదటి 30 ఘ॥(మొదటిసగము), శూల యోగము యొక్క మొదటి 5 ఘ॥లు, గండ,అతిగండ యోగం మొదటి 6 ఘడియలు, వ్యాఘాత యోగములో మొదటి 9 ఘ॥లు ఇవి సర్వశుభ కార్యములందు సాధారణంగా విడువతగినవి. (కృత్య విశేషమునుబట్టి వీనియందుకొన్ని అంగీకరించ వచ్చును.)

2.2 జన్మనక్షత్రమందు చేయదగు కృత్యములు :

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, నవాన్నభుక్తి, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసములను చేయవచ్చును.

2.3 జన్మనక్షత్రమందు చేయకూడని కృత్యములు :

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాదానము, శ్రాద్ధము, క్షౌరము, ఔషధసేవప్రారంభము, ప్రయాణము, పురుషులకు వివాహము, జన్మ నక్షత్రములో చేయతగదు. స్త్రీలకు వివాహము జన్మనక్షత్రములో చేయవచ్చును, మంచిది.

3. గురు,శుక్ర మూఢములందు, అధిక-క్షయ మాసములందు చేయకూడని కృత్యములు:

వాపి(దిగుడుబావి), కూప(నుయ్యి), తటాక (చెరువు) ఆరామము (తోట)ల యొక్క నూతన ప్రారంభము, నూతన గృహప్రవేశం, నూతన గృహారంభం, నూతనవ్రతారంభములు, మహాదానములు, సోమ యాగము, అష్టకాశ్రాద్ధము, గోదానవ్రతం, అగ్రయణం,జలశాలారంభము, ప్రథమమందారంభించు ఉపాకర్మ, వేదవ్రతములు, మహానామ్ని వ్రతం, ఉపనిషద్వ్రతం (మహావ్రతము), నీలోద్వాహం, కామ్య వృషోత్సర్జనం, అతిపన్న శిశుసంస్కారములు (విహితకాలమందు చేయ

బడని జాతకర్మ నామకరణాదులు), మంత్రదీక్ష, చౌలము, ప్రథమంగా చేయబడు దేవదర్శనము, తీర్థదర్శనము, అగ్నిహోత్రారంభము, చాతుర్మాస్య వ్రతారంభము సమావర్తనము తప్తమాషాది పరీక్ష, ఉపనయనం, వివాహం,సన్యాసస్వీకారం దేవతాప్రతిష్ఠ, రాజసేవారంభము ఈకృత్యములను గురు,శుక్రుల బాల్య-వార్థక్యావస్థలందు, అస్తమయములందు అధికక్షయమాసములందు ఆరంభింప తగదు.

3.1 గురు-శుక్ర మూఢములందు చేయదగు పనులు :

గర్భాదానము, పుంసవనము, సీమంతం, జాతకర్మ నామకరణం, నిష్క్రమణము, అన్నప్రాశనము, గతంలో ప్రారంభింపబడిన వాపీకూప తటాకారామ గృహాదులయొక్క కార్యములు, జీర్ణ గృహప్రవేశము, అన్య నిర్మిత గృహప్రవేశము (అద్దెయిల్లు),(పంచభూతములు మరియు ప్రభువు మొ॥లగు వారిచే భ్రష్టము కాబడి తిరిగి నూతనంగా చేయబడిన గృహమును ప్రవేశించుట, యాత్రా నివృత్తి తరువాత గృహప్రవేశము అనగా రెండవపర్యాయము గృహమునుప్రవేశించుట చేయవచ్చును). మరియు సూర్యచంద్ర గ్రహణములు, అర్థోదయము, కపిలాషష్ఠి, సూర్యసంక్రాంతి, వీని నిమిత్తముగా చేయబోవు అపూర్వ తీర్థయాత్రలు, గయాశ్రాద్ధ నిమిత్తముగాని గోదావరి తీర్థయాత్ర చేయుటకు గురు శుక్ర మూఢములు పాటించనవసరం లేదు.

3.2 గురు శుక్రులకు బాల్య-వార్థక్యావస్థల నిర్ణయము :

గురుడు ఎల్లప్పుడు తూర్పుదిక్కున ఉదయించును. పశ్చిమమున అస్తమించును. గురుని ఉదయ దినము నుండి తర్వాత 5 దినములు బాల్యావస్థ, గురుని అస్తమయ దినమునకు పూర్వము 5 దినముల నుండి వార్థక్యావస్థ వచ్చును.

శుక్రుడు ఒకప్పుడు తూర్పున ఉదయించును. పశ్చిమాన అస్తమించును. ఒకప్పుడు తూర్పున అస్తమించును. పశ్చిమమున ఉదయించును. తూర్పున ఉదయించినప్పుడు ఉదయము నుండి 5 దినములు బాల్యావస్థ, పశ్చిమమున ఉదయించినప్పుడు ఉదయము నుండి 7దినములు బాల్యావస్థ తూర్పున అస్తమించినప్పుడు అస్తమయ దినమునకు 7 దినములు పూర్వమునుండి వార్థక్యావస్థ వచ్చును.

ఉదయానంతరం బాల్యావస్థ అస్తమించుటకు పూర్వం వార్థక్యావస్థయని భావము. వీరల అస్తమయము నందువలె బాల్యావార్థక్యావస్థల యందు కూడా వివాహాది శుభకర్మల నాచరించరాదు. వివాహ విషయములో అతి ముఖ్యముగా విడువవలయును. ఇచ్చట వింధ్య పర్వత దక్షిణ దేశవాసుల విషయమై మతాంతరము కలదు.

"వింధ్యస్య దక్షిణదేశే వృద్ధబాల్యే సితేజ్యయోః

త్రిదినం వర్జయిత్వాతు తతః కుర్యాత్తుశోభన" మితి

గురు శుక్రుల బాల్యవార్థక్యావస్థలలో వింధ్య పర్వత దక్షిణ దేశస్థులు 3 దినములు మాత్రం పరిత్యజించి మిగిలిన దినములలో వివాహాది శుభకర్మలు చేయవచ్చునని కొందరి అభిప్రాయము.

4. జనన ప్రకరణము

4.1 జననమునకు దుష్ట నక్షత్రములు :

నక్షత్రములు	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం
అశ్విని	శిశుగండం	శుభం	శుభం	శుభం
భరణి	శుభం	శుభం	పితృమాతృగండం	శుభం
కృత్తిక	శుభం	శుభం	పితృమాతృగండం	శుభం
రోహిణి	మేనమామ గండం	మేనమామ గండం	మేనమామ గండం	మేనమామ గండం
ఆశ్రేష	శుభం	ధనహాని	మాతృగండం	పితృగండం
మఘ	శిశుగండం	శుభం	శుభం	శుభం
ఉత్తర	పితృమాతృగండం	శుభం	శుభం	శుభం
హస్త	శుభం	శుభం	పితృమాతృగండం	శుభం
చిత్త	పితృమాతృగండు	పితృమాతృగండు	శుభం	శుభం
విశాఖ	దోషము	దోషము	దోషము	దోషము
జ్యేష్ఠ	సౌఖ్యహాని	ధనహాని	పితృగండం	మాతృగండం
మూల	దోషము	దోషము	దోషము	శుభం
పూ.షాఢ	శుభం	శుభం	పితృమాతృగండం	శుభం
రేవతి	శుభం	శుభం	శుభం	శిశుగండం

పుష్య 2,3 పా॥లు,అమావాస్య,వ్యతీపాత,వైధృతి,రవిసంక్రమణ సూర్యచంద్రగ్రహణ సమయం, నక్షత్రగండాంత, తిథిగండాంత, జన్మ గండాంతములు, దినక్షయ,భద్ర,యమ గండం, దగ్ధయోగం, దారుణ మృత్యుయోగములు, దుష్టతిథి, దుష్టయోగములు, వర్జ్యఘడియలు, దుర్ముహూర్తములు వీనియందు జన్మించినచో వానికి విధించిన శాంతిని శాస్త్రోక్తముగా జరుపవలెను.

3.2 పిత్రాది నక్షత్రములలో జననమైతే :

తల్లిదండ్రుల జన్మనక్షత్రములలోను, సోదర సోదరీల జన్మనక్షత్రములలోను జననమైతే శాస్త్రోక్తముగా సంపూర్ణ శాంతి చేసుకొనవలయును. (ఏక నక్షత్ర జనన శాంతి)లింగభేదమున్నచో దోషములేదు.

3.3 ఆశ్రేష,మఘ,జ్యేష్ఠ,మూల నక్షత్రములందు 4వ పాదములో జన్మించుటచే దోషము లేకపోయినను పితృమాతృవర్గముల కరిష్టములు లేకపోయినను గోప్రసవశాంతిని మరియు నక్షత్రశాంతిని గూడ చేయవలయును.అశ్విని,పుష్య,చిత్ర,రేవతీ నక్షత్రములందు నక్షత్ర శాంతి లేకపోయినను గోప్రసవశాంతి చేయవలయును.

3.4. బహుళ చతుర్దశిని 6 భాగములు చేయగా 1వ భాగం శుభం, 2వభాగం తండ్రికరిష్టం, 3వ భాగం తల్లికరిష్టము, 4వ భాగము మేనమామ కరిష్టము, 5వ భాగము వంశమునకు దోషము, 6వ భాగము ధననాశనము, తన కుటుంబమునకు కీడు కలుగును. వీనిలో 2,3,6 భాగములందు జననమైనచో గోముఖప్రసవ పూర్వక చతుర్దశి శాంతిని చేయవలయును. 1,4,5,భాగములందు జనన మైనచో కేవలం చతుర్దశి జనన శాంతిని చేయవలయును.

3.5 సినివాలీ కుహూ జననశాంతి:

సినివాలీకుహూ సంజ్ఞక అమావాస్య యందు జననమైనచో కృష్ణ చతుర్దశి శాంతివలె శాంతి చేయవలయును.(కుహూ జనన మందు గోప్రసవమునుగూడ చేయవలయునని కొందరి మతం). అమావాస్య జననమునకు శాంతిచేయవలయును.

3.6. జ్యేష్ఠ,మూలాది నక్షత్రములందు జనన విషయము:

మూల ఒకటవపాదమందు తండ్రికి,2వపాదమందు తల్లికి, 3వ పాద మందు ధనమునకు హాని, 4వ పాదమందు దోషములేదు. జ్యేష్ఠా నక్షత్రము యొక్క చివర 1 ఘు॥, మూలయొక్క మొదటి 2 ఘు॥లు సంధికాలము. దీనికి 'అభుక్త' మూల అనిపేరు. కొందరు జ్యేష్ఠాంత మందు 2ఘు॥లు, మూలాదియందు 2 ఘు॥లు మొత్తం 4 ఘు॥లు సంధికాలమును 'అభుక్త' మూలమనుచున్నారు. ఇది విశేష దోషమగు టచే శాంతిని చేయవలయును.

3.7. జ్యేష్ఠానక్షత్ర ప్రమాణమును 10 భాగలుగచేసి అందు 1వ భాగమందు జననమైతే మాతామహికి, 2వభాగం మాతామహు నకు 3వ భా॥మేనమాకు 4వ భా॥ తల్లికి 5వభా॥ శిశువునకు, 6వ భాగం జ్ఞాతులకు, 7వ భా॥మాతృపితృ వర్గములకు, 8వ భా॥జ్యేష్ఠ సోదరు నకు, 9వ భా॥భార్య తండ్రికి 10వ భాగమందు సంపదహాని కలు గును. కనుక జ్యేష్ఠా నక్షత్రమందు ఏ భాగమందు జననమైనా శాంతి చేయవలయును.

3.8. చిత్రాది నక్షత్రములలో జననమైనప్పుడు చిత్రా 1,2పా॥ లందు జననమైతే గోప్రసవశాంతినిచేసి నక్షత్రాధిపతి ప్రతిమకు పూజచేయవలయును. పుష్య 3,4 పాదములందు జననమైతే గోప్రసవ శాంతిని, నక్షత్రాధిపతి ప్రతిమకు పూజ, గోదానము చేయవలయును. ఉత్తరా ప్రథమపాద జననమైతే నక్షత్రాధిపతిపూజను తిలపాత్ర దానమును, పూ.షాఢ 3వ పాదమందు జననమైతే నక్షత్రాధిపతికి పూజను, స్వర్ణదానమును చేయవలయును. మఘప్రథమపాద జననమైతే మూల నక్షత్రమునకు చేసినట్లు శాంతిని చేయవలయును. మఘ నక్షత్రములో మొదటి 2 ఘు॥లలో జననమైతే నక్షత్రగండాంత శాంతిని చేయ వలయును. రేవతి యొక్క చివరి 2 ఘు॥లలోను అశ్విని మొదటి 2 ఘు॥లలోను జననమైతే నక్షత్ర గండాంత శాంతిని గోప్రసవ శాంతిని గ్రహారాధనమును చేయవలయును. రేవతి, అశ్వినుల ఇతర ఘు॥లందు, మఘ 2,3,4 పా॥లకు శాంతి అవసరం లేదు. విశాఖ 4వ పాదమందు జననమైతే నవగ్రహ మఖము (యజ్ఞము)ను చేయవలయును.

3.9. వ్యతీపాత వైధృతి రవి సంక్రమణ కాలమందు జనన మైనచో గోముఖప్రసవమును నవగ్రహ జపమును చేయవలయును.

3.10. గ్రహణ సమయమందు జననమైనచో గోముఖ ప్రసవ శాంతిని చేయవలయును.గ్రహమఖమువికల్పము మరియు సూర్య గ్రహణమైతే నక్షత్రదేవత సూర్యరాహువుల ప్రతిమలను పూజింప వలెను. చంద్ర గ్రహణమందునక్షత్రదేవత చంద్రరాహువుల ప్రతిమ లను పూజించ వలయును. దీనికి కలశ స్థాపనాదిక మవసరములేదు.

3.11. తిథి గండాంతము, దినక్షయవృద్ధులు భద్ర యమఘంట దగ్ధ యోగ, మృత్యు దోషములు కలిస్తే నవగ్రహ మఖము, అశ్వత్థ ప్రదక్షణాది శాంతి మొత్తము చేయవలయును.

3.12. విష ఘు॥లందు జననమైతే నవగ్రహమఖము, రుద్ర యమ అగ్ని మృత్యు దేవతారాధనలు చేసి ప్రతి దేవతలకు 108 హోమములు చేయవలయును.

3.13. యమల జనన (కవల పిల్లలు) మైతే గ్రహముఖముతో బాటు కాత్యాయనోక్త శాంతిని చేయవలెను.

3.14. త్రికప్రసవం (ముగ్గురు ఆడపిల్లల తరువాత మగపిల్ల వాడు కలిగినను, ముగ్గురు మగపిల్లల తరువాత ఆడపిల్ల కలిగినను) గో ప్రసవ శాంతిని చేయవలెను.

3.15. సదంత జననము : దంతములలో శిశువు పుట్టినచో దంత జనన శాంతిని చేయవలెను.

3.16. నాలవేష్ఠిత జననము : మెడలో పేగుతో పుట్టినచో నాళ వేష్ఠిత శాంతిని చేయవలయును.

4. గృహస్థులు పాటించ వలసిన నిత్యకృత్య శుభాశుభ విషయములు

4. రజస్వల విషయమై దుష్ట తిథి,వార నక్షత్రములు:

1. రెండు పక్షములందు 1,4,6,8,9,12,14 తిథులయందును, అమావాస్యయందును, ఆది,మంగళ,శనివారములయందు భరణి, కృత్తిక ఆరుద్ర,పునర్వసు,ఆశ్రేష,మఘ,పూ.ఫ, జ్యేష్ఠా,పూ.షా,పూ.భా యీ నక్షత్రములయందును ప్రథమ రజస్వల ఆయ్యేనేని శాస్త్రోక్తముగా శాంతిని చేసుకొనవలెను.

2. నూతన వస్త్రధారణ:

2,5,7,8,10,13 తిథులును బుధ,గురు,శుక్రవారములును అశ్విని, రోహి,మృగ,పున,పుష్య,ఉత్తరాత్రయము,హస్త,చిత్త,స్వాతి, విశాఖ, అనూరాధ, శ్రణము, ధనిష్ఠ, శతతార, రేవతియీ నక్షత్రములు నూతన వస్త్రధారణకు యోగ్యములు.

3. మంచము నేయుటకు, కొనుటకు, వాడుకొనుటకు:

ఆదివారము లాభము, సోమవారము సుఖం, మంగళవారం అగ్ని దగ్ధం, బుధవారం రోగం, గురువారం పుత్రలాభం, శుక్రవారం సౌఖ్యం, శనివారం మరణం.

4. ఇంటిమీద గ్రద్ధవాలుట:

గృహమధ్యమము, ఆగ్నేయం, దక్షిణం, వాయవ్యము, ఈశాన్యం దిక్కులందు ఇంటిమీద గ్రద్ద వాలినచో ఇంటిలో ఉండకూడదు. మూడు మాసములు ఇంటిని విడువవలెను. లేకుంటే గృహశాంతిని చేసుకొన వలెను. శాంతిచేసుకుంటే ఇల్లు విడువనక్కరలేదు.

5. తేనెపట్టు పట్టుట:

ఇంటిమధ్య యజమానునకు మరణం, తూర్పున ధనలాభం, ఆగ్నేయమున అగ్నిభయం, దక్షిణమున మరణం, నైఋతి ధాన్యనాశ నం, పడమర మనఃపీడ, వాయువ్యం ధనం వలన దుఃఖం, ఉత్తరమున పుత్రహాని, ఈశాన్యమున మిత్ర దర్శనము.

6. బల్లిపడినను, తొండప్రాకినను కలుగు ఫలము:

బ్రహ్మస్థానమున రాజ్యం, లలాటమున చెవులయందు లాభం, నేత్రముల యందు నాసికయందు శుభం, హనుప్రదేశమున భీతి, భ్రూ మధ్యమమున కలహం, కంఠమున వ్యసనంమ వెన్నెముక యందు మోసం, వీపు కుడివైపు సుఖం, ఎడమవైపున రోగం, కుడిచేతి ఎడమచేతియొక్క

భుజశిరస్సున శత్రుభయం, మిగిలినచోట ధననాశనం, హృదయమున గౌరవం, దక్షిణహస్తమున సౌభాగ్యం, వామహస్తమున కీర్తి, కుడిప్రక్క సుఖం, ఎడమప్రక్క పీడ, ఉదరమున ధాన్యలాభం, దీని కుడిప్రక్క పుత్రలబ్ధి, ఎడమప్రక్క శిశుపీడ, నాభియందు ఇష్టప్రాప్తి, పొత్తికడుపున గర్భస్రావం, గుహ్యమున మృత్యువు, గుదస్థలమున రోగం, దక్షిణకటి యందు వస్త్రలాభం, వామకటియందు దుఃఖం, కుడితొడ, కుడిమోకాలు, పిక్క వీనియందు సుఖం, ఎడమతొడ,ఎడమ మోకాలు, ఎడమపిక్కలయందు దుఃఖం, కుడిపిరుదున ధనవృద్ధి, ఎడమపిరుదున స్త్రీవియోగం, కుడిచీలమండయందు, ఎడమ చీలమండ యందుహాని,పాదములయందు ప్రయాణము. ***పురుషుల కుడి భాగమందలి ఫలం స్త్రీలకు ఎడమభాగమందగును.***

7. తారాబలము చూచుక్రమము:

జన్మనక్షత్రము మొదలు నిత్య నక్షత్రమువరకు లెక్కించి తొమ్మిదిచే భాగించగా శేషము 1జన్మతార, 2 సంపత్తార, 3 విపత్తార, 4 క్షేమతార,5 ప్రత్యక్తార, 6 సాధనతార, 7 నైధనతార, 8 మిత్రతార, 9 పరమ మిత్రతార యనియు తెలియవలెను. 1,3,5,7 తారలు మంచివి కావు, మిగిలినవి మంచివి.

8. మాస ఫలము:

శుక్ల ప్రతిపదాది నక్షత్రం మొదలు తన నక్షత్రం వరకు లెక్కించి తొమ్మిదిచే భాగించగాశేషం1వచ్చిన ఫలితం-ప్రవాసం,2 సుభోజనం, 3 తనుతాపం, 4 సౌఖ్యం, 5 విద్యావృద్ధి, 6 లక్ష్మీప్రదం, 7 శోకం, 8 ధనలాభం, 9 సమస్త శుభఫలం కలుగును.

4.9 ప్రయాణయోగ్యతిథివార నక్షత్రములు :2,3,5,7,10,11 ఈతిథులు,శుక్లత్రయోదశియు, కృష్ణప్రతిపత్తు,సోమ,బుధ, గురు, శుక్రవారములున్ను,అశ్విని,రోహిణి,మృగ,పున,పుష్య ఉత్తరాత్రయం,హస్త,అనూరాధ,మూల,శ్రవణ,ధనిష్ఠ, శతతార, రేవతి నక్షత్రములున్ను మేష, వృషభ,కర్కాటక,తుల ధనుర్మకర, మీన లగ్నములున్ను యోగ్యములయినవి.

4.10 వారశూల :తూర్పునకుశని,సోమవారములును; ఆగ్నేయమునకు గురు,శనివారములు; దక్షిణమునకు గురు వారము;నైరుతికి సోమ,శుక్రవారములు; పశ్చిమమునకు ఆది, శుక్రవారములు; వాయవ్యమునకు ఆది,మంగళ వారములు; ఉత్తరమునకు మంగళ,బుధవారములు; ఈశాన్యమునకు బుధ వారము శూలలుగనుక, ఈవారము లందు ఈదిక్కులకు ప్రయాణముచేయకూడదు. ఐతే ప్రయాణముచేయుట తప్పని అవస్థ వచ్చినప్పుడు ఆయా దిక్కులకు ఆది,గురు, శుక్రవారముల యందురాత్రులు దోషములేదు.సోమ, మంగళ, శనివారము లందు పగలుదోషము లేదు. బుధవారము రాత్రింబగళ్ళు రెండునుదుష్టములే.

4.11 ఔషధమును తీసుకొనుట:శుభవారములుఆది, మంగళ, గురు,శుక్రవారములు శుభనక్షత్రములుఅశ్వి,మృగ,పున, పుష్య, హస్త,చిత్త,స్వాతి,అనూ,మూల,శ్రవణ,ధనిష్ఠ,శతతార,రేవతులు.

4.12 గృహమునందు 'పేరటి'లో అరటిగెల (మొదటిసారి) వేసినందుకు ఫలము:

తూర్పున శుభము, ఆగ్నేయమున శత్రువృద్ధి, దక్షిణమున బంధునాశనము, నైరృతిలో పుత్రసంతాన లాభము, పడమరలో ఆపదలు,వాయవ్యమున అనారోగ్యము, ఉత్తరమున ధన లాభము, ఈశాన్యమున కీర్తిలాభము కలుగును. ఇట్లే కొబ్బరి, ఖర్జూర, పూలమొక్కలు మొ॥లైన వృక్షముల విషయమును గూడ తెలుసు కొనవలెను.

4.13 గృహమునందు పిడుగుపడుట :

గృహమందెక్కడ పిడుగుపడినను యజమానికిహాని, ఆవరణ మందు అనుచరులకు, దేవాలయమునందు పిడుగు పడినచో ధర్మకర్తకు,పూజారికి హాని కలుగును. దోషపరిహారమునకు యధావిధిగా శాస్త్రోక్తశాంతిని జరుపుకోవలెను.

4.14 గృహమందు పుట్టలుపెట్టినందుకు ఫలము :

ఇంటిమధ్యలో పుట్టపెట్టిన భార్యకుహాని, తూర్పున యజమానికి, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతిలో ధనహాని, పడమరలో పూజ్యత, వాయవ్యమున మిత్ర దర్శనము,ఉత్తరమున పశునాశనము,ఈశాన్యమున ధనలాభము కలుగును.అశుభస్థానములందు పుట్టలేచినచో శాస్త్రోక్త శాంతిని చేయవలెను.

5. ఉపనయన, వివాహ విషయములకు చూడవలసిన అంశములు

5.1 ఏకోదరుల కుపనయన వివాహములు : ఏకోదరులగు ఇద్దరు కుమారులకు ఒక సంవత్సరమున ఉపనయనముగాని, వివాహములుగాని చేయరాదు. కుమారునకు ఉపనయనము, కుమార్తెకు వివాహము చేయవచ్చును. కాని కుమార్తె పెండ్లికంటె కుమారుని ఉపనయనము ముందు చేయవలెను. ఒక కుమారునకు ఒకకుమార్తెకు ఒకసంవత్సరములో పెండ్లిచేయ వచ్చును. అయితే కూతురుపెండ్లిమాత్రం ముందు చేయవలెను. ఇద్దరు కొడుకులకు, నొకసంవత్సరమునందు ఉపనయన, వివాహాలు చేయరాదు. తక్కిన కార్యములు చేయవచ్చును. కవలపిల్లలగు స్త్రీ,పురుషులకు మాత్రము జ్యేష్ఠా క్రమముగ ఒకసంవత్సరమందే చౌలఉపనయన, వివాహమొ॥లగుశుభకార్యములు చేయవచ్చును. (వీరికినిషేధములేదనిభావము)

5.2 ఉపనయనకర్తలు : ఉపనయనమును చేయుటకు తండ్రి ముఖ్యుడు. అతడు లేనప్పుడు వరుసగా పితామహుడు. పెద తండ్రి, పినతండ్రులు, ఉపనీతులగు భ్రాతలు, పినతాత, పెద తాతలు, సపిండులు,సగోత్రులు,గురువులు వీరధికారులు. ఉపనయన మధ్య,తల్లి బహిష్ఠయగుట, ఉపనయనమున వటువు బ్రహ్మచారులతో భోజనంచేయుటకు పూర్వం, తల్లి బహిష్ఠ అయినచో ఉపనయనము పనికిరాదు, మరలజేయవలెను. భోజనము అయినపిదప అయినచో బాధలేదు. ఐతే వటుడు కన్నకొడుకుగాక ఇతరులెవరైనను (తమ్ముడైనను) తనభార్య ఎప్పుడు బహిష్ఠ అయినను ఉపనయనము మాన నక్కరలేదు.

5.3 వివాహవిషయమై కూటములు : వివాహ పూర్వం వధూవరుల జాతకములందు ముఖ్యముగా గణవశ్యవర్ణయోని కూటము

లను చూడవలయును. ఇందు గణకూటం క్షత్రియులకు, వశ్యకూటం వైశ్యులకు, యోనికూటం శూద్రులకు, గ్రహమైత్రి బ్రాహ్మణులకు ముఖ్యం. నాడికూటం, రాశికూటం, రజ్జుకూటం, తారాకూటం, ఇవి అందరకూ ముఖ్యమే, విషమ సమసప్తకం, షష్ఠాష్టకం, ద్విర్ద్వా దశం ఇవి చూచిన పిమ్మట స్త్రీ-పురుషులకు కూటములు ఏర్పడిన ఎడలనే వారలకు పరిణయం నిశ్చయించవలెను.

5.4 గణకూటము : అశ్విని, మృగ, పున, పుష్య, హస్త, స్వాతి, అనూ, శ్రవ, రేవతి, ఇవి దేవగణములు. భరణి,రోహిణి,ఆర్ద్ర,పుబ్బ, ఉత్తర, పూర్వాషాఢ,ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర ఇవి మనుష్యగణములు. కృత్తిక, ఆశ్లేష, మఘ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం రాక్షసగణములు.

సమగణముప్రశస్తము. మనుష్య-దేవగణములు మధ్యమము, (కొందరి మతములో ఇదియు ప్రశస్తమే). దేవ-రాక్షసగణములు దోషప్రదము. మనుష్య-రాక్షసగణములు మృతిప్రదములు. పురుషరాక్షసము మంచిదని కొందరి మతము.

5.5 వశ్యవర్గము : కన్యకు మకరం, కుంభమునకు కర్కాటకము. తులకు సింహము, సింహమునకు వృశ్చికము, వదిలిపెట్టి మిగిలిన అన్నిరాశులు వశ్యములు. ధనురుత్తరార్థమునకు మీనమును విడిచిపెట్టి మిగిలిన అన్నిరాశులు వశ్యములు.

5.6 గ్రహమైత్రి : మిత్రరాశులందు జన్మించినవారికి వివాహ మొనర్చవలయును. చంద్రస్థితరాశ్యాధిపతుల మిత్రత్వమునే తీసుకొన వలెను. ఇద్దరి రాశ్యాధిపతులు ఒకే గ్రహమైనచో మంచిది. శత్రువు లయినచో శత్రుత్వ మేర్పడును. వధూవరుల రాశులు 3-11,4-10,7-1 అయిన ఎడల శత్రురాశులైనను శుభమే. శత్రు షష్ఠాష్టకం ప్రాణోప ద్రవకరము. విషమరాశి సమసప్తకము కూడదు.

5.7 యోని కూటము : 1.అశ్విని,శతతారలు-గుఱ్ఱములు; 2. భరణి రేవతులు-ఏనుగులు;3. కృత్తిక,పుష్యములు-మేకలు; 4. రోహిణి, మృగశీర్షలు-పాములు; 5. స్వాతి, హస్తలు - మహీషములు; 6. విశాఖ, చిత్తలు-పెద్దపులులు; 7. అనూరాధా,జ్యేష్ఠలు-లేళ్ళు;8. ఆర్ద్ర,మూలలు-కుక్కలు; 9. ఆశ్లేషా, పునర్వసులు-పిల్లులు; 10. మఖ,పుబ్బలు-ఎలుకలు; 11. ఉత్తర,ఉత్తరాభాద్రలు-ఆవులు; 12. పూర్వాషాఢ,శ్రవణములు-కోతులు; 13. పూర్వాభాద్ర,ధనిష్ఠలు-సింహములు; 14. ఉత్తరాషాఢ,అభిజిత్తులు-ముంగిసలు.

5.8 విరోధ జంతువులు : 1 లేళ్ళు-కుక్కలు; 2. పాములు-ముంగిసలు; 3. సింహములు-ఏనుగులు; 4. ఆవులు-పెద్దపులులు; 5. కోతులు-మేకలు; 6.ఎలుకలు-పిల్లులు; 7.గుఱ్ఱములు-ఏనుబోతులు;విరోధ జంతువుల సౌజ్ఞ కలిగిన నక్షత్రములు పనికిరావు.

5.9 త్రిజ్యేష్ఠ : జ్యేష్ఠులగు వధూవరులకు జ్యేష్ఠమాసములో పెండ్లి చేయరాదు. ఇక్కడ జ్యేష్ఠులనగా తొలిచూలు పిల్లలని అర్థము. వధువు కంటే వరునికంటే గాని ముందు ఒకరుగాని చాలా మందిగాని పుట్టినవారు చనిపోయినచో ఆ చనిపోయినవారు ప్రథములే జ్యేష్ఠులగుదురు. కాని బ్రతికియున్న వారినిబట్టి మాత్రము జ్యేష్ఠనిర్ణయము చేయరాదు. జన్మ క్రమము విడిచి స్త్రీలలో స్త్రీ జ్యేష్ఠురాలనియు, పురుషులలో పురుషుడు జ్యేష్ఠుడనియు అక్కడక్కడ కొందరు వ్యవహరించుచున్నారు. ప్రథమగర్భమున జన్మించినవారే జ్యేష్ఠులు. వధూవరులిరువురు జ్యేష్ఠులై జ్యేష్ఠమాసములో పెళ్ళియైనచో అదిత్రిజేష్ఠ అగును. వధూవరులలో ఒకరు మాత్రము జ్యేష్ఠులై వారిలో నొకరిది జ్యేష్ఠానక్షత్రమై జ్యేష్టమాసములో పెళ్ళియైనయెడల నదియు త్రిజ్యేష్ఠయే నగును. వధూవరు లిరువురు జ్యేష్ఠులు కాకున్నను వారిద్దరి నక్షత్రములు జ్యేష్ఠులై జ్యేష్ఠమాసములో పెండ్లిఅయినచో త్రిజ్యేష్ఠ అగును. ఏవిధముగా చూచినను ఇట్లు మూడుగాని, నాలుగుగాని, ఐదుగాని జ్యేష్ఠలు సంభవించ కూడదు. కేవలము నింద్యములు.

5.10 స్త్రీ పురుషుల వివాహ విషయమున వారికన్యోన్య ప్రీతి యున్నదీ లేనిది తెలుసు కొనుటకు వారి జన్మలేక నామ నక్షత్రములకు ఈ క్రింది విషయములను చూడవలెను:

వర్గములు మొత్తం 20 కలవు. వీనిలో 1 నాడీకూటము, 2 రాశి వర్గము, 3 గ్రహమైత్రి, 4 యోనికూటము, 5 స్త్రీ దీర్ఘము, 6 గణకూటము ఇవి మిక్కిలి ముఖ్యములు. మహేంద్ర గణిత వర్గములు, అయ,వశ్యవర్గములు, దినవర్గము, జాతివర్గము, వేధాకూటము, పక్షిరజ్జు వర్గములు, యోగినీ,లింగభూత వర్గములు,చంద్రయోగము, గోత్రవర్గము ఈ 14 వర్గములు మధ్యమములు. మొత్తం ఇరువది వర్గములు.

ముహూర్త చింతామణిలో 1 వర్ణము 2 వశ్యము 3 తార 4 యోని 5 గ్రహమైత్రి 6 గణము 7 రాశికూటము 8 నాడీకూటము. ఇవి ముఖ్యములనియు వరుసగా గుణాధిక్యము గలవనియు తెలిపి నారు. అనగా 1 వర్ణమునకు 1గుణం; 2 వశ్యమునకు 2 గుణములు; 3 తారలకు 3 గుణములు; 4 యోనికూటమునకు 4 గుణములు; 5 గ్రహమైత్రికి 5 గుణములు; 6 గణమైత్రికి 6 గుణములు; 7 భకూటము నకు 7 గుణాలు; 8 నాడీ కూటమునకు 8 గుణాలు గలవు. ఇవి మొత్తం 36 గుణములు.

వధూనక్షత్రమునుండి గణన చేయగా వరనక్షత్రము 8 కూటము లందు మైత్రీభావమును అంగీకారమును పొందినచో మొత్తం 36 గుణములు వచ్చును.

యీ కూటములు ఎన్నికుదిరినవి చూచుకొని వాని గుణములు లెక్కించుకొనగా 18 గుణములుకంటె ఎక్కువ వచ్చినచో మంచిది. తక్కువ వచ్చినచో వధూవరుల నక్షత్రములకు అన్యోన్యతలేదని భావము. ఎక్కువ గుణములు వచ్చినను వారిజాతకములందు చతుర్థ, సప్తమ, అష్టమ భావములందు సంపూర్ణ శుభత్వము గలిగినప్పుడు వివాహము చేయవచ్చును. మరి కొందరు ప్రాచీనులు వివాహానుకూల విచారణ చేయుటలో 1. రాశి, 2. రాశ్యాధిపతి 3. వశ్యము, 4. మహేంద్రము, 5. గుణము 6. యోని 7. దినములు 8. స్త్రీ దీర్ఘము అను 8 కూటములను విచారించవలెనని తెలిపి యున్నారు.

కాలప్రకాశికయను గ్రంధమందు 1 దినము 2 గణము 3 మహేన్ద్రము 4 స్త్రీ దీర్ఘము 5 యోని 6 రాశి 7 రాశ్యాధిపతి 8 వశ్యము 9 రజ్జువు 10 వేధయను 10 కూటములను విచారించ వలెనని యున్నది.

5.11 ఏక నక్షత్ర విషయము : రోహిణి, ఆర్ద్ర, మఘ, హస్త, విశాఖ శ్రవణ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు స్త్రీ పురుషులకు ఒకటియైనను శుభప్రదము.

అశ్విని, కృత్తిక, మృగశిర, పునర్వసు, పుష్య, పుబ్బ, ఉత్తర, చిత్త, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢలు స్త్రీ పురుషులకు ఒకటియైనచో మధ్య ఫలప్రదము నింద్యము గాదు.

భరణి, ఆశ్లేష, స్వాతి, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం, పూర్వా భాద్రలు స్త్రీ పురుషులకు ఒకటియైనచో వివాహము చేయరాదు.

రెండు రాశులకు సంబంధముగల ఒక నక్షత్రము నందు స్త్రీ పురుషులు జన్మించినప్పుడు వారిలో మొదట పురుష రాశి తరువాత స్త్రీరాశి అయినచో మేలు కలుగును. (ఉ:-కృత్తిక 1వ పాదంలో

పురుష జన్మకు మేషరాశి, కృత్తిక 2 పాదమందు స్త్రీ జన్మకు వృషభరాశి యగును. మొదట పురుషరాశి, తరువాత స్త్రీరాశి యగును. (స్త్రీరాశి నుండి పురుష రాశి 12వ రాశి యగుటచేత శుభము నిచ్చును.)

భిన్న నక్షత్రములందు ఏకరాశియందు జన్మించిన వారైనచో మొదట పురుష నక్షత్రం అయినచో మంచిది. స్త్రీ నక్షత్రం అయినచో చెడుఫలం నిచ్చును. ఏకరాశియందు జన్మించి భరణి, కృత్తిక,పుష్యమి ఆశ్రేష,ధనిష్ఠ,శతభిషములందు జన్మించినచో పనికిరాదు.

5.12 నైధనతార విషయమై ప్రత్యేక వివరణ:

స్త్రీ నుండి 1వసారి నైధనతార : 1. కృత్తిక-ఆశ్రేష; 2. ఆశ్రేష-స్వాతి; 3. చిత్త-పూర్వాషాఢ; 4. అనూరాధ-ధనిష్ఠ; 5. ధనిష్ఠ-భరణి; 6. శతతార-కృత్తిక. ఈ నక్షత్ర ద్వయమందు జన్మించిన స్త్రీ పురుషులకు వివాహము చేయరాదు. వీనిలో మొదటిది స్త్రీ జన్మనక్షత్ర ముగా గ్రహింపవలయును.

విశేషము: 1. ఆర్ద్ర-ఉత్తర; 2. పుబ్బ-అనూరాధ; 3. పుష్యమి-చిత్ర 4. పునర్వసు-హస్త ఈ నక్షత్ర ద్వయమునకు వివాహము చేయ వచ్చును. 1వసారి నైధనతార వీనికి మంచిది.

జ్యేష్ఠ శతతారలకు వివాహము చేయుట మంచిది కాదు. అది కుటుంబహాని నిచ్చును. మృగశిర-ఉత్తరాభాద్ర; హస్త-మూలలు ఈ నక్షత్ర ద్వయమునకు వివాహము చేసినచో ప్రాణభీతి సంపదలు నశించుట జరుగును.

రోహిణి-మఘలు, పూర్వాభాద్ర-రోహిణిలు, అశ్వినీ-పునర్వసులు, స్వాతీ-ఉత్తరాషాఢలు ఈ నక్షత్రములకు వివాహము చేయ దగును. రేవతీ-ఆర్ద్రలు, జ్యేష్ట-ఉత్తరలు మధ్యమములు.

విశాఖ-మఘలు, విశాఖ-శ్రవణములు, ఉత్తరాభాద్ర-మృగశిరలు వైధవ్యమును ఇచ్చును.ఉత్తరాషాఢ రేవతులు ప్రీతి నిచ్చును. మూలా-పూర్వాభాద్రలు అభివృద్ధినిచ్చును. పూర్వాషాఢ-ఉత్తరాభాద్రలు అన్యోన్యానురాగము నిచ్చును. పైన వివరించిన నక్షత్రములలో మొదటి నక్షత్రము పురుషనక్షత్రము. రెండవనక్షత్రము స్త్రీనక్షత్రము కావలయును. ఈ విచారణలో అష్ట లేక దశవిధ కూటములలో ఐదుకూటముల కంటె ఎక్కువ కూటములు కుదిరినచో అట్టి వధూవరులకు వివాహము చేయవచ్చును. ఈ ఐదు కూటము లలోను నాడీ, రాశి, గణ, దిన, యోనికూటములు ముఖ్యమనిగమ నించవలెను మరియు బహు సమ్మతము.

దినకూటము అదృష్టమును, గణము సంపదలను యోని కూటము మొత్తం సంతానమును, రాశికూటము పరస్పర మైత్రిని, నాడీకూటం శరీర సుఖమును కలిగించును. ఇందు విశేషము లింకను ముహూర్త గ్రంధములందు వివరింపబడి యున్నవి.

5.13 వావి-వరసలు చూచునప్పుడు వరునిబట్టి చూడవల యునుగాని, వధువునుబట్టి చూడకూడదు :

బంధువర్గములలో తల్లి, సోదరి, కూతురు ఈమూడు వావు(వరస)లు పనికిరావు. 1.మేనత్తకుమార్తెను 2.ఆమె కుమార్తెను 3.సవతితల్లి చెల్లెలిని 4.ఆమె పుత్రికను 5. మేన మామ భార్య చెల్లిలిని 6.పినతండ్రిభార్య చెల్లెలి కూతురును 7. అన్నదమ్ముల కుమార్తెల కుమార్తెలను 8.భార్య చెల్లెలిని 9. ఆమె పుత్రికను 10.అన్నభార్య చెల్లెలును 11.ఆమె పుత్రికను 12.తానుదత్తుడైనయెడల జనకసోదరి పుత్రికను 13. దత్తతసోదరి పుత్రికను 14.మేనమామకూతురును 15. మేన మామ కుమారుని కుమార్తెను 16.గురునకు వాగ్దత్త అయినస్త్రీని 17.గురుపుత్రికను 18.భార్య పినతల్లిని 19. పినతల్లి కుమారుని కుమార్తెను 20. పినతల్లి సవతియొక్క సోదరిని 21.పినతండ్రి మరదలి సవతి కూతురును 22. పినతండ్రి భార్య సవతియొక్క చెల్లిలికూతురును 23. పినతండ్రి భార్య చెల్లెలి సవతికూతురును 24.తన వితంతుకోడలి సవితి చెల్లెలిని 25.తల్లి మేనమామ కోడలి చెల్లెలిని 26.సవతి నాయనమ్మ అన్నదమ్ముల కూతురును 27. మేనమామ కోడలి చెల్లెలిని 28.మేనత్త చెల్లెలిని పెండ్లి ఆడరాదు.

5.14 కన్యాదానము చేయుటకధికారులు :

1. తండ్రి 2. పితామహుడు (తండ్రి తండ్రి) 3. సోదరుడు 4. పితృకులములో ముఖ్యులు(పెదతండ్రి, పినతండ్రి మొ॥గు వారు). మేనమామకులములో మాతామహుడు(తల్లితండ్రి), మేన మామ, పైనక్రమముగ తండ్రినుంచి ఒక్కొక్కరు లేనిచో తరువాత వారు అధికారులగుదురు. పైన తెలిపినవారెవ్వరు లేని యెడల తల్లి కూడ చేయవచ్చును. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులలో ఉపనయ నమైన సోదరులకుమాత్రమే అధికారముండును. ఉపనయనము కాని సోదరులు చేయకూడదు. ఉపనయనము కాని సోదరులు, తల్లిమాత్రమే యున్నయెడల తల్లి కన్యాదానమును చేయవచ్చు ననియు కలదు. తల్లి లేకుండ ఉపనయనముకాని సోదరులు మాత్రమే యుండి పైన చెప్పిన అధికారులెవ్వరుకూడ లేనియెడల తమ బంధువులలో నెవరైన గాని, తమకులములోని వారెవ్వరైనను కూడ కన్యాదానము చేయవచ్చును. ("భ్రాతావానుమతే పితుః" అను నారదమహర్షి వచనమునుబట్టి తండ్రియొక్క అనుమతితో సోదరులు చేయవచ్చునని ధర్మసింధు టిప్పణిలో కలదు.)

విశేషము : ఇతరుల కన్యకు కన్యాదానమును చేసే యెడల కన్యయొక్క తల్లిదండ్రులకు సువర్ణాదులనిచ్చి కన్యను తన కన్యగా చేసుకొని ధర్మపద్ధతిని వివాహమును చేయవచ్చును. సగోత్రులు కాకపోయినను కూడ కన్యాదానమును చేయవచ్చును.

5.15 వివాహమునకు ప్రతికూల విషయము : వివాహము నిశ్చయించిన పిమ్మట వరునియొక్క లేక కన్య యొక్క సగోత్ర త్రిపురుషరూపమైన తన కులమందు ఎవరైనా మరణించినచో ప్రతికూల దోషమందురు. అనగా వివాహమును చేయకూడ దనుట. వివాహ నిశ్చయము వాగ్దానము అని ఒకటి. లగ్నాదుల నిశ్చయమై కట్నకానుకలను నిశ్చయించి తాంబూలములను తీసుకొనుట యనునది రెండవది.

5.16 సగోత్ర త్రిపూరుషమనగా :

5.16.1 వరునియొక్క ప్రథమ భార్య, వరుని తల్లి దండ్రులు, పితామహుడు, పితామహి, వివాహముకాని తండ్రిసోదరి (మేనత్త), వీరు పూర్వత్రిపూరుషమనబడును.

5.16.2 వరుని-సోదరుడు, భార్య, పుత్రులు, వరుని వివాహము కానిసోదరి, వరునికోడలు,పుత్రులు, వివాహము కాని కుమార్తె, పౌత్రుడు(కొడుకునకు కొడుకు), పౌత్రుని భార్య, వివాహముకాని పౌత్రి. ఇది పర త్రిపూరుష మనబడును.

5.16.3 పినతండ్రి, పెదతండ్రులు, వారిభార్యలు వారి కుమా రులు, కోడళ్ళు, వివాహముకాని కూతురు, సంతాన భేదమందు సగోత్ర త్రిపూరుష పురుషగణనము, పురుష విషయములో గ్రహించ తగినది.

పైన వ్రాసిన వారిలో ఎవరు మరణించినను వివాహమునకు ప్రతికూల మనబడును. ఇక్కడ సోదరుడు పుత్రుడు, పౌత్రుడు వీరలకుపనయనము కాకపోయినను, 3 సం॥లు దాటినను, 3సం॥రాలు దాటి వివాహముకాని సోదరి యైనను లెక్కలోనికి తీసుకొనవలెను. (3సం॥రాల లోపు చనిపోయినచో లెక్కలోనికి తీసుకోనవసరంలేదు.) ఇదే విధముగ కన్యయొక్క కులమందు గూడ తెలుసుకొనవలెను. కన్యయొక్క తల్లిదండ్రులు, పితా మహుడు, పితామహి ఇత్యాదులను గ్రహించవలెను. ఈవిషయ మును వివాహోపనయనము లందు త్రిపూరుష గణనను ఊహించుకొనవలెను.

5.17 ప్రతికూలమందువిశేషము: తండ్రి, తల్లి, పితా మహుడు, పితామహి,పినతండ్రి,పెదతండ్రులు, ప్రథమభార్య, ప్రథమభార్య కుమారుడు,సోదరులు, వివాహముకాని సోదరి వీరలయొక్క మరణము సంభవించినపుడు విశేషదోషముండుట చేత వివాహమును చేయకూడదు. ఈవ్రాసిన వారి కంటే భిన్నులైన త్రిపూరుష సపిండులయొక్క మరణము కలిగినచో శాంతి జరిపించి దోషమును పోగొట్టుకొని వివాహమును చేయ వచ్చును. ఇది సాధారణ పరిస్థితులందు గ్రహించవలెను.

5.18 వివాహనిశ్చియానంతరము సంకటపరిస్థితులలో:

తండ్రి మొ॥గువారు చనిపోయినచో వారి వారి మరణ సమయములనుండి ఆగవలసినంతకాలముఆగి, తరువాత శాంతిని జరిపించుకొని దోషమును పరిహరించి వివాహమును చేయవచ్చును. అందులో మరియొక విషయమేమనగా వివా హము నిశ్చయమైన పిమ్మట తల్లిదండ్రులిద్దరు చనిపోయినచో కాలప్రతీక్షశాంతుల వలనగూడ దోషము పోదు, కావున సంవత్స రముదాటిన తరువాతనే వివాహము చేయవలెను. ఒకవేళ తల్లిగాని, తండ్రిగాని యెవరో ఒకరు మాత్రమే చనిపోయినచో కాలప్రతీక్ష శాంతులవలన దోషమును పోగొట్టు కొని వివాహము చేయవచ్చును. సంకటపరిస్థితు లేర్పడినప్పుడు వివాహం నిశ్చయమైనపిదప తండ్రి చనిపోయినచో 1సం॥రము, తల్లికి 6మాసములు భార్యపోయినచో 3 మాసములు, సోదరులకు, పుత్రులకు 1 1/2 మాసము అశౌచకాలమని భావించవలెను. పైన వ్రాసిన వారి కంటే యితరులైన సపిండులకు 1నెలరోజులు పూర్తిఅయిన పిమ్మట శాంతినిజరుపుకొని వివాహలగ్నమును పెట్టుకొనవలెను.

సంకటము, అతిసంకటము, మహాసంకటమని బాధా కరమైన కాలమును మూడురకములుగ చెప్పినారు.

సాధారణస్థితియందు తండ్రి మరణించినచో ఒక సం॥రము దాటినతరువాత వినాయకశాంతిని జరిపించి, వివాహమును జరుపవలెను. అతిసంకట పరిస్థితులెదురైనచో 6 మాసములు దాటిన పిమ్మట వినాయకశాంతిని,లక్ష్మీపూజను చేయవలెను.

5.19 విశేషముగ చెప్పిన ముఖ్యవిషయము :

వివాహ నిశ్చయమునకు పూర్వమందే మాతా పితరులలో నెవరు మరణించినను 1 సం॥ము వరకు వివాహమును చేయ రాదను వచనము ఏవిధమైన సంకటపరిస్థితులు లేనప్పుడు గ్రహించవలెను.

5.20 ప్రతికూలమునకు అపవాద వచనములు :

మాత్రాది మరణములందు అతిసంకటపరిస్థితులేర్పడి నప్పుడు నెలరోజులుకూడ ఆగుటకుఅవకాశములేని విషమ పరిస్థితులు కలిగినప్పుడు, 10రోజులు దాటిని తరువాత, కొద్ది రోజులు దాటించి నెలలోపుగకూడ వివాహమును జరిపించవచ్చును. వినాయకశాంతి, శ్రీపూజనము మరియు గోదానము విధిగ చేయవలెను. పైన వ్రాసిన విషయములను బాగుగ ఆలోచించి సంకట తారతమ్యముచే గ్రహించవలెను. సంకట స్థితి లేకపోయి నను అతిసంకటస్థితి వచ్చినదని చెప్పినచో అట్లుచెప్పినవారికి, చేసెడివారికిగూడ దోషము సంక్రమించును. దుర్భిక్షము,రాష్ట్ర భంగము మొ॥గు భయములు కలిగినను, తల్లి దండ్రులకు ప్రాణ సంకటస్థితివచ్చినను అతిసంకటస్థితిగా గ్రహించవలయును. దీర్ఘ వ్యాధిపీడితులై ప్రాణసందేహస్థితి కలిగి నప్పుడు,వధూవరులలో దూరదేశమునకు పోవలసిన అత్యవసర స్థితి కలిగినప్పుడు, ప్రౌఢకన్యల విషయములోప్రతికూల విషయములను చూడనవసర ములేదని కలదు. పైన వ్రాసిన విషయము లన్నియుధర్మసింధు వనుగ్రంధముననుసరించి వ్రాయబడినవి.

(ధ.సిం.చూ.ప్రతికూల విచారము, ప్రతికూలాపవాదము తృతీయ పరిచ్ఛేదము –పూర్వార్ధము).

6. త్రివిధ నవమీ కాలము

నవములు మూడువిధములు అవి :

6.1 ప్రత్యక్ష నవమీ : అనగా నవమీతిథి.

6.2 ప్రయాణనవమి :

అనగా ప్రయాణదినమునుండి మరియు నక్షత్రమునుండి కాని తొమ్మిది యని కొందరిమతము.

6.3 ప్రవేశనవమి :

అనగా తాను చేరిన ప్రదేశమునుండి మరల తొమ్మిదవదిన మందుగాని, తొమ్మిదవనక్షత్రమునందు గాని తిరిగి ప్రయాణము చేయుటయని అర్థము. ఈ మూడు నవములందు ప్రయాణము చేయుట దోషము. ఈ విధముగ ప్రయాణము చేసినచో కష్టము లెదురగును. ఇవి సర్వదా విడువతగినవి.

7. త్రివిధ ప్రవేశకాలములు

7.1 వధూప్రవేశము: కొత్తగావివాహమైనస్త్రీ అత్త వారింటలో రాత్రిప్రవేశించవలెను. పగలుప్రవేశించకూడదు. పగలు ప్రవేశించినచో అత్తవారికి,కన్యకుకూడా దోషము కలుగును.

7.2 రాజప్రవేశము: కొత్తగారాజ్యమందుప్రభువు పగటియందు ప్రవేశించవలెను.రాత్రియందు ప్రవేశించరాదు. (ఈనాటి కాలములోగవర్నరు,ముఖ్యమంత్రులుమొ॥గువారికి వర్తింపచేయవచ్చును).రాత్రిప్రవేశము ప్రభువునకరిష్టము కలిగించును.

7.3 నవగృహప్రవేశము : రాత్రియందు, పగటియందు కూడ చేయవచ్చును.పగలు రెండుయామముల లోపున, రాత్రి భాగములో అర్ధరాత్రి యందు, సంధ్యా కాలమందు ప్రవేశించకూడదు.

8. పురశ్శుక్రదోషము

గర్భిణీస్త్రీ, చంటిపిల్లతల్లి, నూతనవధువు,వీరు శుక్రుడు తూర్పులో నున్నప్పుడు పడమరనుండి వాయవ్య,ఉత్తర,ఈశాన్య, తూర్పుదిక్కులకు ప్రయాణంచేయరాదు.శుక్రుడుపడమరలో నున్నప్పుడు తూర్పు,ఆగ్నేయ,దక్షిణ,నైరృతి,పరమరలకుప్రయాణం చేయకూడదు. ఒకేగ్రామమునందు పురశ్శుక్రదోషములేదు. దుర్భిక్ష, రాజోపద్రవ, వివాహ, తీర్థయాత్రలలో ఈదోషము వర్తించదు.

8.1 శుభశకునములు

సువాసిని, వేశ్య, ఇద్దరుబ్రాహ్మణులు, దండమును ధరించిన శూద్రుడు,మంగళవాద్యములు,ఫలములు,పుష్పములు,ఛత్రముతో కూడినమనుష్యులు,చామరము,గుఱ్ఱము,ఏనుగు,పూర్ణజల కుంభము,చెరకు,అన్నము,పాలు,పెరుగు,మాంసము పొగలేని నిప్పు,ఉతికినబట్టలు, అక్షింతలు, వీణ, మద్దెల, ఘంటానాదము, శంఖము, వధూవరులు, జయశబ్దములు, శుభకరమైన వస్తువులు, ఎదురుగా వచ్చెడి చల్లనిగాలి, సంతోషమును, శరీర సుఖమునిచ్చెడి వెనుకనుండి వచ్చెడి గాలి, కోడి, కుక్క, నక్క, మొదలగునవి ఎడమనుండి పోవుట శుభఫలములను ఇచ్చును.

8.2 అశుభ శకునములు

ఒంటిబ్రాహ్మణుడు,భర్తలేనిఆడది,సన్యాసి,కర్రలమోపు,పాము, కొత్తకుండఖాళీగా ఉన్నది,నూనెపాత్రలు,ముష్టివాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు,రోగి,గ్రుడ్డివాడు,కుంటివాడు,రజస్వల,ఒకతుమ్ము, సకిలించుట,వస్త్రములు మొ॥వి శరీరమునుండి జారిపడుట. చెడ్డమాటలు వినిపించుట, భుజించివెళ్ళమనుట,నేనుకూడ వచ్చెదననుట ఈ పూట వద్దనుట. ముఖ్య వస్తువులను మరచుట, వెతికినను దొరకకపోవుట, ఎదురదెబ్బ తగులుట మొదలగునవి అశుభశకునములు చెడ్డఫలితములనుఇచ్చును.కార్యవిఘ్నములు, అపాయములను సూచించును.

8.3 ఉపశ్రుతి : తన ప్రయాణ సమయమున ఇతరులు మంచి మాటలను మంచివార్తలను గురించి మాట్లాడినను లేక నీకు జయము, క్షేమము, ఆనందము, శుభము కలుగునని యున్నచో శుభమును కలిగించును.

8.4 అపశ్రుతి : తన ప్రయాణ సమయమున ఇతరులు దుర్వార్తల గురించి,మరణ,రోగ,బాధ,కష్టములను గురించి మాట్లాడిన, తనకు వ్యతిరేకముగనున్న మాటలను మాట్లాడినను చెడ్డఫలితములను ఇచ్చును.

8.5 అశుభశకునాదులకు శాంతి :

అశుభశకునములు వచ్చినపుడు మరల యింటిలోనికి వచ్చి కాళ్ళు, చేతులు,నేత్రములను కడుగుకొని మరల ప్రయాణము చేయవలెను. 3పర్యాయములు దుష్టశకునము వచ్చిన యెడల ఆదినమున ప్రయాణమును విరమించవలెను.

8.6 సుస్వప్నములు (మంచి కలలు)

మేడలుఎక్కుట,పర్వతములెక్కుట,ఫలవృక్షములు, రథము, గుర్రము,ఏనుగులనుచూచుట,ఎక్కుట,ప్రభువు, బంగారు, రాగి,ఎద్దు,ఆవు,పండ్లు,పువ్వులు,ఆవుపాలు,దేవతా విగ్రహములు, గంధము,పుణ్యక్షేత్రములనుచూచుట,పాలు, పెరుగు, నెయ్యి, తేనె,ఇతరభక్ష్యములను మాత్రమేతినుట, పీతాంబరములను ధరించుట,ఆభరణములనుధరించుట, జయముపొందుట, దేవుని పూజించుట, గురువులు గొప్పవారి దర్శనము, వాహనములనెక్కుట మంచిస్వప్నములు.

8.7 దుస్వప్నములు (చెడ్డకలలు)

పాము,దున్నపోతు,గేదె,నూనె,ఆముదము,బురదలో దిగుట, సముద్రములోదిగుట,నదీస్నానముచేయుట (స్నానము చేయుట), వాహనమునుండిపడుట,మరణవార్త వినుట, పిచ్చిగా మాట్లాడుట, ఖైదుపడుట, వైద్యుని చూచుట, విధవనుచూచుట, క్షౌరమునుచేయించుకొనుట,ముండ్ల పొదలోపడుట, ఉరివేసుకొనుట, చేతిలోని ఫలపుష్పాదులను ఇతరులు లాగి కొనుట, తననుకొట్టుట, గాడిదను, దున్నపోతును ఎక్కుట, కాకిని చూచుట, పులి,సింహమువంటి క్రూరమృగములను చూచుట, వానిచేతరుమబడుట, పొగకని పించుట మొ॥గు దుష్టస్వప్నములు చెడ్డఫలితముల నిచ్చును.

8.8అంగస్ఫురణము (అవయవములుఅదురుట)

శిరస్సున భూలాభము,లలాటమున స్థానవృద్ధి (భ్రూమధ్య), కనుబొమలమధ్య సహాయలాభము, నేత్రముల చివరిభాగమున ఇష్టప్రాప్తికి ఆలస్యము,కంటిపై భాగమున ధనలాభము, నేత్రముల క్రిందభాగమున యుద్ధమందు జయము, ముక్కు అదిరినప్రీతి–సుఖము, చెక్కిళ్ళలో స్త్రీ లాభము, చెవులవద్ద శుభవార్త, పెదిమలు ప్రీతిభోజనము, కంఠమందు భోగము, భుజములపైభాగమందుభోగవృద్ధి, భుజములందు మిత్రలాభము, హస్తములందు ధనలాభము, వక్షస్థలమునందు జయము, స్తనములందు ఇష్టవస్తుప్రాప్తి హృదయమందు దుఃఖము, కడుపునందు ధనప్రాప్తి, నాభి యందు స్థాననష్టము, నాభికి క్రిందభాగమందు స్త్రీలాభము,ప్రక్కలందు ఆనందము,

వీపుయందు పరాజయము, కటియందు సంతోషము, కటికి క్రింద భాగమందు వాహనప్రాప్తి, మర్మాంగము నందు సంతాన ప్రాప్తి, తొడలవెనుకకష్టము,తొడల ముందు భాగమందు సహాయ లాభము,మోకాళ్ళయందు శత్రువులతోసంధి, పిక్కలందు నష్టము, పాదములందు స్థానలాభము, పాదాగ్రమందు లాభ ముతోకూడిన ప్రయాణము ఫలములు.

అవయవములు అదురుట పురుషులకు కుడిభాగమందు, స్త్రీలకు ఎడమభాగమందు కలిగినచో మిక్కిలి శుభముల నిచ్చును. పురుషులకు ఎడమభాగమందు, స్త్రీలకు కుడిభాగ మందు అదిరినచో అశుభఫలముల నిచ్చును. అశుభ ఫలము లకు సువర్ణాదులను దానము చేయవలెను.

9. గృహారంభ - ప్రవేశములకు చక్రశుద్ధులు

వృషభచక్రము సూర్యుడున్న నక్షత్రము మొదలు కొనిఅభిజిత్తుతో లెక్కింపుడు		కలశ చక్రముసూర్యుడున్న నక్షత్రముమొదలుకొని అభిజిత్‌ను మినహాయించి లెక్కింపుడు	
1) 3 మృత్యువు	5) 4 అర్థలాభం	1) 1 శిరచ్ఛేదం	5) 4 నిర్ధనం
2) 4 దుర్దశ	6) 4 ధాన్యము	2) 4 ప్రవాసం	6) 4 గర్భస్రావం
3) 4 స్థిరత్వము	7) 3 సంపద	3) 4 అభయం	7) 3 సంపద
4)3 భ్రమణము	8) 3 పశువృద్ధి	4) 4 ధాన్యం	8) 3 శతాయువు

9.1 చెరకుఆడుటకుచక్రము : చెఱకుగానుగలు ఆడుటకు చక్రశుద్ధి సూర్యనక్షత్రమునుండి దిననక్షత్రమువరకు లెక్కింపవలెను.

1వ పంక్తి 4 లాభము, 2 హాని, 2 అధికలాభము, 1 నష్టము,

2వ పంక్తి 5 ప్రాణభీతి, 5 శుభము, 2 దేహపీడ, 6 లాభము.

9.2 హలచక్రము : భూమిని దున్నుటకు సూర్యుడున్న నక్షత్రము నుండి దిననక్షత్రము వరకు లెక్కించవలెను.

1వ పంక్తి 3 నష్టము 3 శుభము 3 హాని 5 లాభము

2వ పంక్తి 3 నష్టము 5 లాభము 3 నష్టము 2 శుభము

9.3 వాపీకూపాది చక్రము : రోహిణినక్షత్రము నుండి క్రమముగ మధ్య3నక్షత్రములు,తూర్పున3న॥లు, ఆగ్నేయ మున2న॥లు,దక్షిణమున 3న॥లు, నైఋతి3న॥లు, పశ్చిమ మున3న॥లు, వాయవ్యమున3న॥లు, ఉత్తరమున 3న॥లు, ఈశాన్యమున 3 నక్షత్రముల నుంచవలెను. ఏ దినమున వాపీ కూపాది ఖననమును చేయుటకు ముహూర్తముంచబడునో ఆ దిననక్షత్రమును క్రిందవిధముగ గ్రహించవలయును. రోహిణి నుండి 3 శీఘ్రజలము, 3 నిర్జలము, 3 మధ్య జలము,2 జలా భావము, 3 అధిక జలము,3 మంచి జలము, 3 క్షార జలము, 3 అధిక జలము, 3 మధ్యమ జలము.

9.4 స్తంభచక్రము : గృహములకు, నూతులకు, చెరువులకు ఉపనయనములకు స్తంభప్రతిష్ఠ చేయునప్పుడు చూడవలయును. సూర్యుడున్న నక్షత్రమునుండి క్రమముగ దిననక్షత్రము వరకు అభిజిత్తుతో లెక్కించవలయును. 6 ప్రాణభీతి, 20 యశోవృద్ధి జయము, 2 ధనక్షయము.

9.5 ద్వారచక్రము : (గృహాదులకు ద్వారము నుంచునప్పుడు చూడతగినది) సూర్యుడున్న నక్షత్రమునుండి దిన నక్షత్రము వరకు లెక్కించవలయును. సూర్యనక్షత్రము నుండి 7 రాజప్రీతి, 8 రాజ్యలాభము, 8 ఉద్వాసనము, 2 ఐశ్వర్యము, 3 ప్రాణభీతి.

9.6 ఘూర్ణాచక్రము : (Oil Mill) నువ్వులు, కొబ్బరి, వేరుశెనగ, ఆవాలు మొదలగువాని నుండి నూనె తీయుటకు చూడవలయును. సూర్యుడున్న నక్షత్రమునుండి దిననక్షత్రము వరకు లెక్కించవలయును.

3 హాని, 3 వృద్ధి, 3 ఆరోగ్యము, 3 నాశము, 3 ధనలాభము, 3 రాజభీతి, 3 నిర్ధనత్వము, 3 ప్రాణ భయము, 3 సుఖము.

10. విశేషములు
ముహూర్తములకు శుద్ధిస్థానములు

1.(1) వివాహమునకు సప్తమశుద్ధిముఖ్యము. 8వస్థాన మందు కుజుడు, చంద్రుడు, గురు, బుధ,శుక్రులు మంచివారు కారు (దోషాపవాదమున్నచో దోషములేదు). 2) ఉపనయనము నకు అష్టమశుద్ధి 3) గృహప్రవేశమునకు ద్వాదశశుద్ధి 4) యుద్ధమునకు ఏకాదశశుద్ధి 5) అన్నప్రాశనకు దశమశుద్ధి 6) చౌలమునకు నవమశుద్ధి 7) నూతన వస్త్రధారణకు షష్ఠశుద్ధి 8) ప్రయాణము నకు పంచమశుద్ధి 9) విద్యారంభమునకు చతుర్థశుద్ధి 10) ఔషధ సేవకు తృతీయశుద్ధి 11)నామకరణము నకు ద్వితీయశుద్ధి 12) సంగమమునకు (గర్భాదానమునకు) లగ్నశుద్ధి 13) గృహారంభము నకు చతుర్థాష్టమ (4+8) శుద్ధి ముఖ్యములు.

2. వివాహాదిసర్వముహూర్తములకు ఏకవింశతి మహాదోషము లుండకూడదు. వీనికి చెప్పబడిన అపవాదములున్నప్పుడు మాత్రమే ముహూర్తనిర్ణయము చేయవలయును. స్వల్ప దోష ములుగలిగి, గుణవత్తరమైన గ్రహబలమున్న లగ్నమును నిర్ణ యించవలయును.

3. ముహూర్తమును గురించి సత్యాచార్యుడు మొదలైనవారు ఇట్లనిరి. జ్యోతిశ్శాస్త్రము యొక్క సహాయముతో సుశిక్షితుడైన జ్యోతిర్వేత్తచే నిర్ణయించబడిన "ముహూర్తమందారంభింపబడిన క్రియలు శుభగ్రహములచేత జన్మాంతరార్జిత దుష్టఫలములను కూడా నశింపచేసి సర్వసంపదలను సుఖమును కలిగించునని ముహూర్తప్రశంసనుచేసియున్నారు.

సత్యాచార్యవచనము –

శుభక్షణ క్రియారంభజనితాః పూర్వసంభవాః ।
సంపద స్సర్వలోకానాం జ్యోతిస్తత్ర ప్రయోజనమ్ ॥

11. అశౌచ (మైల) విషయములు

1. మృతి విషయమైదుష్ట తిథివార నక్షత్రములు :

1,4,6,7,10,12,13,14,30 ఈ తిథులయందు, ఆది మంగళ, శుక్ర, శనివారములయందును, కృత్తిక,రోహిణి,మృగ, మఘ, ఉత్తర, చిత్త, విశాఖ, ఉ.షాఢ, ధనిష్ఠ, శత, పూ.భా, ఉ.భా, రేవతి నక్షత్రములయందు మృతిసంభవించిన యెడల గృహమునకు దోషము. కేవలము తిథివలన దోషములేదు. తిథి వలన స్వల్పదోషము. తిధి,నక్షత్రముల వలన అర్ధదోషము. వార, నక్షత్రములవలన త్రిపాదదోషము. తిధి, వార, నక్షత్రముల వలన సంపూర్ణదోషము.

2. అశౌచ నిర్ణయము: స్రావపాతా శౌచము : (1) గర్భా ధారణాది మాసత్రయములోపుగా స్రావమగునేని తల్లికి మూడు దినములాశౌచము.(2) నాలుగవమాసమందు గర్భస్రావమగు నేని తల్లికి నాలుగురోజులాశౌచము. తండ్రికి స్రావాశౌచంలేదు. స్నానంచేయవలెను.(3) నాలుగవమాసమందు ఈషత్కఠినస్రావ మగునేని తండ్రికి మూడురోజులాశౌచం.(4) మృదుస్రావ మగునేని స్నానంమాత్రమే. (5) మూడుమాసముల లోపుగా స్రావమగునేని జ్ఞాతులకుఅశౌచంలేదు. (6) చతుర్ధమాసమున స్రావమగునేని జ్ఞాతులకు స్నానంతోశుద్ధి,సోదరులకు అశౌచం లేదు. (7) ఈషత్కఠినస్రావమందు స్నానంచేయవలెను. (8) 5వమాసంబున స్రావమగునేని 5రోజులున్ను, (9) 6వ మాసం బున పాతమగునేని 6 రోజులు - తల్లి గర్భపాతా శౌచం పట్టవలెను. తండ్రికి, సోదరులకు, జ్ఞాతులకు మూడురోజులు పురుడు, పాతాశౌచంస్నానంతోశుద్ధిఅగును. (10) 7వమాసం లగాయితు పూర్ణాశౌచం పట్టవలెను.

3. (1) ప్రాణంతో పుట్టి,బొడ్డుకోయుటకు పూర్వం మరణించి నచో-తండ్రికి,అన్నదమ్ములకు,జ్ఞాతులకు మూడురాత్రులు పురుడు పట్టవలెను. మిగిలినవారికిమరణానంతరము స్నానంతో శుద్ధి. (2)మరణించి పుట్టినను లేక బొడ్డుకోసిన తరువాత 10 రాత్రులలోపుగా చనిపోయిననూ, అందరకి 10 రాత్రులు పురుడు మృతాశౌచం,స్నానంతో శుద్ధిఅగును. (3)10 రాత్రులు గతించిన పిదప దంతోత్పత్తిలోపుగా చనిపోయినఎడల జ్ఞాతులకు స్నానంతోశుద్ధి, తల్లిదండ్రులు 3 రాత్రులాశౌచం పట్టవలెను. (4) దంతోత్పత్తి మొదలు 3 ఏండ్లు లోపుగానైతే జ్ఞాతులకొక రాత్రి-పగలు అశౌచం, తల్లిదండ్రులకు 3 రాత్రులు. (5)4వ ఏడు మొదలు గర్భాష్టమసంవత్సరం లోపుగా చనిపోయినచో తల్లి దండ్రులకు, జ్ఞాతులకు 3రాత్రులాశౌచం.(6) అటుపైన ఉపనయనమైనను, కాకున్నను అందరకు పూర్ణాశౌచము.

4.విశేషము:-1. ప్రధమంగా ఒక అశౌచము జరిగి, ఆ అశౌచము యొక్క 10 రోజులలో, ద్వితీయఅశౌచముజరిగి, ఆద్వితీయాశౌచము ముందుగా తెలిసి, తరువాత ప్రధమా శౌచము తెలిసినచో, ద్వితీయాశౌచము కూడా ప్రధమాశౌచపు దినముల లోనే శుద్ధి అగును.

5. మరియొక విశేషము : మొదటి అశౌచం వచ్చియుండగా దాని 10వ రోజు సాయంకాలం కాకుండగ మరియొక పూర్ణా శౌచం తెలిసినచో పూర్ణాశౌచంతోనే శుద్ధిపదయవరోజు రాత్రి మొదటి జామునందు ద్వితీయాశౌచము తెలిసినచో ఆరోజుగాక 2 రోజులు పట్టవలెను. 10వరోజు తెల్లవారుఝామున తెలిసినచో పూర్వాశౌచము యొక్క పదునాలుగవ రోజున శుద్ధియగును.

6. కన్యాశౌచము :1.10రాత్రులుగతించినశిశువునుండి మూడేళ్ళుదాటినఆడపిల్ల మరణించినచో, జ్ఞాతులకుస్నానముతో శుద్ధి,తల్లిదండ్రులకు మూడురాత్రులాశౌచము. 2.నాలుగవ యేదు మొదలు, పెండ్లిఅయ్యేలోపునమరణించినచో, జ్ఞాతులకు ఒకరాత్రి, ఒకపగలుఅశౌచము.తల్లిదండ్రులకు3రాత్రులు అశౌచము.

7. పక్షిణ్యాశౌచము : మరణించుచున్న సమయమున దగ్గరున్న పక్షిణీదారులందరికీ మూడురాత్రులాశౌచము, దగ్గరలేని వారికి 10 రాత్రులలోపున ఎప్పుడుతెలిసినను ఒక రాత్రింబగలా శౌచము, 10వరోజు ఎప్పుడు తెలిసిననూ,తెలిసిన సమయానికి శుద్ధిస్నానం90 ఘ॥లు లేకున్ననూ శుద్ధి రోజుతోనే దగ్గరలేనివారికి కూడ పక్షిణిశుద్ధి పూర్తిఅగును.

8. పక్షిణిదారులు పురుషులకు : పినతల్లులు,పెదతల్లులు మేనమామలు, వారి భార్యలు, వారి సంతానము, మాతామహి, మాతామహుడు, మేనత్త, మేనత్త కుమార్తెలు, కుమార్తెల సంతా నము, అక్కచెల్లెండ్రు, వారిభర్తలు, వారి సంతానము, భార్య తల్లిదండ్రులు, అన్నదమ్ములు.

9. స్త్రీలకు : పినతల్లులు,పెదతల్లులు, మేనమామలు, వారి భార్యలు, వారిసంతానము, మాతామహి, మాతామహుడు, పితామహి, పితామహుడు, తల్లిదండ్రులు, మేనత్త, పినతండ్రి, పెదతండ్రి, వారిసంతానము, అన్నదమ్ములు,వారిసంతానము, కుమార్తెలు, అల్లుడు, వారిసంతానము, అక్కచెల్లెండ్రు, వారి సంతానము. వీరికి పక్షిణిపట్టవలెను.ఉపనయనము కాని పురుషు లకు, వివాహంగాని స్త్రీలవిషయములోను పక్షిణి పట్టనవసరము లేదు. స్నానముతో శుద్ధియగును. పినతండ్రి, పెదతండ్రి భార్య కున్ను, పినతల్లి,పెదతల్లి భర్తలకును, సాపత్నీ సోదరీసోదరు లకున్ను, పక్షిణి పట్టనవసరంలేదు. స్నానముతో శుద్ధియగును.

(విశేషాంశములకు ధర్మసింధు మొదలగు గ్రంథములను చూడవలెను.)

10. అశౌచాంతరిత ప్రత్యాబ్దికమునకు కాలము :

ప్రత్యాబ్దికాదులకు జాతాశౌచముగాని,మృతాశౌచముగాని అడ్డువచ్చినచో, స్నానదినమునజరిగింపవలెను.ఆస్నానదినమున శూన్యతిథి అగునెడల ఆనాడు మానివేసి, మరునాడు ప్రత్యాబ్ది కాదులు జరిగించవలెను. ఇట్లే సంవత్సర విమోచనమునకు ప్రథమాబ్దికములకును గూడ జాతశౌచమృతా శౌచములు అడ్డు వచ్చునెడల.స్నానదినమున ముందుగాసంవత్సర విమోకమును, తరువాత ప్రథమాబ్దికమును జరిగించవలెను. స్నానదినమున శూన్యతిథియైన యెడల నాడుసంవత్సరవిమోకమును జరిపించి పరదినమున ప్రథమాబ్దికము జరిపించవలెను. సంవత్సర

విమోకమునకు శూన్యతిథిదోషములేదు. అశౌంచాతరితము కాన ప్పుడు, మృతతిథినాడు తిథిద్వయం సంభవించునెడల మృత తిథికి పూర్వదినమున సంవత్సర విమోకము జరిపించి మృత తిథినాడు ప్రథమ సాంవత్సరికమును జరిపించవలెను. సంవత్సర విమోకమునకు తిథిప్రధానముకాదు.

11. పితామహశ్రాద్ధం : పౌత్రుడు–పితామహి,పితా మహు లకు కర్మచేయవలసి వచ్చునప్పుడు దహనాది సపిండీకరణాం తము ద్వాదశమాసికములను, సంవత్సర విమోకమును, ప్రథమా బ్దికమును మాత్రం చేయవలెను. ద్వితీయాబ్దికము మొదలు ఆబ్దికములు పెట్టనక్కరలేదు.

12. కర్తృనష్టశ్రాద్ధం : పుత్రులులేని పినతండ్రి, పెదతండ్రు లకు, అన్నదమ్ములకు, వీరి భార్యలకును తాను ఆబ్దికాదులు జరిగించవలెను. తన తరువాత, తనకుమారులు జరిగించవలెను. అయితే తనకుమారులు, తన పినతండ్రి, పెదతండ్రులకు జరి గించ నక్కరలేదు. అనగా మూడవతరంవారి ఆబ్దికాదులు జరిగింప నక్కరలేదు.

13. అధికమాసమృతున కాద్యశ్రాద్ధ నిర్ణయము : అధికమాస మృతునకు అధికమాసమందే దహనాది, దశాహాంతమువరకు జరిపించి ఏకదశాహస్సునందు ఆద్యశ్రాద్ధమును, షోడశ శ్రాద్ధ మును ప్రకృతిగా జరిపించి, ద్వాదశాహస్సునందు సాపిండ్యము జరిగించవలెను. నిజమాసమృత తిథియందు, అన్వాద్య మాసిక మును సాధారణవిధిగ జరిపించి, నిజమాసమునందే మాస్యూనే చోన మానసికమితి శాస్త్ర విహితకాలములయందు ఊనమాసిక మును జరిపించవలెను. ద్వితీయ మాసికమును నిజమాసము నకు రెండవ మాసమందు జరిగించవలెను. ఏకదశాహస్సునందు షోడశ సంకల్పమునందు ద్వితీయానుమాసిక"ఆద్యాన్వాధ్యాభ్యాం సహాయుగపదద్యకరిష్యే" యని సంకల్పమును చెప్పవలెను. శేషము ప్రకృతిగ చేయవలెను.

14. అధికమాస త్రైపక్షికాది నిర్ణయము : మృతమాసము నకు ద్వితీయమాసము అధికమాసమయితే అధికమాసములో త్రైపక్షికమును జరిపించవలెను. ఆరవ మాసమధికమాసమైతే అధికమాసమందే ఊనషాణ్మాసికమును జరిగించవలెను.ద్వాదశ మధికమయితే అధికమాసమునందే ఉనాబ్దికమును జరిగించ వలెను. నిజమాసమందు త్రైపక్షికోన షాణ్మాసికో నాబ్దికములు జరిగించకూడదు.

15. అధికమాసమందు ప్రథమాబ్దిక నిర్ణయములు :

అధికమాసములేని సంవత్సరమునందు యొకానొక మాసము నందు మృతినొందిన వారికి తదగ్రిమ సంవత్సరము నందు ఆ మృత మానమధికమైనచో నాయధికమాసము నందే ప్రథమాబ్దికమును జరిగించవలెను. నిజమాసమునందు మరల జరిగించకూడదు.

16. అధికమాస మృతునకాబ్దిక నిర్ణయము : అధికమాస మున మృతినొందినవారికి ఎప్పుడైనను ఆ మృతమాసమధిక మయిన యెడల నా యధికమాసమునందే ఆబ్దికము జరిగించ వలెను. నిజమాసమునందు జరిగించకూడదు.

17. కర్మ చేయునప్పుడు : పదునొకండవ దినమున కర్త భార్యగాని, ప్రేతభార్యగాని ముట్టు జరిగిన యెడల ఆద్యశ్రాద్ధము నకు వృషోత్సర్జనము, రుద్ర గణాఖ్యశ్రాద్ధము ఆద్యమాసికము వీనిని మాత్రము జరిగించవలెను. ఊనాది పంచదశైకోద్దిష్ట శ్రాద్ధ ములు శుద్ధిదినమున (స్నానదినమున) జరిగించవలెను. సపిండీ కరణము స్నానదినమునగాని మరునాడుగాని చేయవలెను. పండ్రెండ్రవ దినమున స్నానమయిన యెడల నాటి మధ్యాహ్న మున రెండవస్నానము చేయించి ఆద్యమాసికాదులను షోడశ శ్రాద్ధములను సపిండీకరణము చేయవలెను. పదమూడవ రోజు స్నానమయితే పండ్రెండవదినమునందే ఆద్యమాసికాది షోడశ శ్రాద్ధములు జరిగించి, పదమూడవదినమున సపిండీకరణ మును, ఊనమాసికమును చేయవలెను.

18. తల్లిదండ్రులు మరణించిన సంవత్సరములో చేయ కూడనిపనులు :తన తల్లిదండ్రులు మరణించిన సంవత్సరములో తనపుత్రులకు, పుత్రికలకు వివాహమును చేయరాదు. తన కుమారులలో ఎవరికైనను భార్యపోయినచో రెండవవివాహము చేయవచ్చును. తనకుగాని, తనసోదరులలో నెవరికిగాని ప్రథమ వివాహము చేయకూడదు. (కొందరు కన్యాదానము చేయవచ్చు నని చెప్పుచున్నారు. కాని ఇది సరియైనదికాదు). యజ్ఞాది క్రతువులనుచేయుట, చేయించుట, పౌరోహిత్యము, లక్ష హోమము, మహాదానాది కామ్యకర్మలు, తీర్థ యాత్ర,శివారాధన, ఉపవాసవ్రతములు,నూతనవ్రతా రంభములు, తీర్థశ్రాద్ధము, గయాశ్రాద్ధము చేయకూడదు. తన కుమార్తెకుగాని, కుమారునకు గాని వివాహము చేయవలసి నంత సంకటపరిస్థితిఏర్పడినచో శాస్త్రవిధిననుసరించి మాసికాదులను అపకర్షచేసి, ఆచరించి వినాయకశాంతిజరిపించి తరువాత వివాహములను చేయ వచ్చును.

అశౌచములు 3 విధములు

1. రజస్వలా శౌచము : ప్రథమ రజస్వలయందు 3 దిన ములు ఆ స్త్రీకి మాత్రము అశౌచముండును. నాల్గవ రోజు స్నానముచేత శుద్ధి అగును.పుణ్యాఃవచనము చేసుకొని సువాసిను లకు తాంబూలం, వాయినము ఇచ్చుటచేత శుభముకల్గును. ప్రతీమాసము రజోదర్శనము పిమ్మట 3 రోజులు ఆ స్త్రీమాత్రమే అశౌచము పాటించవలసి వుండును.

2. జాతా శౌచము : శిశువు పుట్టుక (పురిటి) చేతను కల్గు అశౌచము. శిశువు పుట్టిననాటినుండి 10 రోజులు దేవాలయ దర్శనములు, విశేషపూజలు, పంక్తి భోజనములు మొ॥నవి నిషేధము.

3. మృతాశౌచము : ఎవరి మృతిచేతనైనా కలిగెడి అశౌచము (మైల)మృతాశౌచము అందురు. ఈ వివరములు పైన పేర్కొన బడినవి. ఏటి(సంవత్సర) శూతకముకలవారు నిత్య దీపారాధన చేసుకొనవచ్చును. విశేషమైన పూజలు, వేడుకలు చేసుకొనరాదు.

ఏకవింశతి మహాదోషములు

1.పంచాంగశుద్ధి 2.సూర్యసంక్రమణము 3.లగ్నమునకు పాపషడ్వర్గము 4.భృగుషట్కము 5.కుజాష్టమము 6.గండాంతము 7.పాపకర్తరి 8.చంద్రునిషష్టాష్టమ,వ్యయస్థితి 9.సగ్రహచంద్రదోషము 10.దంపతులకు అష్టమలగ్నము 11.రాశి 12. విషఘటికలు 13.దుర్ముహూర్తము 14.వారదోషము 15.ఖర్జూరచక్రదోషము 16.గ్రహణోత్పాతదూషిత నక్షత్రము 17. క్రూర విద్ధనక్షత్రము 18.క్రూరసంయుతము 19.పాపనవాంశము 20.మహాపాతము 21.వైధృతి యని 21 దోషములు ముఖ్యమైనవి. వీనికి అపవాదములు ముహూర్తచింతామణి,కాలామృతము,జ్యోతిషరత్నమాలాది ముహూర్తగ్రంధములందు వసిష్ఠ-నారదాదిసంహితలందు వివరింపబడినవి.

అమృతాది యోగములు

అమృతసిద్ధి=అసి, సిద్ధి= సి, అ=అరిష్టము, ఉ=ఉత్పాత, మ=మరణం, ప్రబలారిష్ట=ప్ర

	అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్రే	మఖ	పుబ్బ	ఉత్త	హస్త	చిత్త	స్వా	విశా	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్రవ	ధని	శత	పూభా	ఉభా	రేవ
ఆది	సి	ప్ర	అసి	సి	సి	సి	సి	సి	సి	మ	సి	అ	అ	సి	అసి	ఉ	మ	మ	అ	సి	అ	అ	మ	సి	సి	అ	అ
సోమ	సి	సి	మ	అ	అసి	సి	సి	అసి	సి	మ	సి	సి	సి	ప్ర	సి	మ	సి	సి	సి	ఉ	మ	అ	సి	సి	మ	సి	సి
మంగ	అసి	సి	అ	సి	మ	మ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	సి	మ	అసి	ఉ	అసి	ప్ర	అ	అ	సి	మ	మ	అ	సి
బుధ	మ	సి	అ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	అ	సి	సి	సి	సి	అసి	సి	సి	మ	అ	అసి	సి	ప్ర	అసి	అసి	ఉ
గురు	అ	సి	ఉ	మ	మ	అసి	అసి	అసి	అసి	మ	సి	సి	అ	అ	సి	సి	సి	ప్ర	అ	సి	సి	సి	మ	మ	సి	సి	సి
శుక్ర	అ	సి	మ	సి	మ	సి	సి	మ	మ	సి	సి	సి	సి	సి	సి	సి	మ	అ	ప్ర	అ	సి	మ	సి	సి	సి	సి	ఉ
శని	అ	అ	అ	సి	సి	సి	సి	మ	సి	సి	ఉ	మ	అ	అ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	సి	మ	మ	ప్ర	అ

రాశి	ప్రమాణం	పుష్కర ప్ర॥	రాశి	ప్రమాణ	పుష్కర ప్ర॥	రాశి	ప్రమాణం	పుష్కర ప్ర॥
మేషము	4-20 ఘ॥వి	3-02	సింహము	5-20	3-44	ధనుస్సు	5-19	3-41
వృషభము	4-56	2-18	కన్య	5-15	2-27	మకరము	4-43	2-12
మిథునము	5-26	4-21	తుల	5-24	4-19	కుంభము	4-11	3-21
కర్కటకము	5-31	1-17	వృశ్చికము	5-33	1-18	మీనము	4-02	0-56

వివిధ పట్టణములకు దేశాంతర సంస్కార పట్టిక

గ్రామము	మే-తు	వృ-క	మి-సి	కర్క	వృ-మీ	ధ.కుం	మకర
బరంపురం	+30విఘ	+34	+38	+40	+25	+20	+20
విజయనగరం	+16	+13	+20	+21	+14	+12	+10
విజయవాడ	-12	-13	-14	-14	-11	-10	-10
వరంగల్	-24	-22	-23	-22	-25	-25	-6
హైద్రాబాద్	-32	-31	-31	-30	-33	-28	-4
నెల్లూరు	-17	-23	-27	-29	-11	-7	-5
కర్నూలు	-37	-40	-42	-43	-34	-32	-31
అనంతపురం	-4	-47	-50	-53	-37	-33	-31
మద్రాసు	-15	-14	+11	+30	+36	+0	+3
బెంగుళూరు	-42	-15	-58	-61	-38	-26	-23

రాజమండ్రి నుండి ఆయా పట్టణములకు సాయన మేషాది మాసములందు గలుగు దేశాంతర విఘడియలు ధన (+) ఋణ(-)పు గుర్తులలో చూపబడినవి. పై దేశాంతరములు సాయన మాసారంభమునకు అగును. అభీష్ట గ్రామమునకు సమీపమందున్న పట్టణమునకు ఇష్టసాయన మాసమందు చూప బడిన ఋణ ధనములను చేయగా, ఇష్టగ్రామమునకు తిథ్యాదు లగును. పై దేశాంతర విఘటికలను నిమిషములను పంచాంగ మందు చూపబడిన సూర్యోదయ గంటలలో ఋణ ధనముల గుర్తులకు వ్రత్యయముగ సంస్కరించగ స్వస్థలమునకు స్టాండర్డు టైముకు సరిపడు సూర్యోదయ కాలమువచ్చును. అస్తమయ కాలములో ఈ విధంగా చేయరాదు.

హోరాధిపతి చక్రము

గంటలు	ఆదివారము పగలు–రాత్రి	సోమవారము పగలు–రాత్రి	మంగళవారము పగలు–రాత్రి	బుధవారము పగలు–రాత్రి	గురువారము పగలు–రాత్రి	శుక్రవారము పగలు–రాత్రి	శనివారము పగలు–రాత్రి
6 – 7	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ
7 – 8	శుక్ర కుజ	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర
8 – 9	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని
9 – 10	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ	రవి గురు
10 – 11	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ
11 – 12	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి
12 – 1	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర
1 – 2	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ
2 – 3	శుక్ర కుజ	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర
3 – 4	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ	రవి గురు	చంద్ర శుక్ర	కుజ శని
4 – 5	చంద్ర శుక్ర	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ	శని బుధ	రవి గురు
5 – 6	శని బుధ	రవి గురు	చంద్ర గురు	కుజ శని	బుధ రవి	గురు చంద్ర	శుక్ర కుజ

షరా: ప్రతిదినము పగలు12హోరలువుండును. దినప్రమాణం 30ఘ॥(12గం) అయినపుడు హోరాప్రమాణము 1గం అగును. దినప్రమాణము యొక్క హెచ్చుతగ్గులనుబట్టి హోరా ప్రమాణము 5 ని॥ల వరకు మార్పుచెందును. సూర్యోదయం నుండి రమా రమి 1గంట చొప్పున పగలు రాత్రి 12 హోరలు అగును. ఆయా హోరాధిపతులనుబట్టి ఫలం చూడవలెను.

హోరాధిపతి చక్రము

రవి: రాజకీయకార్యక్రమములు,దానములు,కోర్టువ్యవహా రాలు, అధికారులదర్శనము, ఉత్తరప్రత్యుత్తరములు జరుపుట, క్రయవిక్రయములు,ఉద్యోగప్రయత్నములు నూతనోద్యోగము లలోచేరుట, సన్మానముచేయుట, చేయించుకొనుట,దస్తావేజులు అప్పుపత్రములు వ్రాయుటకుమంచిది.

చంద్ర: గృహారంభము, గృహప్రవేశము, ఆభరణములు ధరించుట,నూతనోద్యోగములలోచేరుట. వ్యవసాయారంభము, తోటలువేయుట,స్త్రీసౌఖ్యమునొందుట,గొప్పవారిని చూచుట, నౌకాయానము, వెండి, బంగారము మొ॥నూతన పాత్రలందు భుజించుట,వస్త్ర,ముత్యలోహాదివ్యాపారములుచేయుటకుమంచిది.

కుజ:సాహసకృత్యములు,నిప్పుకొలుములు, యంత్రాగార ములు, శస్త్రచికిత్స, మారణకృత్యములు, అభిచారక్రియ, శత్రువు లపై దండెత్తుట, క్రూరకర్మలు, వధించుటవంటి పనులు చేయ వచ్చును.

బుధ: నూతనవ్యాపారముచేయుట, విద్యాభ్యాసము, ముద్ర ణాది కార్యారంభములు, లేఖనక్రియ, ఆధ్యాత్మికవిద్య నభ్యసిం చుట, వైద్యారంభము, క్రీడలోపాల్గొనుట, ఆటలపోటీలను ప్రారంభించుట,దస్తావేజులు, అప్పుపత్రములు వ్రాయుటకు మంచిది.

గురు: పిల్లలకు సంబంధించిన పనులు, చెవులు కుట్టించుట, నామకరణ, ఉయ్యాలలోవేయుట మొ॥నవి. ప్రభుదర్శనము, దేవతాదర్శనము, యాత్రకుపోవుట, బహుమతినొందుట, శాస్త్రాధ్యయనమును ప్రారంభించుట, నూతనకార్యారంభములు, వివాహము, ఉపనయనము, కొత్తవస్తువులనుకొనుట, నూతన వస్త్రాలంకరణ, అప్పుతెచ్చుట,దేవతాసంబంధమైన సర్వ కార్య ములు, దూరప్రయాణములు, గొప్పవారిఆశ్రయము పొందుట, పుస్తకరచనారంభము, గ్రంథముద్రణ వంటి పనులు చేయ వచ్చును.

శుక్ర: వివాహాది ప్రయత్నములు, సంబంధములు నిశ్చ యించుట, వినోదవస్తువులు కొనుట, ఔషధసేవ, క్రయవిక్ర యములు,పశువులనుకొనుట, స్త్రీలతో పరిచయమునొందుట, నూతనవస్త్రాలంకరణ,సమస్తశుభకార్యారంభములు, యాత్రా దులు,ఋణంచేయుట,ఉద్యోగమందు చేరుటవంటివిమంచిది.

శని : భూమిని విక్రయించుట, మద్యశాలారంభము, నీచవృత్తి, చౌర్యము, అభిచారక్రియ, పొగతోటలు వేయుట, మట్టిపని, ధాన్యము, తిలతైల వ్యాపారంభములు. గానుగవేయుట, దున్న పోతులను కాడికట్టుట చేయుటకు మంచిది.

ఆంధ్రదేశమున వర్జ్య, దుర్ముహూర్తములను మాత్రమే చూడవలయును. రాహుకాలము మొ॥నవి చూడనవసరంలేదు.

గౌరీ పంచాంగము దివా ముహూర్తములు

దిన ప్రమాణమును 8చే భాగించగా ముహూర్త ప్రమాణము వచ్చును.

	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
1	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
2	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
3	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
4	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
5	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
6	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	శుభం	లాభం
7	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
8	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు

రాత్రి ప్రమాణమును 8చే భాగించగా ముహూర్త ప్రమాణము వచ్చును.

	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
1	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
2	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	శుభం
4	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
6	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
7	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

1	2	3	4	5	6	7
ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	మృగ	ఆశ్రేష	హస్త	అనూ	ఉ.షా	శత
భరణి	ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా
కృత్తిక	పున	పూ.ఫ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా
రోహిణి	పుష్య	ఉ.ఫ	విశా	పూ.షా	ధని	రేవ
మృగ	ఆశ్రే	హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి
ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూభా	భర
పున	పూ.ఫ	స్వాతి	మూల	శ్రవణ	ఉ.భా	కృత్తి
పుష్యమి	ఉ.ఫ	విశాఖ	పూ.షా	ధనిష్ఠ	రేవ	రోహి
ఆశ్రేష	హస్త	అనూ	ఉ.షా	శతభిష	అశ్వి	మృగ
మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర
పుబ్బ	స్వాతి	మూల	శ్రవణ	ఉ.భా	కృత్తి	పున
ఉత్తర	విశా	పూ.షా	ధనిష్ఠ	రేవతి	రోహి	పుష్య
హస్త	అనూ	ఉ.షా	శతభిష	అశ్వి	మృగ	అశ్రే
చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భరణి	ఆర్ద్ర	మఖ
స్వాతి	మూల	శ్రవణ	ఉ.భా	కృత్తిక	పున	పూఫ
విశాఖ	పూ.షా	ధనిష్ఠ	రేవతి	రోహిణి	పుష్య	ఉఫ
అనూ	ఉ.షా	శతభిష	అశ్వి	మృగ	ఆశ్రే	హస్త
జ్యేష్ఠ	అభి	పూ.భా	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త
మూల	శ్రవ	ఉ.భా	కృత్తిక	పున	పూ.ఫ	స్వాతి
పూ.షా	ధని	రేవతి	రోహిణి	పుష్య	ఉ.ఫ	విశా
ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్రే	హస్త	అనూ
అభి	పూ.భా	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ
శ్రవణం	ఉ.భా	కృత్తిక	పునర్వ	పూ.ఫ	స్వాతి	మూల
ధనిష్ట	రేవతి	రోహిణి	పుష్యమి	ఉ.ఫ	విశా	పూషా
శతభి	అశ్వి	మృగశిర	ఆశ్రేష	హస్త	అనూ	ఉషా
పూ.భా	భరణి	ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి
ఉ.భా	కృత్తిక	పునర్వ	పూ.ఫ	స్వాతి	మూల	శ్రవ
రేవతి	రోహి	పుష్యమి	ఉ.ఫ	విశా	పూ.షా	ధని

ఆనందాది యోగములు

ఆనందయోగము	15దిన॥లలో	కార్యసిద్ధి
కాలదండయో॥	27ది॥	కార్యసిద్ధి
ధూమ్రయో॥	15ది॥	పనికాదు,సౌమ్మునష్టం
ధాత్రీయో॥	15ది॥	కార్యసిద్ధి
సౌమ్యయో॥	16ది॥	కార్యసిద్ధి,సర్వసౌఖ్యం
ధ్యాంక్షయో॥		కార్యహాని,దుఃఖప్రాప్తి
ధ్వజయో॥	27ది॥	కార్యసిద్ధి,వేశ్యాగమనం
శ్రీవత్సయో॥		లాభం
వజ్రయో॥		కార్యనాశనం,చచ్చినజంతుదర్శనం
ముద్గరయో॥		కలహం,దుష్టశకునం
ఛత్రయో॥	27ది॥	స్త్రీలాభం,కమలదర్శనం
మిత్రయో॥	22ది॥	తీర్థదర్శనం,సన్మిత్రలాభం
మానసయో॥		కార్యలాభం
పద్మయో॥	15ది॥	ఐశ్వర్యము
లంబవియో॥		కార్యవిలంబనం,అపశకునం
ఉత్పాతయో॥		ద్రవ్యనాశనం,అపవకునం
మృత్యుయో॥		హాని,సర్పదర్శనం
కాలయో॥		అవమానం
సిద్ధియో॥	15ది॥	పనియగును,సువాసినీదర్శనం
శుభయో॥	14ది॥లలో	పనియగును
అమృతయో॥		కార్యసిద్ధి వస్త్రలాభం
ముసలయో॥		దుఃఖం
గదాయో॥		చెఱుపుకలుగును
మాతంగయో॥		అశ్వలాభం,బ్రాహ్మణదర్శనం
రాక్షసయో॥		చెడ్డది,మిత్రకలహం
చరయో॥		దుర్వాక్యశ్రవణం
స్థిరయో॥		శుభాశుభమిశ్రమం,కత్తికనిపించును
వర్ధమానయోగము		శివాదర్శనం,ఉత్తమం

లగ్నాంత్య పుష్కరాంత్య కాలములు తెలియజేయు పట్టిక (పుష్కరాంతము=పు.అం)

రవియున్నరాశి	మేష ఘ.వి.	వృష ఘ.వి.	మిధున ఘ.వి.	కర్క ఘ.వి.	సింహ ఘ.వి.	కన్య ఘ.వి.	తుల ఘ.వి.	వృశ్చిక ఘ.వి.	ధను ఘ.వి.	మకర ఘ.వి.	కుంభ ఘ.వి.	మీన ఘ.వి.
మేష పు.అం	3-2	58-42	53-46	48-20	42-49	37-29	32-14	26-50	21-17	15-58	11-15	7-4
మేషాంతం	4-20	60-00	55-4	49-38	44-7	38-47	33-32	28-8	22-35	17-16	12-33	8-22
వృష.పు. అం	6-38	2-18	57-22	51-56	46-25	41-5	35-30	30-26	24-53	19-34	14-51	10-40
వృషభాంతం	9-16	4-56	60-00	53-34	49-3	43-43	38-28	33-4	27-31	22-12	17-29	13-18
మిథున పు.అం.	13-37	9-17	4-21	58-55	53-24	48-4	42-49	37-24	31-52	26-33	21-50	17-39
మిథునాంతం	14-42	10-22	5-26	60-00	54-29	49-9	43-54	38-30	32-57	27-38	22-55	18-44
కర్క పు.అం.	15-59	11-39	6-43	1-17	55-46	50-26	45-11	39-47	34-14	28-55	24-12	20-1
కర్కాటకాంతం	20-13	15-53	10-57	5-31	60-00	54-40	49-25	44-1	38-28	33-9	28-26	24-15
సింహ పు. అం	23-57	19-37	14-41	9-15	3-44	58-24	53-9	47-45	42-12	36-53	32-10	27-59
సింహాంతం	25-33	21-13	16-17	10-51	5-20	60-00	54-45	48-21	43-48	38-29	33-46	29-35
కన్య పు. అం	28-0	23-40	18-44	13-18	7-47	2-27	57-12	51-48	46-15	40-56	36-13	32-2
కన్యాంతం	30-48	26-28	21-32	16-6	10-35	5-15	60-00	54-36	49-3	43-44	39-1	34-50
తులా పు. అం	35-7	30-47	25-51	20-25	14-54	9-34	4-19	58-55	53-22	48-3	43-20	39-9
తులాంతం	36-12	31-52	26-56	21-30	15-59	10-39	5-24	60-00	54-27	49-8	44-25	40-14
వృశ్చి పు. అం	37-30	33-12	28-14	22-48	17-17	11-57	6-42	1-18	58-46	50-26	45-43	41-32
వృశ్చికాంతం	41-45	37-25	32-29	27-3	21-33	16-12	10-57	5-33	60-00	54-41	49-58	45-47
ధను పు. అం	45-28	41-8	36-12	30-46	25-16	19-55	14-40	9-16	3-43	58-24	53-41	49-30
ధనురాంతం	47-4	42-41	37-48	32-22	26-51	21-31	16-16	10-52	5-19	60-00	55-17	51-6
మకర పు. అం	49-16	44-56	40-0	34-34	29-3	23-43	18-28	13-4	7-31	2-12	57-29	53-18
మకరాంతం	51-46	47-27	42-31	33-5	31-34	26-14	20-59	15-35	10-2	4-43	60-00	55-49
కుంభ పు. అం	55-8	50-48	45-52	40-26	34-55	29-35	24-20	18-56	13-23	8-4	3-21	59-10
కుంభాంతం	55-58	51-38	46-42	41-16	35-45	30-25	25-10	19-46	14-13	8-54	4-11	60-00
మీన పు. అం	56-54	52-34	47-38	42-12	36-41	31-21	26-6	20-42	15-9	9-50	5-7	0-56
మీనాంతం	60-00	55-40	50-44	45-18	39-47	34-27	29-12	23-48	18-15	12-56	8-13	4-2

సూచన :- ఈ సారిణిలో నీయబడిన లగ్నాంత్య పుష్కరాంత్య కాలములు సూర్యుడాయా రాసులలో ప్రవేశించిన దినమున కీయబడినవి. ఇష్టదినమునాటి సూర్యోదయకాలిక భుక్తిని తీసివేసినచో ఆ దినమునాటి స్పష్టకాలము వచ్చును. ఉదా:- సూర్యుడు మేషరాశిలో నుండగా వృశ్చికాంతము 41-45 లున్నవి. ఇష్ట దినమునాటి భుక్తి ఘ॥2-0 లు ఉన్నచో ఈ భుక్తిని పై ఘడియలలో తీయగ 39-45 ఇష్టదినమునాటి వృశ్చికాంత్యకాలమగును. ఇట్లే యితరములూహ్యములు. ఈ ఘడియలను గంటలలోనికి మార్చి నాటి సూర్యోదయపు గం॥లకు కలిపినచో మొత్తం గంటలు వచ్చును.

సూచన :- ముహూర్తములను నిర్ణయించుటలో ఎల్లవేళల దోష రహితములైనవి. దృక్సిద్ధపద్ధతివి మంచివి. సందర్భమును బట్టి ముహూర్తములను నిర్ణయించుటలో అల్పదోషములు కూడా లేకుండా చూస్తూ, బహుగుణములు కల ముహూర్తములను నిర్ణయించవలెను. లేని యెడల ముహూర్త సంబంధమైన దోషఫలములు 9 సంవత్సరముల లోపు వరకు, కొన్ని దోషములు శాశ్వతముగాను బాధించును.

శుభముహూర్తములకు యోగ్యములగు తిథివార నక్షత్రలగ్నములను తెలుపు చక్రము ముహూర్తములకు ఏకవింశతి దోషము లుండరాదు. దోషాపవాదములను తెలుసుకొనవలెను. పాపాక్రాంత, పాపవేధ లుండరాదు.

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషాంశములు
నిషేకము	2-3-5 7-10	సో-బు గు-శు	అ-రో-ఉఫ-హ-స్వా-అనూ ఉషా-శ్ర-శత-ఉభా	వృష మిథున కర్క కన్య,తుల,ధ,మీ	లగ్నశుద్ధి-మాఘాది పంచకము శుభము
గర్భాదానము	2-3-5 7-10-13	సో-బు గు-శు	రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-ఉషా-శ్ర-ధ-శత-ఉభా	వృష,కర్క,కన్య తు,ధ,మీ	1,8 శుద్ధి, పంచపర్వములు నింద్యములు
పుంసవము	2-3-5 7-10-13(శు)	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పున,పుష్య,ఉఫ,హ,చి,స్వా అనూ,మూల,ఉషా,శ్ర,ధ,శత,ఉభా,రే	వృష,సింహ మినహా మిగిలిన లగ్నములు	3-4 మాసములు
సీమంతము	2-3-5 7-10-13(శు)	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పున,పుష్య,ఉఫ,హ,చి,స్వా అనూ,మూల,ఉషా,శ్ర,ధ,శత,ఉభా,రే	వృష,సింహ మినహా మిగిలిన లగ్నములు	4-6-8 మాసములు, నవమశుద్ధి
జాతకర్మ	2-3-5 7-10 -13(శు)	సో-బు గు-శు	అశ్వి,రో,పున, పుష్య,ఉఫ,హ,స్వా అనూ,ఉషా,శ్ర,ధ,శత, ఉభా	వృష,మిథు,కర్క,కన్య తు,ధ,మీ	అష్టమశుద్ధిచవి,నవ,పూర్ణిమ అమా,తిథులు నింద్యములు
నామకరణము	2-3-5 7-10-13(శు)	సో-బు గు-శు	అశ్వి,రో,పున,పుష్య,ఉఫ,హస,స్వా అనూ,ఉషా,శ్ర,ధ,శత,ఉభా	వృష,మిథు,కర్క,కన్య తు,ధ,మీ	అష్టమ శుద్ధి 11వ రోజు ఆచారము
ఉయ్యాలలోవేయుట	2-3-5 7-10-13(శు)	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పున,పుష్య,ఉఫ,హ,చి అనూ,ఉషా,ఉభా, రేవతి	వృష,మిథు,కర్క, తు,ధ,మీ	1-3-5 మాసములు అష్టమశుద్ధి
అన్నప్రాశన	2-3-5 7-10-	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పున,పుష్య,ఉఫ,హ,చి అనూ,ఉషా,శ్ర,ధ,శత,ఉభా,రే	వృష,మిథు,కర్క, తు,ధ,మీ	దశమశుద్ధి స్త్రీలకు 5-7-9 మాస॥పురుషులకు 6-8-10మాస
కర్ణవేధ	13(శు) 2-3-5	సో-బు గు-శు	అశ్వి,మృ,పున,పుష్య, ఉఫ,హ,చి అనూ,ఉషా,శ్ర,ధ,శ,ఉభా,రేవతి	వృష,మిథు,కర్క, తు,ధ,మీ	అష్టమ శుద్ధి 6-7-8 మాస॥
కేశఖండన	7-10-13(శు) 2-3-5	సో-బు గు-శు	అశ్వి,మృ,పున,పుష్య,హ,చి,స్వా శ్ర,ధ,శత,రేవతి	వృష,మిథు,కర్క,కన్య తు,ధ,మీ	3సం॥రంఉత్తరాయణపూర్వయామం1వసం॥ లోపుపురుష2,4-6-8-10-12మాస స్త్రీ3-5-7-9-11
అక్షరాభ్యాసము	7-10-13(శు) 2-3-5	సో-బు గు-శు	అశ్వి,పున,పుష్య,హ,చి,స్వా అనూ,శ్ర,రే	వృష,మిథు,కన్య ధ,మీ	5 సం॥ ఉత్తరాయణం అష్టమశుద్ధి
విద్యారంభ	10-11-12 2-3-5	సో-బు గు-శు	అశ్వి,మృ,ఆ,పున, హ,చి,స్వా మూ,శ,ధ,శ,పూర్వాత్రయంపుష్యఆశ్రే	6-4-7-10,5,9ల్లో శుభులున్న లగ్నం	అష్టమశుద్ధి అనధ్యాయాధి దినరహితం
ఉపనయనము	6-11 2-3-5-7	ఆ,సో,బు గు,శు	అశ్వి,మృ,పున,పుష్య,ఉఫ,హ,చి స్వాతి,అనూ,ఉషా,ఉభా,రేవతి	లగ్నచంద్ర పాపగ్రహ రహిత లగ్నము	అస్టమశుద్ధి మంగళ, శనివారములుపనికిరావు కేంద్రకోణములందు శుభులు మంచిది
వివాహము	10బ.ప2-3-5 2-3-5-7	సో,బు,గు,శు ఆది,శని(మ)	రో,మృ,మఘ,ఉత్త,హస్త,స్వా,అనూ మూల,ఉషా,ఉభా, రేవతి	వృష,మిథు,కర్క,కన్య తు,ధ,మీ	సప్తమశుద్ధి
నూతనవస్త్రధారణ	10-11-13 -15 2-3-5	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పున,ఉఫ,హ,చి స్వాతి,అనూ,మూ,శ్ర,ధ,శ,ఉషా,ఉభా	వృష,మిథు,కర్క,కన్య తు,ధ,మీ	తృతీయ శుద్ధి
శంకు-స్తంభ,శిలా ఇష్టకాన్యాసముగృహారంభ	7-10-13 2-3-5-6-7	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పున,పుష్య,ఉత్తరాత్రయ హ,చి,స్వా,అనూ,శ్ర,ధ, శత	వృష,మిథు,ధను మీ,స్థిర రాశులు	4-8 స్థానశుద్ధి
గృహప్రవేశం	10-11-12-13 15 2-3-5-7-10	సో-బు గు-శు	రో,మృ,ఉఫ,చి,అనూ,ఉషా ధని,ఉభా,రేవతి	వృష,మిథు,కన్య తు,ధ,మీ	4,8,శుద్ధి 12 శుద్ధి(మతాం) వృషకలశ చక్రశుద్ధి
కూపారంభం	11-12-13-15 2-3-5-7	సో, గు,శు	రో,మృ,పుష్య,ఉఫ,హ,అనూ పూషా,ఉషా,శ్ర,ధ,ఉభా,శత,రేవతి	కర్క, మకర, మీన	వాయవ్య ఉత్తరఈశాన్యతూర్పు పడమరలందు శ్రేష్ఠము
ప్రయాణము	10-13 2-3-5-7	సర్వ వారములు	అశ్వి,మృ,పున,పుష్య,హ,అనూ,శ్ర మూల, ధ, రేవతి	మేష,వృష,కర్క, కన్య, ధ, మీ	వారశూలలు కూడదు
బీజావాపనము	10-13 2-3-5-7	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పుష్య,ఉఫ,హ,స్వా అనూ	వృష,మిథు,కర్క,కన్య ధ, మీ	విత్తనాలరంగునుబట్టివారమును నిర్ణయించవలెనుఎరుపుకుకుజుడు
వ్యాపారము	10-13 2-3-5-7 10-13(శు)	సో-బు గు-శు	అశ్వి,రో,మృ,పుష్య,హ,చి,అనూ, ఉత్తరాత్రయ రేవతి	వృష,మిథు,కర్క, కన్య తు, ధ, మీ	కుంభము పనికిరాదు1,11 లందు చంద్ర శుక్ర మంచివి

శ్రీ విలంబ నామ సంవత్సర గోచార ఫలములు

మేషం

అశ్వని 4 పా॥ భరణి 4పా॥లు కృత్తిక 1వ పాదము

ఆదాయం - 2 ఖర్చు - 14 ; పూజ్యత - 5 అవమానం - 7

ఈ సంవత్సరం సెప్టెంబరు 25 వరకు గురువు తులారాశి (సప్తమం) యందు అనంతరం వృశ్చికరాశి (అష్టమం) యందు ప్రవేశించును. శని సంవత్సరం అంతా ధనస్సురాశి (నవమం) యందు సంచరిస్తాడు. రాహువు కర్కాటకరాశి చతుర్థంలోను కేతువు మకరరాశి (దశమం) యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలించగాగురువు అనుకూలం తక్కువ. శని సంచారం సాధారణస్థాయి, రాహువు అర్ధాష్టమంలో సరియగుఫలితాలు యిచ్చేవిగ కనపబడటం లేదు. గురువు సంచారం ద్వారా అక్టోబర్ దాకా నష్టాలు రావు. శని సంచారం ద్వారా నష్టాలు రావు కానీ రాహు కేతువుల వలన చిన్న చిన్న ప్రతిబంధకాలు వస్తాయి. గురువు అష్టమ సంచారం యిబ్బందికరము. అష్టమ గురువు యొక్క సహజలక్షణాలు చోరభయము, అగ్నిభయం అధికారుల ద్వారా భయము. శరీరం రూపలావణ్యాలు కోల్పోవడం, మీరు క్రూరంగా మాటలాడడం, భార్యా పుత్రులకు ఆరోగ్యసమస్యలు ఉంటాయి. వీరికి ప్రతిపనిలోను అసంతృప్తి మరియు అశాంతి ఎక్కువగా ఉంటాయి. కొన్నిపనులు స్వబుద్ధితో సాధించుకుంటారు. కొన్ని పనులు యితరుల సహకారంతో చేసుకుంటారు. వీరికి ప్రతి అంశములు ఆలస్యం తప్పని సరిగా చోటుచేసుకుంటుంది. నవమశని లక్ష్యం ప్రభావంచేత సన్నిహితులతో కూడా విభేదాలు పెరుగుతాయి. అందరినీ అనుమానించే లక్షణాలు ఎక్కువ అవుతాయి. అనవసర విషయాలలో కలుగచేసుకోవద్దు. పుణ్యకార్యములు, శుభకార్యములయందు పాల్గొంటారు. పుణ్యక్షేత్ర దర్శనం గురుదర్శనం చేస్తారు. దైనందిన కార్యక్రమాలు కూడా సకాలంలో అవ్వవు. వస్త్రములు తరచుగా చౌర్యా నికి గురి అవుతాయి. దూరప్రాంత ప్రయాణాలు విరమించడం చాలా అవసరం. ఒంటరి సంచారం కూడా చేయకండి. దశమంలో కుజస్తంభన ఫలితాలు,కష్టములు, వ్యాధిబాధ, నీరసము తరచుగా ఉండడం, ఉద్యోగరీత్యా తిరుగుబాటు ఎక్కువగా ఉండడం, జీర్ణ సంబంధమైన బాధలు అయితే లాభములు కూడా ఉంటాయి. కుటుంబ విషయాలు పరిశీలింపగా అంతా చికాకులు ఉంటాయి. పెద్దలు అజాగ్రత్తగా ఉండడం వలన వారి వలన చికాకులు వుంటాయి. పిల్లలు సరిగా ప్రవర్తించకపోవడం, పిల్లల అభివృద్ధి విషయంగా మీరు ఆశించిన తీరు కనబడకపోవడం దృష్ట్యా చాలా చికాకులు ఉంటాయి. ఆరోగ్యవిషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. గత సమస్యలు మరలా తిరిగివచ్చే అవకాశం వున్నది. మరి ముందు జాగ్రత్తలు పాటించకపోతే కొత్త సమస్యలు కూడా రాగలవు. ఆర్థిక విషయములయందు కూడ మీరు శ్రమకు తగిన ఆదాయం అందుకోలేరు. మీ యొక్క ఆర్థిక అభివృద్ధి మందగిస్తుంది. నిల్వలు తీసి ఖర్చుపెట్టి స్థితి వస్తుంటుంది. ఉద్యోగస్తులకు ఈ సంవత్సరం సాధారణ స్థాయి ఫలితాలు అందు తాయి. మరి అభివృద్ధి వుండదు. అలాగే నష్టమూ వుండదు. తోటివారి సహకారం అందదు. తద్వారా పనిఒత్తిడి ఉంటుంది. నూతన వుద్యోగ ప్రయత్నాలలో ఉన్న వారికి ఆశలు ఫలించే కాలము కాదు. ఉన్న ఉద్యోగంలో మార్పులు శ్రేయస్కరం కాదు. వ్యాపారులకు సాధారణ స్థాయి ఫలితాలు అందుతాయి. యిబ్బందులు నష్టాలు, లాభాలు అనేవి ప్రత్యేకంగా ఏమీ వుండవు. శ్రమకు తగిన రీతిగా ప్రతిఫలం అందుకుంటారు. సాధారణస్థాయి ఫలితాలుంటాయి. నూతన వ్యాపార ప్రయత్నా లలో ఉన్నవారికి సరియగు సలహాలు అందవు. ప్రతి పనీ శ్రమయుక్తమౌతుంది. రైతులకు శ్రమ ఎక్కువ సెప్టెంబరు 25 నుండి సానుకూల ఫలితాలు అందుతాయి. వర్కర్స్ ప్రాబ్లమ్ ఉంటుంది. విద్యార్థులకు విద్యావ్యాసంగం మీద దృష్టి మరలుట కష్టము అయితే విద్యానష్టం ఉండదు.

శాంతి : గురురాహు గ్రహములకు శాంతి చేయించండి. రోజూ ప్రదోష కాలంలో శివాలయంలో 11 ప్రదక్షిణాలు చేయుట మరియు పార్వతిదేవి స్తోత్రములు పారాయణ చేయుట ద్వారా శుభములు పెరుగుతాయి.

ఏప్రిల్ : కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపార విషయాలలో జాగ్రత్తలు పాటించాలి. అనవసర ప్రయాణాలు చేస్తూ వుంటారు. డబ్బు ఖర్చు బాగా అవుతుంది. **మే :** ఆర్థిక ఆరోగ్య విషయాలలో బహు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరి మీదా ఆధారపడి ఏ పనీ చేయవద్దు. మీ పనులు చాలా ఆలస్యం అవుతూ ఉంటాయి. **జూన్ :** ఆరోగ్యం ఇబ్బందికరంగా ఉంటుంది. ప్రయాణ ఇబ్బందులు, వాహనాలు రిపేర్లు, పిల్లలు మాట వినకపోవడం వంటి సమస్యలు ఉంటాయి. కొత్త పనులు చేయవద్దు. **జూలై :** దూర ప్రాంత ప్రయాణాలు ఒంటరిగా చేయవద్దు. మానసికంగా అశాంతికి లోనవుతుంటారు. ఎవరి వ్యవహారాలలో కలుగచేసుకోవద్దు. పుణ్యకార్యాలు చేస్తారు. **ఆగష్టు :** ప్రతిపనీ ఆలస్యం అవుతుంది. కుటుంబ సభ్యుల యొక్క వ్యతిరేకత బాగా ఉంటుంది. మితభాషణ చాలా అవసరం. ఆర్థిక కార్యకలాపాలు ఇబ్బందికరం అవుతాయి. **సెప్టెంబర్ :** అలంకరణ, వస్తు, విషయాలలో కొనుగోలు చేసే విషయంలో అధిక ధనవ్యయం అవుతుంది. **అక్టోబర్ :** ప్రతీపని ఆలస్యం అయినా, సానుకూలంగా అవుతుంది. ఎవరి మీదా ఆధారపడి ఏ పనీ చేయవద్దు. ఉద్యోగం, వ్యాపా రం విషయాలలో సొంత నిర్ణయాలు మంచివి. **నవంబర్ :** కొత్త వ్యక్తులు పరిచయం అవుతారు. వ్యాపార విషయంలో ఇబ్బందులు ఉంటాయి. అధికారులు మీ కింద పనిచేసేవారితో ఇబ్బందులు వచ్చే కాలము. **డిసెంబర్ :** ప్రతిపనిలోనూ కుటుంబ సభ్యుల యొక్క కలహప్రదమైన సంఘటనలు మీకు ఆటంకాలను కలుగజేస్తుంది. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ ఉండే కాలము. **జనవరి :** వృధాగా ప్రయాణాలు చేస్తారు. తీర్థ యాత్రలు, పుణ్యకార్యాలు విషయంగా ధనవ్యయం జరుగుతుంది. బంధువుల రాకపోకలు బాగా జరుగుతాయి. వాగ్ధోరణి నియంత్రించు కోవలెను. **ఫిబ్రవరి :** శుభకార్యములలోనూ, పుణ్యకార్యములలోనూ ఎక్కువగా పాల్గొంటారు. స్థానచలన ప్రయత్నాలకు ఈ నెల అనుకూల ముగా ఉన్నది. కొత్త ఋణములు సమయానికి అందవు. **మార్చి :** ఆదాయం బాగున్నా, ఖర్చులు నియంత్రించలేరు. ప్రతి పనిలోనూ ఇతరుల మీద ఆధారపడి సమస్యలు కొనితెచ్చుకొంటారు. కుటుంబ సభ్యులతో కలహాలుపెరుగుతాయి.

ఓం నమో భగవతే తుభ్యం పురుషాయ మహాత్మనే

హరయేద్భుత సింహాయ బ్రహ్మణే పరమాత్మనే 108 సార్లు పారాయణ చేసుకోండి.

వృషభం

కృత్తిక 2,3,4 పా॥ రోహిణి 4పా॥ మృగశిర 1,2పా॥

ఆదాయం - 11 ఖర్చు - 05; పూజ్యత - 1 అవమానం - 3

ఈ సంవత్సరం సెప్టెంబరు25 వరకు గురువు తులారాశి (షష్ఠం) యందు అనంతరం వృశ్చికరాశి (సప్తమం) యందు ఉంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి (అష్టమం) యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి (తృతీయం)లోను కేతువు మకరరాశి (నవమం) యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలిం చగా గురువు సర్వ కాలములందు కూడా అనుకూలము తక్కువగానే గోచరిస్తున్నారు. మరి శనియొక్క ప్రతికూలము అధికము. సాధారణ ముగా అష్టమశని అన్ని విషయాలలో విభేదము అధికముగా యిస్తారు. అంతేకాకుండా సర్వత్రా వ్యవహార విరోధములు యిస్తారు. శరీరంలో ఏదో రోగం ఉన్నది అనే భావనలు కలిగించడం మరి వృధాగా డబ్బు ఖర్చుపెట్టించడం, ప్రాణహాని అనే భయం కలిగిస్తుంటారు. యిక రాహువు వలన మీకు ప్రత్యేకమైన యిబ్బంది సమస్యలు ఉండవు. కావున మీకు కొంత ఉపశమనమే. తరచుగా ప్రయాణ విఘ్నములు వస్తుంటాయి. అలాగే మీరు ఒప్పుకున్న పనులు సరిగా సకాలంలో పూర్తిచేసి యివ్వలేని స్థితి ఉంటుంది. ఈ రాశివారికి స్త్రీలకు పురుషులతోను పురుషులకు స్త్రీలతోను యిబ్బందులు రాగలవు. పెద్దలు, పూజ్యులు, అధికారులు దర్శనం తరచుగా జరుగు తుంటుంది. స్వేచ్ఛా ప్రవర్తనకు ప్రయత్నం చేస్తుంటారు. కానీ బాధ్య తలు అవసరాలు మిమ్మల్ని బంధంలోకి పంపుతుంటాయి. దినచర్య కొంచెం అస్తవ్యస్తంగా నడిచిననూ యిబ్బంది వుండదు. మీకు ఊహాత్మకంగా చోర, అగ్ని, అధికార భయం కలిగి చికాకుపడుతుం టారు. మీ ప్రవర్తనలో గాంభీర్యం కోల్పోవు అవకాశం ఉంటుంది. మీరుచేయని కొన్ని చెడుపనులు మిమ్మల్ని యిబ్బందికి గురు చేస్తాయి. ఈ సంవత్సరం అధికంగా సంచారం చేస్తుంటారు. నవమ రాశిలో కుజస్తంభన ఫలితాంశములు చూడగా ఏ కాలములోను కూడా అన్న వస్త్రములు కూడా సరిగా అమరకపోవడం, శరీరం కృశించడం, అందరిమీద ద్వేషం కలుగుతుంది. స్థాన భ్రష్టత్వం ఉంటుంది. కుటుంబ విషయాలు పరిశీలించగా, భార్యాపిల్లలకు కావలసిన ఏర్పాట్లు చాలా చక్కగా పూర్తి చేస్తుంటారు. అయితే వారి నుండి ఈ సంవత్సరం మీకు మాత్రం ఆశించిన సహకారం ఉండదు. పెద్దల యొక్క ఆరోగ్య విషయంలో ముందు జాగ్రత్తలు పడతారు. తద్వారా సుఖపడతారు. ఆరోగ్య విషయములలో వాత సంంధమైన అనారోగ్యం ఉన్నవారు జాగ్రత్తలు అధికంగా పాటించాలి. అలాగే విశేష చికాకులు రావు కానీ జాగ్రత్తలు పాటించి సుఖపడతారు. ఆర్థిక విషయముల యందు ఆదాయం సాధారణ స్థాయిలో ఉంటుంది. ఖర్చులుమాత్రం మీ పరిధిలో ఉండవు. కొన్ని వృధా ఖర్చులు కూడా ఉంటాయి. అలాగే కొన్ని పాతవి అయిన ధన సంబంధ చికాకులకు పరిష్కారం లభిస్తుంది. అలాగే అవసరానికి కావలసిన సర్దుబాటు జరుగుతుంది. ఉద్యోగస్తులకు మంచి శ్రమ యుక్తమైన కాలము తెలివిగా ప్రతి సమస్య దాటతారు. అయితే ఆశించిన గుర్తింపు రాదు. అధికారుల సహకారం తక్కువ. జాగ్రత్తలు అవసరం. నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి అసలు అనుకూల స్థితి కాదు. సంవత్సరాంతంలో కొన్ని మంచి ఫలితాలు వ్యాపారులకు శనిదోషం వలన వర్కర్స్ ప్రాబ్లమ్ ఎక్కువ అవుతుంది. అంతేకాకుండా మరి పార్టనర్‌షిప్ వ్యాపా రాలలో సమస్యలు రాగలవు. అధికారుల ద్వారా తరచుగా ఒత్తిడికి గురి అవుతుఆరు. నూతన వ్యాపార ప్రయత్నాలలో ఉన్నవారికి అష్టమ శని ప్రభావం చేత అన్ని విషయాలలో చాలా యిబ్బందులుంటాయి. రైతులకు మంచి కాలమే అని చెప్పాలి. శ్రమచేసిన కొద్దీ సత్ఫలితాలు అందుకుంటారు. ప్రథమార్ధం అనుకూలమే షేర్ వ్యాపారులకు అంతటా ఆలోచనలు అమలుచేయు విషయంలో యిబ్బందులు ఎదు రౌతాయి. దూకుడు తగదు. విద్యార్థులకు ఎంత శ్రమ అయినా చేసి మంచి ఫలితాలు అందుకోవాలి అనే కోరిక, దానికి తగిన శ్రమ వృధా కావు.

శాంతి : శని గురు గ్రహములకు శాంతి చేయించండి. నిత్యం "శ్రీరామశ్శరణం మమ" అని చెబుతూ ఆంజనేయస్వామికి 11 ప్రదక్షిణాలు చేయడం అవసరం. రోజూ సంక్షిప్త సుందరకాండ పారాయణ చేయుట ద్వారా శుభం చేకూరుతుంది.

ఏప్రిల్ : వాహనాలు తరచుగా రిపేరుకు వస్తాయి. అనవసరమైన ఖర్చులు పెరుగుతాయి. మొదటి 2 వారాలు కుటుంబ సంబంధమైన చికాకులు ఎక్కువగా ఉండే అవకాశము ఉంది. **మే :** పుణ్యకార్యములు, శుభకార్యముల నిమిత్తం ప్రయాణం చేస్తారు. బంధుమిత్రుల యొక్క రాకపోకలు, అధిక ధనవ్యయం అనవసర వస్తు కొనుగోలు ఉంటుంది అధికారులతో కలహాలు ఉంటాయి. **జూన్ :** మితభాషణ చాలా అవసరము. ఆరోగ్య పరిరక్షణ మీద దృష్టి పెట్టండి. కుటుంబంలోని పెద్దల యొక్క ఆరోగ్య విషయంలో కూడా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. **జూలై :** ప్రతి పనిలోనూ అశాంతి ఉంటుంది. ఉద్యోగ, వ్యాపార విషయాలలో తోటివారు మిమ్మల్ని ఇబ్బంది పెడతారు. ఆర్థిక లావా దేవీలు సరిగా సాగవు. ఋణ సంబంధంగా ఇబ్బందులు ఉంటాయి. **ఆగష్టు :** స్వేచ్ఛా ప్రవర్తన కలిగి ఉంటారు. మీకు సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఆర్థిక వెసులుబాటు ఉద్యోగంలో సౌకర్యం బాగా ఉటుంది. **సెప్టెంబర్ :** ప్రతిరోజూ ప్రతి పనిలోనూ స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక విషయాలు, కుటుంబ వ్యవహారాలు అన్ని అనుకూలంగా ఉంటాయి. **అక్టోబర్:** కుటుంబ సభ్యులతో చికాకులు ఉంటాయి. అయితే ఉద్యోగం, వ్యాపారం విషయంలో, ఆర్థిక విషయాలలో సానుకూల స్థితి ఉంటుంది. ప్రతిరోజూ దూర ప్రాంతాలు ప్రయాణాలు చేస్తుంటారు. **నవంబర్:** చేస్తున్న పనులు వదిలేసి, దూరం వెళ్ళిపోవాలి అనే ధోరణి పెరుగుతుంది. ప్రతీ విషయంలోనూ కూడా అనుకూల స్థితి ఉండదు. ఆర్థిక వెసులుబాటు ఉండదు. **డిసెంబర్ :** పుణ్యకార్యములు చేస్తుంటారు. పుణ్యక్షేత్ర దర్శన, గురువులను దర్శించటం, అలాగే శుభకార్యాలు, పుణ్యకార్యాలలో దృష్టి కేంద్రీకరణ చేస్తుంటారు. చాలా ప్రశాంత జీవితం గడుపుతారు. **జనవరి :** అనుకూలమైన కాలం నడుస్తుంది. ఉద్యోగంలో అభివృద్ధికి అడుగు ముందుకు పడుతుంది. అందరి దగ్గరి నుండి సహకారం ఉంటుంది ఆరోగ్యం, ఆర్థిక విషయాలు బాగుంటాయి. **ఫిబ్రవరి :** ప్రతి విషయంలోనూ కూడా ధనవ్యయం బాగా అవుతుంది. కుటుంబ అవసరాలు, శుభకార్య విషయాలు త్వరగా పూర్తవుతాయి. ఋణసౌకర్యం ఉండదు. **మార్చి :** నూతన పరిచయాలు, తద్వారా కొత్త కార్యక్రమాల మీద ఆలోచన, ఉద్యోగంలో ఒత్తిడి ఆర్థికంగా ఇబ్బందులు ఆరోగ్య విషయాలలో అనుకూలం కుటుంబంలో పెద్దల యొక్క ఆరోగ్య చికాకులు ఉంటాయి.

ఆంజనేయం మహావీరం బ్రహ్మవిష్ణు శివాత్మకం
తరుణార్థ ప్రభోశాంతం శ్రీరామదూతం నమామ్యహం॥
108 సార్లు పారాయణ చేసుకోండి.

మిధునరాశి

మృగశిర 3,4పా॥ ఆరుద్ర పా॥ పునర్వసు 1,2,3పా॥
ఆదాయం - 14 ఖర్చు - 2; రాజపూజ్యం 4 అవమానం - 3

ఈ సంవత్సరం సెప్టెంబరు 25 వరకు గురువు తులారాశి పంచమం యందు అనంతరం వృశ్చికరాశి షష్ఠం యందు ఉంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి సప్తమం యందు సంచరిస్తాడు. సంవత్సర సాముదాయం పరిశీలింపగా శని సంచారం సప్తమంలో సంవత్సరం అంతా అనుకూలంలేదు. సప్తమశని సంచారం ఫలితాలు వ్యాధి బాధలు, దేశాంతరం వెళ్లాలి అనే ధోరణి పెరగడం, ప్రతి పనులు ఆలస్యం అవడం, గొప్పభయము, ధనము అధికంగా వృధా అగును. మానసికంగా ఒత్తిడి ఉంటాయి. గురువు పంచమంలో వుండగా అనుకూల సంచారము ఉంటాయి. అంతేకాకుండా షష్ఠంలో వుండగా యిబ్బందికరము. రాహువు సంపూర్తిగా సంవత్సరం అంతా అనుకూలిస్తారు. కుజ సంచారం స్తంభన కూడా సంవత్సరంలో ప్రత్యేక ప్రభావం చూపుతుంది. కుజుడు తరచుగా చేస్తున్న పనులు వదిలి యితర కార్యముల మీద దృష్టి సాగేలాగా చేస్తారు. మీరు వృత్తి, నివాసములలో స్థానము కోల్పోవు స్థితి. పనులు పాడయ్యే స్థితి ఉంటాయి. ఒంటరిగా దూర ప్రాంత ప్రయాణములు చేయవద్దు. తరచుగా మీరు చేస్తున్న పనులు వదిలి దూరంగా వెళ్ళాలి అనే కోరిక కలుగుతుంది. నియంత్రణతో కూడిన మానసిక వ్యవస్థ మరియు దినచర్య మీకు చాలా యిబ్బంది అవుతాయి. అక్టోబర్ దాకా పుణ్యకార్యములు మరియు శుభకార్యముల యందు పాల్గొనుట ద్వారా కొంత ఉపశమనం అందుకుంటారు. అంతేకాకుండా మీకు సంబంధం ఉన్నాలేకున్నా ప్రతివారి పనిలోనూ దృష్టి కేంద్రీకరించి సహకారం చేస్తూ ఉంటారు. అయితే, గుర్తింపురాదు. కొన్ని సందర్భా లలో ఆనందముగా కూడా వుంటారు. కొన్ని సందర్భాలలో చికాకులు పొందుతుంటారు. మీరు వాగ్ధోరణిని నియంత్రించుకుంటే చాలా వరకు విజయాలు సాధిస్తారు. మీ దినచర్యకు అనుకోని ఆటంకములు ఉంటాయి. అన్న వస్త్రాలు కూడా సకాలంలో అందుతాయి. కుటుంబ విషయాలు పరిశీలింపగా పెద్దల ఆరోగ్య విషయంగా ఖర్చులు పెరుగుతాయి. మీరు మీ బాధ్యతలు చక్కగా నిర్వర్తిస్తారు. అయితే పిల్లల అభివృద్ధి బాగున్నా మీరు సంతృప్తి పడరు. కుటుంబంలో వున్న పాత సమస్యలు ఒక స్థాయికి పెరిగి సానుకూలం అవుతాయి. ఆరోగ్య విషయములలో వాత సంబంధంగాను ఎముక సంబంధంగాను యిబ్బందులు రాగలవు. పాత సమస్యలు కూడా తిరిగి రాకుండా ముందు జాగ్రత్తలు పాటించండి. ఆర్థిక విషయముల యందు ఆదాయం అక్టోబర్ దాకా బాగుంటుంది. ఖర్చులు పరిధిలో లేకున్నా యిబ్బంది ఉండదు. అక్టోబర్ తరువాత ఆదాయము వ్యయము ఋణము మిమ్మల్ని చాలా చికాకు పెడతాయి. అనవసర ఖర్చులు ఎక్కువ. మీకు రావలసిన ఆదాయం ఆలస్యం అవుతుంది ఉద్యోగస్తులకు పనులు ఆలస్యం అవుతాయి. గుర్తింపురాదు. శ్రమ ఎక్కువ. అయితే నష్టంలేని జీవితం ఉంటుంది. మీ పనులు మీరు స్వయంగా చేసుకోవడం ఉత్తమం. వర్కర్స్ యిబ్బంది, నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి అక్టోబర్ వరకు అనుకూలము. తర్వాత కాలము సరిగా లేదు. వ్యాపారులకు ఈ సంవత్సరం కొత్త పెట్టుబడులు, నిర్ణయాలు, లావాదేవీలు ఋణాలు ఇలా అన్ని కోణాలలో చికాకులు ఉంటాయి. పనులు ఆలస్యం అవుతాయి. అయితే నష్టాలు వచ్చే కాలం మాత్రము కాదు. నూతన వ్యాపార ప్రయత్నాలలో వున్నవారికి అనుకూలస్థాయి లేదు అనే చెప్పాలి. జూలై ఆగస్టు నెలలో అనుకూలం రైతులకు శ్రమ ఎక్కువ అవుతుంది. ధనవ్యయం అధికం అనుకున్న వారికి మాత్రం అందదు. షేరువ్యాపారులకు అనవసర ఆలోచనల వలన వాటా ట్రాన్సాక్షన్స్ పాడు చేసుకుంటారు. లాభం తక్కువ. విద్యార్థులకు శ్రమ ఎక్కువ అయిననూ ఆశించిన ఫలితాలు అందుకుంటారు. ప్రశాంతత తక్కువ.

శాంతి : శని రాహు కుజ గ్రహములకు తరచుగా శాంతి చేయించండి. శ్రీమద్భాగవతంలోని వరాహస్వామి స్తోత్రం నిత్యం పఠించండి. తద్వారా సమస్యల నుండి బయటపడతారు. అంతేకాక రోజూ ప్రత్యంగిరా అష్టోత్తరం పారాయణ చేయండి.

ఏప్రిల్ : ప్రతి విషయం అనుకూలంగా ఉన్నా, ఆరోగ్యం సహకారంగా లేకపోవడంతో కొన్ని చికాకులు పడతారు. కుటుంబ వ్యవహారాలు చాలా సానుకూలంగా ఉంటాయి. **మే :** ఋణ సౌకర్యం ఇబ్బందికరం, కుటుంబ విషయాలలో కూడా చికాకులు ఉంటాయి. ప్రతి పనీ గోప్యంగా చేసుకోవడం మంచిది. ఆర్థిక వెసులుబాటు ఉండదు. **జూన్ :** వ్యాపార విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యం ఆర్థికం విషయాలలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధ ప్రదర్శించి జాగ్రత్త పడతారు. దూర ప్రాంతాలు ప్రయాణం చేయవద్దు. **జూలై :** ఋణ సౌకర్యం బాగుంటుంది. అనుకున్న పనులు వేగవంతంగా పూర్తవుతాయి. ప్రతి విషయంలో కూడా సహకరించే వ్యక్తులు ఎక్కువగా ఉంటారు. కుటుంబ సభ్యుల యొక్క ప్రోత్సాహం బాగుంటుంది. **ఆగస్టు :** ఉద్యోగ వ్యాపార విషయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రమోషన్ ప్రయత్నాలకు అనుకూలమైన కాలము. గృహాలంకరణ వస్తువులు కొనుగోలు చేస్తారు. **సెప్టెంబర్ :** కొన్ని వ్యవహారాలు స్నేహితుల ద్వారా పూర్తి చేసుకుంటారు. ప్రతి విషయంలోనూ కూడా అధిక ధన వ్యయం అవుతుంది. అనవసరమైనటువంటి కార్యక్రమాలలో తలదూర్చవద్దు. **అక్టోబర్ :** బంధుమిత్రుల యొక్క రాకపోకలలో మీ యొక్క వాగ్ధోరణికి బాగా నియంత్రించుకోవాలి. ఎవరిమీదా ఆధారపడి ఏ పనిచేయవద్దు. ఆర్థికంగా అనుకూలమైన స్థితి ఉంటుంది. **నవంబర్:** వేగవంతమైన నిర్ణయాలు చేయవద్దు. ప్రతి పనిలోనూ కూడా కలహాలకు అవకాశం వుంది. స్వతంత్ర నిర్ణయాలు అనుకూలి స్తాయి. పిల్లలతో ఇబ్బందులు ఉన్నాయి. **డిసెంబర్ :** మంచి ఆలోచ నలు చేస్తాయి. మీ నిర్ణయాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉం టాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పెరిగే అవకాశం. ఉద్యోగ భద్రత బాగుంటుంది. **జనవరి :** కొత్త ఉద్యోగ ప్రయత్నాలు వేగవంతం అవుతాయి. అన్ని పనులలో కూడా అన్ని విధాలా సానుకూల స్థితి వుంటుంది. కుటుంబ సౌఖ్యం తక్కువ. ఋణ సౌకర్యం తక్కువ. **ఫిబ్రవరి :** ప్రతిపనీ కూడా ప్రారంభంలో చికాకును యిస్తుంది. ఉద్యోగ రీత్యా తిరుగుడు ఎక్కువ అవుతుంది. చివరి వారంలో పనులు సానుకూలమవుతాయి. ప్రతిరోజూ ఇబ్బందులు ఉంటాయి. **మార్చి:** అన్ని పనులు ప్రారంభంలో చికాకులు ఇచ్చి, క్రమేణా లాభదాయకంగా మారుతాయి. బంధుమిత్రుల యొక్క సహకారం బాగుంటుంది అన్ని విషయాలలో కూడా సానుకూల స్థితి ఉంటుంది.

సింహీం సింహముఖీం భగవతః ప్రోత్ఫుల్ల వక్త్రోజ్వాలాం
శూల స్థూల కపాలపాక దమరున్యగ్రాగ్ర హస్తాంబుజాం।
దాంష్ట్రాకోటి నశంకటాస్య కుహలా మార్త నేత్రత్రయీాం
బాలేందుద్యుతి మౌళికాం భగవతీం ప్రత్యంగిరాం భావయే॥
108 సార్లు పారాయణ చేయండి.

కర్కాటకం

పునర్వసు4పా॥ పుష్యమి 4పా॥ ఆశ్లేష 4 పా॥

ఆదాయం - 8 ఖర్చు - 2; రాజపూజ్యత - 7 అవమానం 3

ఈ సంవత్సరం సెప్టెంబరు25 వరకు గురువు తులారాశి చతుర్థం యందు అనంతరం వృశ్చికరాశి పంచమం యందు ఉంటారు. శని వత్సరం అంతా ధనస్సురాశి షష్టం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి జన్మం లోను కేతువు మకరరాశి సప్తమం యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలించగా గురువు సంచారం శని సంచారం చాలా అనుకూలముగా ఉన్నాయి. అందువలన ఎంతటి సమస్యనయినా తేలికగా దాటవేయు లక్షణాలు ఉంటాయి. అయితే రాహువు కేతువు కుజుడు ప్రభావం చేత టెన్షన్‌లు అధికముగా ఉంటాయి అని చెప్పవలసినదే. ప్రతి విషయంలోను ఒత్తిడి ఉంటుంది. జన్మ రాహు లక్షణాలు భార్యపుత్రులతో విరోధము, పార్టనర్స్‌తో విభేదము, అందరినీ అనుమానించడం, అందరిచేత అవమానింపబడడం, తరచుగా వేరే గ్రామాలు సంచరించడం, ఆరోగ్య, బాధ, ద్రవ్యబాధ కష్టములు యిస్తారు. యిలా రాహువు మీకు యిబ్బంది కలిగించినా మీరు ఎలాగ చేయాలి అనుకుంటారో అవి చేసుకుంటూ వెడతారు. రాహువు మోసకారుడు కావున మీ పనులు స్వయంగా చేసుకుంటూ వెళ్ళడం ద్వారా మీరు చాలా లాభాలు అందుకుంటారు. ప్రత్యేకంగా మీ వస్తువులు మరియు మీ వ్యవహారములు యితరుల భరోసా మీద ఆధారం చేయవద్దు. గురుబలంధృష్ట్యా పుణ్యకార్యములు, తీర్థయాత్రలు, ధార్మిక కార్యక్రమములు, సాంఘీక కార్యములు, విజ్ఞాన వినోద కార్యములలో పాల్గొంటారు. అలాగే మీకు ప్రతి విషయంలోను మరియు అందరిమీదా అనుమానములు పెరిగే సందర్భాలు ఎదురౌతుంటాయి. మీ దినచర్యకు యిబ్బంది ఉండదు. ప్రతి విషయంలోను శ్రమచేసి అయినా చివరకు లాభం అందుకుంటారు. ఒకమాట జాగ్రత్తపడితేమంచి కాలం. సప్తమంలో కుజుడు స్తంభించిన కారణంగా భార్య, పుత్ర, బంధువుల ద్వారా భయము, వస్త్రముల వంటి మీ వస్తువులకు నష్టం కలగడం, తెలియని శరీర బాధలుంటాయి. వాహనముల రిపేర్‌లు యిస్తాయి. కుటుంబ విషయాలు పరిశీలింపగా అందరి నుండి సహాయ సహకారములు అందవు. అయితే విద్యుక్త ధర్మం మీరు చక్కగా నిర్వర్తిస్తారు. మీపెద్దల ఆరోగ్యం బాగానే ఉంటుంది. అయితే మీరు ఏదో తెలియని భయాందోళనకు గురి అవుతారు. పిల్లల అభివృద్ధి బాగున్నా వారి విషయంలో కూడా అంతే. ఆరోగ్య విషయములలో పెద్ద స్థాయి యిబ్బందులు రావు. అయితే ప్రత్యేకం మీరు వైద్య సలహాలు తీసుకుంటూ ఉంటారు. మీకు తద్వారా ఖర్చు పెరుగును. ఏదో బాధ ఉందని భావిస్తారు. ఆర్థిక విషయముల యందు ఆదాయం సంవత్సరం అంతా బాగానే ఉంటుంది. అయితే కొంత మోసపోయే అవకాశం వుంది. మీకు ఖర్చులు అనవసర విషయాలలో అధికం అవుతాయి. మరి ప్రతి పనీ అధిక ఖర్చు సూచిస్తుంది. గృహ రిపేర్, వాహన రిపేర్, మీ వాడకం వస్తు రిపేర్ ఖర్చు పెరుగును. ఉద్యోగస్తులకు భద్రత లేదు అనే భావన పెరుగుతుంఇ. మీకు మీ స్థానమునకు యిబ్బంది పెట్టేవారు ఎక్కువ అవుతారు. అయితే ఖచ్చితంగా ఈ సంవత్సరం యిబ్బందులు అసలు రావు. నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్న వారికి ఆశించిన రీతి ఫలితాంశములు అందుతాయి. కానీ ఎక్కువ వ్యాపారులకు మోసపూరిత వాతావరణం ఎదురౌతుంది. మీ ఆలోచనలు శ్రమ బాగుంటాయి. అయితే అనుకోకుండా కొన్ని పొరపాట్లు నిర్ణయాలు జరుగుతాయి. వాటికి యిబ్బందిపడతారు. వర్కర్స్‌తో జాగ్రత్తలు అవసరం. నూతన వ్యాపారం ప్రయత్నాలలో ఉన్నవారికి చాలా విచిత్ర అనుభవాలు ఎదురౌతాయి. అనుకూల కాలం కాదు. రైతులకు ప్రణాళికాబద్ధంగా వ్యవసాయం చేస్తారు కానీ కల్తీ వస్తువుల ప్రభావం మాయా ప్రభావంకు లోనవుతారు. షేర్ వ్యాపారులకు ఓర్పుగా ప్రతి అంశాన్ని పరిశీలించి ముందుకు వెళ్ళండి. దూకుడు నష్టానికి దారియిస్తుంది. విద్యార్థులకు మంచికాలం కాదు. మొండి శ్రమ చేస్తారు. కానీ అధి దైవతమైన ప్రతిబంధకాలు రోజూవస్తాయి.

శాంతి : కుజ రాహుకేతు గ్రహములకు జపం దానం హెూమం చేయించండి. రోజూ శ్వేత పుష్పాలతో జగన్మాత అర్చనచేయండి. దుర్గా సప్తశ్లోకీ పారాయణ శ్రేయస్కరము సంక్లిష్ట చతుర్థీ వ్రతం ఆచరించడం ద్వారా కుజరాహు కేతు సంచార దోషం తగ్గించుకొని ముందుకు వెడతారు.

ఏప్రిల్ : మానసిక చికాకులు అధిగమిస్తారు. తరచుగా మీ గృహ యజమానితో కలహాలు ఉంటాయి. సోమరితనం ప్రతిపని లోనూ ప్రదర్శిస్తారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలం కాదు. **మే:** ప్రయాణ విషయంలో చికాకులు ఉంటాయి. అనుకూలం లేని పనులు కూడా చేస్తూ ఉంటారు. ఆరోగ్య విషంలో బాగా జాగ్రత్తలు పాటిం చాలి. కుటుంబ కలహాలు ఎక్కువ అవుతాయి. **జూన్ :** ప్రతి కార్య క్రమములు అనుకూలంగా, కొన్ని ప్రతికూలంగా నడుస్తు ఉంటాయి. **జూలై :** ప్రతి కార్యక్రమము వేగవంతంగా పూర్తి అవుతూ ఉంటుంది. ఆదాయం , వ్యయం రెండూ పెద్ద స్థాయిలోనే ఉంటాయి. ఋణ సంబంధమైన చికాకులు ఎక్కువగా ఉంటాయి. **ఆగష్టు :** ప్రతి కార్యక్రమం కూడా సానుకూలం చేసే ప్రయత్నంలో శ్రమ ఎక్కువ చేస్తారు. ప్రయాణ విషయంలో చికాకులు ఉంటాయి. ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి ఉంచాలి. **సెప్టెంబర్ :** ఆర్థిక కార్యకలాపాలు కుటుంబ వ్యవహారాలు, ఉద్యోగ విషయాలలో తరచుగా చికాకులు రాగలవు. మితభాషణ చాలా అవసరం. అధికారులతో స్నేహంగా ఉండండి. **అక్టోబర్ :** పనులు వేగంగా పూర్తవుతాయి. అయితే ధనవ్యయం బాగా జరుగుతుంది. పిల్లల యొక్క అభివృద్ధి విషయంలో అనుకూల వార్తలు వింటారు. మీ వ్యవహారాలు అనుకూలము. **నవంబర్ :** మానసిక అశాంతి ఉద్యోగంలో తోటివారి సహకారం అందదు. వ్యాపారస్తులకు అధికారుల బెదద తప్పదు. **డిసెంబర్ :** పుణ్యకార్యక్రమాలు, శుభకార్యక్రమాలు తరచుగా చేస్తారు. అయితే కలహాలకు అవకాశం వుంది. స్థానచలన ప్రయత్నంలో ఉన్నవారికి పనులు వేగవంతం అవుతాయి. **జనవరి :** బంధుమిత్రుల యొక్క రాకపోకలు, ఉద్యోగంలో ఒత్తిడి, వ్యాపారంలో అనుకూలస్థితి, ఆర్థిక వెసులుబాటు బాగుండడం, ఋణసౌకర్యాలు బాగుండడం ఈ నెల విశేషాలు. **ఫిబ్రవరి :** ప్రతిరోజూ నూతనోత్సహంతో ముందుకు వెళుతుంటారు. చికాకు ఇచ్చే కార్యక్రమాలు వదిలివేస్తారు. కేవలం సానుకూల పనులు మాత్రమే చేసుకుంటూ కాలక్షేపం చేస్తారు. **మార్చి :** ఉద్యోగరీత్యా అధిక ఒత్తిడి ఉంటుంది. అయితే తెలివిగా అన్ని రకాల సమస్యలు దాటతారు. మీ పనులు మీరు స్వయంగా చేసుకుంటూ సుఖంగా కాలక్షేపం చేస్తారు.

ఉద్యద్దినద్యుతి మిందు కిరీటాం తుంగకుచాం నయనత్రయయుక్తాం
స్మేరముఖీం పరదాంకుశ పాశాం భీతికరాం ప్రభజే భువనేశీం॥
బ్రహ్మరూపే సదానందే పరానంద స్వరూపిణి।
ద్రుతసిద్ధి ప్రదేదేవి నారాయణి నమోస్తుతే ॥ 108సార్లు పారాయణ.

సింహం

4పా॥ పుబ్బ 4 పా॥ ఉత్తర 1వ పాదము

ఆదాయం-11 ఖర్చు - 11; రాజ్యపూజ్యం-3 అవమానం - 6

ఈ సంవత్సరం సెప్టెంబర్ 25 వరకు గురువు తులారాశి (తృతీయం) యందు అనంతరం వృశ్చికరాశి (చతుర్థం) యందు వుంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి పంచమం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి వ్యయంలోను కేతువు మకరరాశి షష్టం యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలింపగా గ్రహసంచారం అనుకూల స్థితి తక్కువగా ఉన్నది. ప్రతి విషయంలోచాలా జాగ్రత్తలు పాటించాలి. మీ వ్యవహారములు మీరు స్వయంగా చూసుకోవడం మంచిది. ఈ సంవత్సరం అను కూలం తక్కువగా ఉన్నది. శని రాహువులు కూడా అనుకూలించరు. అధిక కాలం కుజగ్రహసంచారం అనుకూలం వలన మంచి ఫలితాలు అందుకోవడం కోసం శ్రమచేయు లక్షణాలు బాగుంటాయి. కుటుంబ సంబంధమైన విశేష దేవల యిలవేల్పుల కార్యక్రమములు చేయుట. జన్మస్థలంలోని దేవతల కార్యములు చేయుట తద్వారా కొంత ఉ పశమనం అందుకుంటారు. వ్యయ రాహువు ప్రభావం నేత్రబాధలు, తరచుగా పనులు వదిలి వెళ్ళిపోవాలి అనేభావన, టార్గెట్ పూర్తి అయ్యేలోపుగా భయము, ప్రతి విషయంలోనూ అధిక ధనవ్యయము ఉంటాయి. అయితే ఈ సంవత్సరం మిగిలిన గ్రహముల సంచారం అనుకూలం దృష్ట్యా సమస్యలు పెరగకుండా జాగ్రత్తలు పడి సమస్యలు లేని జీవితం గడుపుతారు. ఆస్తి తగాదాలు ఉన్నవారు సెటిల్‌మెంట్ ధోరణి ప్రదర్శించడం శ్రేయస్కరము. మీకు నిత్యం మీ కంటే తక్కువ స్థాయివారి వలన యిబ్బందికర వాతావర ణం ఏర్పడుతూ ఉంటుంది. కుజుడు ఆరవ యింటిలో స్తంభన కారణంగా వస్త్ర ధన, ధాన్యలాభం చేకూర్చుడం, కీర్తి ప్రతిష్టలు పెంచడం, మానసిక ఉల్లాసము అధికంగా ఉండడం ప్రతివిష యంలో ప్రమోషన్ అందుతుంది. కుటుంబ విషయాలు పరిశీలిం పగా మీ పెద్దల ఆరోగ్య విషయంగాగానీ, వ్యవహారపరంగా కానీ కొంత భయము, యిబ్బంది ఉంటుంది. పిల్లల అభివృద్ధి సహజంగా బాగానే ఉంటుంది. అలాగే కుటుంబ అవసరాలు తీర్చే విషయముల యందు పెద్దగా ప్రతిబంధకములు ఉండవు. అయితే ఏపని ప్రారంభించాలి అనినా ఆర్థిక వెసులుబాటు ఉండదేమో అనే భము పొందుతారు. నిత్యకృత్యాలకు తగిన ఆర్థిక వెసులుబాటు ఉంటుంది. ఖర్చులు నియంత్రించే ప్రయత్నంలో మీకు శ్రమ అధికం అవుతుంది. ఉద్యోగస్తులకు యిబ్బందులు ఉండవు కానీ మానసిక అశాంతి ఎక్కువ అవుతుంది. కొన్ని పనులు చాలా ధైర్యంగాను కొన్ని పనులు భయంగాను చేస్తుంటారు. నష్టంలేని కాలమే, అయితే జాగ్రత్త అవసరం. నూతన ఉగ్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి ఒత్తిడి ఎక్కువ. కానీ ప్రణాళికాబద్ధంగా సానుకూల ఫలితాలు అందుకుంటారు. వ్యాపారులకు సాధారణ స్థాయి ఫలితాలు అందుతాయి. చేయు ఆలోచనలు జరిగే అమలుకు పొంతన ఉ ండదు. మీకు వృధాగా కాలక్షేపం చేయు రోజులు కూడా వ్యాపారం విషయంగా కొన్ని జరుగుతాయి. నూతన వ్యాపార ప్రయత్నాలలో వున్నవారికి సాధారణ స్థాయి ఫలితాలు అందుతాయి. పనులు పూర్తి అవుతాయి. రైతులకు తెలివి బాగా పనిచేసి సందర్భానుసారంగా పనులు చేసుకొని నష్టాలు లేకుండా కాలక్షేపం చేస్తారు. షేర్ వ్యాపారులకు నష్టాలు వుండవు. కాని వ్యయ రాహు ప్రభావంగా మానసిక ఒత్తిడి ఉంటుంది. విద్యార్థు లకు దృష్టి యితర విషయాల మీదకు పోతూ ఉంటుంది. మంచి సానుకూలమైన కాలం కాదు.

శాంతి : రాహు గురువు గ్రహములకు తరచుగా శాంతి చేయిం చండి. రోజూ ఎరుపురంగు పుష్పాలతో ప్రాతఃకాలములో జగన్మాత అర్చన చేయడం, దక్షిణామూర్తి స్తోత్ర పారాయణ చేయుట శ్రేయ స్కరము. అధిక సందర్భాలలో జీవనదీ స్నానం చేయుటకు ప్రయత్నిం చండి. దుష్ఫలితాలు దూరం అవుతాయి.

ఏప్రిల్ : కుటుంబ సభ్యుల యొక్క ప్రోత్సాహం, వృత్తి విషయంలో అధికారుల ప్రోత్సాహం చాలా గొప్పగా ఉంటుంది. కొన్ని పనులు చాలా వేగంగా పూర్తవుతూ ఉంటాయి. **మే :** ప్రతి పనిలోనూ కూడా మంచి నిర్ణయాలు, మంచి ఫలితాలు అలాగే అందరి నుండి మంచి సహకారం పొందుతూ ఉంటారు. ఆర్థిక లావాదేవీలు బాగుంటాయి. **జూన్ :** ప్రతిపనీ విశేషమైన శ్రమతో పూర్తవుతుంది. ధైర్యయుక్తమైన బుద్ధిని ప్రదర్శిస్తారు. కుటుంబ సభ్యుల యొక్క ప్రోత్సాహం చాలా తక్కువగా ఉంటుంది. ఉద్యోగంలో తోటివారితో కలహాలు ఉంటాయి. **జూలై :** మీ పనులు మీరు స్వయంగా చేసుకోవడం మూలంగా కొన్ని నష్టాలు నివారణ చేసుకోవచ్చు. ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక విషయాలలో సమస్యలు ఉంటాయి. కొత్త ప్రయోగాలు చేయవద్దు. **ఆగష్టు :** పనిముట్లు వాడకంలో గాయాలు అయ్యే అవకాశం ఉంది. ప్రతిపనీ ఒత్తిడితో కూడుకొని పూర్తవుతుంది. మీరు ప్రతి విషయంలో కూడా ఆగ్రహావేశాలకు లోనవుతారు. **సెప్టెంబర్ :** ఉద్యోగం వ్యాపారం విషయంలో కొత్త ప్రయోగాలు చేయవద్దు. **అక్టోబర్ :** ప్రతికోణంలోనూ కూడా ధనవ్యయం అధిక శ్రమ చోటుచేసుకుంటాయి. ఆనందంగా కాలక్షేపం చేసే పరిస్థితిలో కూడా చికాకులు వచ్చి పడుతూ ఉంటాయి. ఎవరినీ నమ్మి ఏ పనీ చేయవద్దు. **నవంబర్ :** ఉద్యోగ వ్యాపార విషయాలు స్వయంగా చూసుకోండి. ఆర్థిక లావాదేవీలు, ఋణ విషయాలలో ఇబ్బందులురాగలవు. పనిముట్ల వాడకంలోనూ, వాహనాల విషయంలోను గాయాలయ్యే అవకాశం ఉంది. **డిసెంబర్ :** అధికారుల ఆగ్రహానికి గురవుతారు. ప్రతిపనీ ప్రారంభంలో చికాకును యిస్తుంది. మాసాంతంలో కాలం అనుకూలంగా ఉంది. ఉద్యోగ వ్యాపార విషయాలలో అభివృద్ధి ఉం డదు. **జనవరి :** కుటుంబం, ఉద్యోగం, వ్యాపార నియమాలలోను మరియు ఆర్థిక లావాదేవీలలోనూ మీకు సంతృప్తికరమైనటువంటి వాతావరణం ఉండదు. ఋణ సంబంధంగా ఇబ్బందులు ఉంటాయి. **ఫిబ్రవరి :** స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు చేస్తారు. అనవసర మైనటువంటి ప్రయత్నాలు కొత్తకార్యక్రమములు మీకు నిత్యకృత్యాలకు ఇబ్బంది ఇస్తుంది. కుటుంబ విషయాలలో అసౌకర్యం ఉంటుంది. **మార్చి :** ఉద్యోగంలో ఒత్తిడి, ఆర్థిక కార్యకలాపాలు సరిగా సాగకపోవడం, కుటుంబములో పెద్దల యొక్క ఆరోగ్య విషయాలలో ఇబ్బందులు ఉండడం, అలాగే ఋణ సంబం ధంగా చికాకులు బాగాయిబ్బందిని కలిగిస్తాయి.

రక్తోత్పల దళాకారం రక్తమాల్యా విభూషితం
రక్తాంబరధరం దేవం ఛాయాక్లిష్ట సమప్రభం ॥
108 సార్లు పారాయణ చేసుకోండి.

కన్యా

ఉత్తర 2,3,4,పా॥ హస్త 4 పా॥లు చిత్త 1,2, పా॥లు
ఆదాయం - 14 ఖర్చు- 2; రాజపూజ్యం-6 అవమానం - 6

ఈ సంవత్సరం సెప్టెంబరు25 వరకు గురువు తులారాశి ద్వితీయం యందు అనంతరం వృశ్చికరాశి తృతీయం యందు ఉంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి చతుర్థం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి లాభంలోను కేతువు మకర రాశి పంచమం యందు సంచరిస్తారు. సంవత్సరం సాముదాయం పరిశీలింపగా గురుసంచారం అక్టోబర్ 11 వరకు బాగుంది. రాహు కేతు సంచారం అనుకూలమే. మరి శని సంచారం మాత్రం అనుకూలం తక్కువగా ఉన్నది. రాహువు లాభంలో సంచారం చేస్తూ చతుష్పాద జంతువుల వలన లాభములు, నిత్యకృత్యములు చాలా అనుకూలంగా సంతృప్తిగా చేసుకోవడం,మానసిక ధైర్యం ఎక్కువ అవ్వడం, అలంకరణ వస్తులాభం భోజన సౌకర్యం అనుకూలంగా ఉంటాయి. గురువు యొక్క సంచారం అక్టోబర్ 11 తరువాత కూడా పెద్దగా యిబ్బందులు కలుగుచేయరు. సాధారణ స్థాయి యిబ్బందులు మాత్రమే కలుగచేస్తారు. భవిష్యత్ మీద ఆశజనించే కాలము. మనము మంచి జరుగుతుంది అనే భావన పెరుగుతుంది. గురు రాహు సంచార ప్రభావం మీకు ప్రతి అంశంలో తెలివితేటలు ప్రదర్శించే అవకాశము ధైర్యము ప్రదర్శించే అవకాశము వస్తుంటాయి. విజయ శాతం ఈ సంవత్సరం ఎక్కువ. పుణ్యకార్యాచరణ ఎక్కువగా చేస్తారు. దైనందిన కార్యక్రమములు చాలా బాగా జరుగుతుంటాయి. మీ ద్వారా యితరులకు, యితరుల ద్వారా మీకు సహాయ సహకారములు బాగా అందుతాయి. సంవత్సరాంతంలో కొన్ని భయాందోళనలు వుంటాయి. మనకు ఏదేని నష్టం వస్తుందేమో అనే బాధ ఎక్కువ ఉంటుంది. కానీ ఈ సంవత్సరం నష్టాలు రావు. ప్రతి కోణములో సానుకూల ఫలితాలు ఉంటాయి. కానీ ఈ సంవత్సరం నష్టాలు రావు. ప్రతి కోణములో సానుకూల ఫలితాలు ఉంటాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. నూతన వాహన అవకాశం వున్నది. కుజుడు పంచమంలో స్తంభన దృష్ట్యా ప్రతి విషయంలోను తాపం కోపం పెరుగుతాయి. నిత్యకృత్యములు కూడ ఆలస్యం అవుతాయి. తెలియక పొరపాట్లు చేయడం, అనుకూల ప్రతికూల విషయాలలో అసంతృప్తి ఉంటుంది. కుటుంబ విషయాలు పరిశీలిం చగా అందరికి మీరు చేయవలసిన ఏర్పాట్లు చక్కగ చేస్తారు. పెద్దలకు పిల్లలకు మీరు చేయవలసిన ప్రతిపనీ చక్కగా చేసుకుంటూ వెడతారు. అయితే సంవత్సరాంతంలో బంధువైరము మరియు కుటుంబ సమస్యలు పునరావృత్తి అయ్యేఅవకాశం ఉన్నది. ఆరోగ్య విషయములలో అభివృద్ధి ఉంటుంది. గత సమస్యలకు పరిష్కారం అందుకుంటారు. కొత్త సమస్యలకు అవకాశం యివ్వకుండా జాగ్రత్త పడతారు. వైద్య సలహాలు పాటించి రక్షణ పొందుతారు. ఆర్థిక విషయముల యందు ఆదాయం స్థిరాస్తులు అలంకరణ వస్తువులు దాన ధర్మాలు ఎక్కువ చేస్తారు. ఉద్యోగస్తులకు మంచి కాలమే కాని అభివృద్ధికి అవరోధం ఉంటుంది. ప్రతి పని ధైర్యంగా చేస్తారు. అడ్డంకులు అలాగే అధిగమిస్తారు. మీ యొక్క పని చివరకు మంచి గుర్తింపునే యిస్తుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలో ఉన్నవారికి నిత్యం మంచి సలహాలు ప్రణాళికలు చెప్పే వ్యక్తులు అందుతారు. శుభం. వ్యాపారులకు ఈ సంవత్సరం చాలా మంచి ప్రోత్సాహకరంగా ఉంటుంది. మంచి వేగంగా నిర్ణయాలు చేయగలుగుతారు. అందరి నుండి సహకారం బాగా అందుతుంది. అన్ని విధాలుగా శ్రేయస్క రంగా ఉంటుంది. నూతన వ్యాపార ప్రయత్నాలలో వున్నవారికి అంతా శుభపరిణామాలే. పని ఆలస్యం కానీ సానుకూలము. రైతులకు అన్నింటిలోను మంచి ఫలితాలు అందుతాయి. పెట్టుబడులు, వ్యవసాయ శ్రమ రాబడి సమతూకమే. షేర్ వ్యాపారులకు మంచి కాలమే. అయితే మధ్య మధ్య కొన్ని మానసిక చాంచల్యము యిచ్చే సందర్భాలుంటాయి.

శాంతి : శని కుజ గ్రహములకు శాంతి చేయించండి. రోజ సంక్షిప్త సుందరకాండ పారాయణ చేయుట ప్రదోషకాలంలో శివ కుటుంబం అంతా వున్న శివాలయంలో పదకొండు ప్రదక్షిణలు చేయుట ద్వారా యింకా మంచి ఫలితాలు పెరుగుతాయి.

ఏప్రిల్ : వేగవంతమైన నిర్ణయాలుచేసి, చాలా నష్టాలు కొని తెచ్చుకుంటారు. మానసికంగా ఒత్తిడి ఎక్కువ అవుతుంది. శారీరకంగా కూడా అనుకూలం తక్కువ. **మే :** తరచుగా ఉష్ణ ప్రకోపానికి గురువుతారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించండి. కుటుంబ సభ్యుల యొక్క ప్రోత్సాహం బాగా ఉంటుంది. గురువుల్ని, పెద్దల్ని దర్శిస్తారు. **జూన్ :** నిత్య కృత్యాలు సరిగా సాగవు. భోజన అసౌకర్యానికి గురవుతారు. ఆరోగ్యం సహకారం తక్కువగా ఉంటుంది. ఉద్యోగ వ్యాపార విషయాలలో అనుకూల స్థితి చాలా తక్కువ. **జూలై :** లాభాలు వుండవు. నష్టాలు ఉండవు. కుటుంబంలోని పెద్దల యొక్క ఆరోగ్యం విషయంలో ధనవ్యయం బాగా సాగుతుంది. అనవసరంగా ప్రయాణాలు చేస్తారు. తరచుగా దుర్వార్తలు వింటారు. **ఆగస్టు :** మీ పనులు ఇతరులకు యిబ్బంది కలిగి, కలహాలకు దారితీస్తుంది. ఉద్యోగ విషయంలో వ్యాపార విషయంలో ఆర్థిక విషయాలలో అనుకూలం తక్కువ. కొత్త ప్రయోగాలు చేయవద్దు. **సెప్టెంబర్ :** మిత భాషణ అవసరం. ఓర్పునేర్పు ప్రదర్శించాలి. ప్రతిపనీ కూడా మాసాంతంలో సానుకూలమవుతుంది. ఉగ్యోగ వ్యాపార విషయాలలో కూడా పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. **అక్టోబర్ :** ప్రతి విషయంలోను కలహాలు ఉంటాయి. ఉద్యోగ విషయంలో ఆందోళన ఎక్కువ ఉంటుంది. కుటుంబ విషయాలలో పనులు చాలా చక్కగా నడుస్తాయి. అనవసర వస్తువులు కొనుగోలు చేస్తారు. **నవంబర్ :** ఆరోగ్యం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ ప్రదర్శిస్తారు. ఉద్యోగం వ్యాపారం విషయాలు అనుకూలంగా ఉంటాయి. శుభవార్త వింటారు. పిల్లల ద్వారా అనుకూల పరిస్థితి ఉంటుంది. **డిసెంబర్ :** దూర ప్రాంత ప్రయాణాలు పుణ్యకార్యములు చేయడం, శుభకార్యములలో పాల్గొనడం, బంధు మిత్రుల యొక్క కలయిక యిలా కాలక్షేపం అవుతుంది. ఈ నెల బహు అనుకూలము. **జనవరి :** ప్రతిపనిలోనూ కూడా ధనవ్యయం బాగా జరుగుతుంది. కోర్టు వ్యవహారలు యిబ్బంది పెడతాయి. యితరుల వ్యవహారములలో తలదూర్చవద్దు. వాహనాలతో జాగ్రత్త **ఫిబ్రవరి :** ప్రతిరోజూ అనుకూల స్థితి ఉంటుంది. ధైర్యయుక్తమైన బుద్ధిని ప్రదర్శిస్తారు. అయితే ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. నూతన ప్రయత్నాలకు దూరంగా ఉండండి. **మార్చి:** ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువ అవుతుంది. వ్యాపారంలో అనుకున్న స్థాయి ఫలితాలు ఉండవు. ఆర్థిక వెసులుబాటు చాలా తక్కువ అని చెప్పాలి.

యాదేవీ మధుకైటభాది దమనీ-యామాహిషోన్మూలినీ।
యాధూమ్రేక్షణ-చండముండ దమనీ యారక్తబీజాశనీ ॥
శక్తిశ్శుంభనిశుంభ దైత్యదమనీ యాసిద్ధి దాత్రీపరా ।
సాదేవీ నవకోటిమూర్తిసహితా మాంపాతు విశ్వేశ్వరీ॥
108 సార్లు పారాయణ చేయండి.

తుల

చిత్త 3,4 పా॥లు, స్వాతి 4 పా॥లు, విశాఖ 1,,3 పా॥లు
ఆదాయ 11 ఖర్చు – 5; రాజపూజ్యత – 2 అవమానం – 2

ఈ సంవత్సరం సెప్టెంబరు25 వరకు గురువు తులారాశి జన్మం యందు అనంతరం వృశ్చికరాశి ద్వితీయం యందు ఉంటారు. శనిసంవత్సరం అంతా ధనస్సురాశి తృతీయం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి దశమంలోను కేతువు మకరరాశి చతుర్థం యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలించగా శని గురువుల సంచారం అనుకూలంగ ఉన్నది. అందువలన చాలామంచి ఫలితాలు చాలా అధికస్థాయిలో అందుతాయి. మానసిక ప్రవృత్తి కూడా చాలా అనుకూలముగానే ఉంటుంది. తృతీయంలో శని ఫలితాలు భార్యాభర్తల మధ్య ప్రేమానురాగములు పెంపొందించడం తద్వారా మానసిక ప్రశాంతత లభించడం. మీ స్వంత బుద్ధి ప్రదర్శన ద్వారా కార్యములు విషయవంతంగా సాధించుకోవడం అలాగే మీరు స్వస్థానం చేరుకోవాలి అనే కోరికను సాధించుకోవడం వంటివి వుంటాయి.గురు రాహువుల సంచారం కూడా పూర్తి అనుకూలం దృష్ట్యా ఈ సంవత్సరం విజయవంత ఫలితాలు చాలా అధికము. కుటుంబ సంబంధమైన యిలవేల్పుల కార్యములు చేయడం, జన్మస్థలంలో వున్న దేవతా కార్యములలో దృష్టి కేంద్రీకరించడం చేస్తుంటారు. అందరితో సహాయ సహకారములు చాలా అధిక స్థాయిలో అందుతాయి. ప్రయత్నం చేసిన ప్రతిపనీ అధికశ్రమ చేసి సాధిస్తారు. సంఘంలో మీరు వున్న సమస్యలు పాతవి తీరడం, ప్రత్యేకంగా మంచి గుర్తింపు రావడం జరుగును. దూర ప్రాంత ప్రయాణాలు ఎక్కువ అవుతాయి. మీ కంటే పెద్ద స్థాయివారికి కూఆ మీరు ఈ సంవత్సరం సలహాలు యిస్తారు. సహకారం చేస్తారు. అలాగే మీ బాధ్యతలు చాలా గౌరవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ అన్ని వస్త్రాలు, దినచర్య కాలవిలంబం లేకుండా జరగడం ద్వారా ఇంకా ప్రశాంతంగా ఉంటారు. కుజుడు చతుర్థంలో స్తంభన దృష్ట్యా దుర్మార్గుల ద్వారా భయం, బంధువైరము, ద్రవ్యనాశనము, రోగబాధ చెప్పాలి కాని మిగతా గ్రహసంచారం దృష్ట్యా అంతా చిన్నస్థాయి అనే చెప్పాలి. కుటుంబ విషయాలు పరిశీలింపగా మీ సలహాలు అందరూ పాటిస్తారు. కుటుంబ సభ్యులు అందరూ మీకు కావలసిన ఏర్పాట్లు సకాలంలోనే చేస్తుంటారు. వీరి సహకారంతోనే ఈ సంవత్సరం చాలా సమస్యలకు పరిష్కారం వెదకడం విజయం సాధించడం జరుగుతుంది. ఆరోగ్య విషయములలో ప్రత్యేక జాగ్రత్తలు డాక్టర్ సలహాలు పాటించి పాత అనారోగ్యములకు సమాధానం అందుకుంటారు. అలాగే కొత్తవి రాకుండా జాగ్రత్తపడతారు. మంచి విధానం అవలంభిస్తారు. ఆర్థిక విషయములయందు ఆదాయం సంవత్సరం అంతా బాగుంటుంది. ఖర్చులు నియంత్రించగలుగుతారు. అలాగే వృధాగా చేయు ఖర్చులు ఈ సంవత్సరం ఆగుతాయి. అది ఒక శుభ సూచకము. పెద్దల ఆరోగ్యం, పిల్లలకు కావలసిన ఖర్చులు ఈ సంవత్సరం తగ్గడం ద్వారా మీకు ధనవృద్ధి ఉంటుంది. ఉద్యోగస్తులకు ఈ సంవత్సరం అంతా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళే అవకాశం వున్నది. తోటి ఉద్యోగులు మరియు మీ అధికారులు మీకు చాలా అనుకూల స్పందన యిస్తారు. అదే లాభం నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి శుభవార్తలు వినే అవకాశం ఉన్నది. కాలము అనుకూలమే. వ్యాపారులకు చాలా మంచి కాలము. మంచి అనుభూతులు ఎదురౌతుంటాయి. శ్రమకు తగిన లాభాలు ఉంటాయి. అన్ని కోణలలోను అందరి నుండి ప్రోత్సాహం బాగా ఉంటుంది. కావలసిన పెట్టుబడులు సమకూరుతాయి. నూతన వ్యాపార ప్రయత్నాలలో ఉన్నవారికి అన్ని కోణాలలోను సానుకూల వాతావరణం ఉంటుంది. రైతులకు జాగ్రత్తలతో కూడి సత్ఫలితాలు అందుతాయి. ఋణసౌకర్యం లేబర్ సహకారం చాలా బాగుంటాయి. షేర్ వ్యాపారులకు అన్ని విషయాలలోను లాభదాయకమే. మంచి ప్రణాళికాబద్ధంగా వ్యాపారం చేస్తారు. విద్యార్థులకు మంచి ప్రయోజన కారి అయిన సలహాలు యిచ్చేవారు దొరుకుతారు మంచి లాభదాయక కాలము.

శాంతి : ప్రత్యేకంగా గ్రహములకు ఈ సంవత్సరం శాంతి అవసరం లేదు. కానీ ఏ దేని యిబ్బందికరంగా అనిపించినప్పుడు నవగ్రహ హెూమం చేయించండి. రోజూ గోపూజ, నవగ్రహ స్తోత్ర పారాయణలు చేయడం ద్వారా సత్ఫలితాలు బాగా అందుతాయి.

ఏప్రిల్ : కుటుంబ సమస్యలు బాగా అధికమవుతాయి. వ్యాపార విషయాలలో జాగ్రత్తలు అవసరం. **మే :** కుటుంబంలోని పెద్దల యొక్క ఆరోగ్య విషయంలో చికాకులు తరచుగా వస్తుంటాయి. మానసిక అశాంతి ఎక్కువగా ఉంటుంది. ఉద్యోగం, వ్యాపారం అనుకూలమే. **జూన్ :** మొండి ధైర్యం ప్రదర్శించి పనులు సానుకూలం చేసుకుంటారు. గ మాసం కంటే చాలా మంచి ఫలితాలు ఉంటాయి. అనుకోని లాభాలు కొన్ని సందర్భాలలో వస్తూ ఉంటాయి. **జూలై:** అనుకున్న విధంగా ద్రవ్యం లభించడం, అధికారుల సహకరించడం, సంఘంలో గౌరవ మర్యాదలు పెరగడం వంటి మంచి ఫలితాలు ఉంటాయి. దూర ప్రాంత ప్రయాణాలు చేస్తారు. **ఆగస్టు :** శుభకార్య ప్రయత్నాలు, పుణ్యకార్య విషయాలలో లాభదాయకమైన ఫలితాలు ఉంటాయి. కుటుంబ సభ్యులతో యిబ్బందులు తరచుగా వుండే అవకాశం ఉంది. పనిముట్లు వాడకంలో జాగ్రత్తలు అవసరం. **సెప్టెంబర్ :** 15వ తేదీ వరకు అనుకూలం వుంది. 15వ తేదీ నుండి యిబ్బందులు పెరిగే అవకాశం వుంది. ప్రత్యేక జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగ,వ్యాపార ఆర్థిక విషయాలు చాలా జాగ్రత్తగా చూసుకోవలసిన కాలం. **అక్టోబర్ :** ఆర్థిక వనరులు ఆరోగ్య విషయాలు అంతా బాగుంటాయి. ఎవరి సలహాలు తీసుకోవద్దు. మీ పనులు మీరు స్వయంగా చేసుకొంటే చాలా మంచి ఫలితాలు ఇస్తాయి. ధనవ్యయం అధికం. **నవంబర్ :** దూరప్రాంత ప్రయాణాలు ఎక్కువ చేస్తూ ఉంటారు. నష్టంలేని జీవితం గడుపుతూ ఉంటారు. దైనందిన కార్యక్రమాలు సరిగా నడవవు. ఉద్యోగ విషయంగా, వ్యాపార విషయంగా మంచి ఫలితాలు ఉంటాయి. **డిసెంబర్ :** ప్రతి పనిలోనూ కూడా ఇతరుల సహకారం అందుతుంది. కొత్త ప్రయోగాలు చేయవద్దు. దైనందిన కార్యక్రమాలు కుటుంబ విషయాలు ఉద్యోగ వ్యాపార విషయాలలో సానుకూల స్థితి ఉంటుంది **జనవరి :** శుభకార్యాలు పుణ్యకార్యాలు విషయంగా ధనవ్యయం బాగా జరుగుతుంది. ప్రతి పనిలోనూ విజయం సాధిస్తారు. విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలు బాగా సాగుతాయి. **ఫిబ్రవరి :** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో నూతన వ్యాపార ప్రయత్నాలలో మంచి వార్తలు వింటారు. దైనందిన కార్యక్రమాలు కుటుంబ విషయాలలో అనుకూల స్థితి ఉంటుంది. **మార్చి :** ప్రతిపనీ కూడా సానుకూలంగా పూర్తి చేసుకోగలుగుతారు. దైనందిన కార్యక్రమాలు కొన్ని అస్తవ్యస్తంగా నడుస్తాయి. ఉద్యోగ విషయాలు, వ్యాపార విషయాలలో కాలం అనుకూలంగా ఉంటుంది.

ఓం నమోభగవతస్మై యత ఏతచ్చిదాత్మకమ్ ।
పురుషాయాది బీజాయ పరేశాయాభిధీమహి ॥
108సార్లు పారాయణ చేసుకోండి.

వృశ్చికం

విశాఖ 4వపా॥ అనూరాధ 4 పా॥లు, జ్యేష్ఠ 4 పా॥లు

ఆదాయం - 2 ఖర్చు-14; రాజపూజ్యం - 5 అవమానం - 2

ఈ సంవత్సరం సెప్టెంబరు25 వరకు గురువు తులారాశి వ్యయం యందు అనంతరం వృశ్చికరాశి జన్మం యందు ఉంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి ద్వితీయం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి నవమంలోను కేతువు మకరరాశి తృతీయం యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలింపగా ఏలి నాటి శని ప్రభావము మరియు గురు రాహు సంచారం సరిగా లేక పోవడము ద్వారా ప్రతి అంశములోను చాలా జాగ్రత్తలు పాటించాలి. ఎవరి వ్యవహారములలోను కలుగచేసుకోరాదు. ఎవరినీ నమ్మి ఏ కార్యములకు శ్రీకారం చుట్టరాదు. ప్రతి విషయంలోను గోప్యము, రక్షణాత్మక ధోరణి చాలా అవసరం. కొత్త ప్రయత్నాలు, ప్రయోగాలు చేయుట కంటే పాత విషయముల మీద దృష్టి కేంద్రీకరణ చాలా అవసరం. ఏలినాటి శని ద్వితీయంలో ఉండగా సంచారం ఎక్కువ ప్రభావం ఉంటుంది. సృజన విరోధం అధికం అవుతుంది. అలాగే చెడు కార్యములకు చెడు విషయాలను వినుటకు ఆకర్షితులవుతారు. గురు రాహు సంచారం సరిగా లేకపోవడం దృష్ట్యా చాలా ఓర్పు సహనం అవసరము. వీలయినంతవరకు మీరు మీ వృత్తి ధర్మం పాటిస్తూ మిగిలిన కాలము అంతా దైవ చింతనతో కాలక్షేపం చేయడం మంచిది. కొత్త కొత్త అనుభూతులు ఎదురవుతాయి. చాలా విషయాలలో ధైర్యంగా ఉంటార. కొన్ని పనులు మీరు తలచగానే పూర్తి అవుతాయి. కొన్ని అంశాలు ఎంత శ్రమ చేసినా పూర్తికావు. అనుకోకుండా స్థిరాస్తి విషయంలో లేదా వాహనాలు విషయంగా మార్పుల కోసం ఆలోచనలు అమలు చేస్తుంటారు. మంచి జీవన శైలికోసం మీరు చేయు ప్రయత్నాలలో అవరోధాలు వస్తుంటాయి. దైనందిన కార్యములలో కూడ అవరోధములు అధికం అవుతాయి. కుజ స్తంభన తృతీయంలో ఉండగా ధనలాభము, ఆరోగ్యసిద్ధి, యిష్ట కార్యసిద్ధి అన్ని విషయాలలో ప్రయత్నలాభము, కుటుంబ సౌఖ్యం, సత్సానుకూలత ఉంటాయి. కానీ స్వల్పమే అవును. కుటుంబ విషయాలు పరిశీలింపగా యిబ్బందులు ఉండవు. సానుకూలం ఉండదు. ఏదో తెలియని చికాకులు ఉంటాయి. ప్రత్యక్ష సమస్యగా ఏదీ వుండదు. పిల్లల అభివృద్ధి వార్తలు అక్టోబరు నుండి బాగా వింటారు. ఏ పెద్దల యొక్క విషయంగా ఆరోగ్యసమస్యలురాగలవు. అది యిబ్బందికరమే. ఆరోగ్య విషయములలో జాగ్రత్తలు పాటించవలసిన కాలమే. అయితే పెద్దస్థాయి యిబ్బందులు రావు. కొత్తప్రతిబంధక ములు వుండవు. చాలా వరకు ముందు జాగ్రత్తలు మీకు శ్రీరామరక్ష అవుతాయి. ఆర్థిక విషయముల యందు ప్రతిపనిలోను ధనవ్యయం అధికం. ఆదాయం శ్రమ ఎక్కువ అవుతుంది. అనవసర ఖర్చులు ఎక్కువ. కొన్ని సందర్భాలలో కొత్త సమస్యలు ప్రారంభం అవుతాయి. కొన్ని సందర్భాలలో పాత సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అయితే లావాదేవీలు మీ పరిధిలో ఉండవు. ఉద్యోగస్తులకు ఆశించిన అభివృద్ధి ఉండదు. మరి నష్టాలు కూడా వుండవు. చాలా విచిత్ర సమస్య ఏమనగా ప్రతి పనిలోను సహాయ సహకారములు యితరులవి అందవు. శ్రమ ఎక్కువ. నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి ఎక్కడా యిబ్బందులు ఉండవు. అన్ని పనులు సానుకూలమే వ్యాపారులకు చాలా అనుభూతులు ఎదురౌతాయి. వ్యాపారం ఉన్నప్పుడు పెట్టుబడులు అందకపోవడం పెట్టుబడులు అందినప్పుడు వ్యాపారం సరిలేక పోవడం వంటివి ఉంటాయి. మానసిక ఒత్తిడి ఎక్కువ నూతన వ్యాపార ప్రయత్నాలలో వున్న వారికి ఏ పనీ సరిగా సాగదు. ఏ నిర్ణయము సరిగా చేయలేరు. రైతులకు మంచి లాభాలు అందుకునే కాలము కాదు గానీ నష్టములు మాత్రం వుండవు. షేర్ వ్యాపారులకు జాగ్రత్తలు అవసరం. సంవత్సరం మొత్తం మీద సాధారణ స్థాయి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులకు ఉత్తీర్ణులయ్యే అవకాశం వున్నది. కానీ ఉత్తీర్ణతా శాతం ఆశించిన రీతిగా వుండదు.

శాంతి : శని రాహు గురు గ్రహములకు శాంతి చేయించండి, నవగ్రహ హెూమము తరచుగా చేయించండి. శివాలయంలో 11 ప్రదక్షిణాలు ప్రదోషకాలములో చేయడం అదే సమయంలో లక్ష్మీ నృసింహ కరావలంబ స్తోత్ర పారాయణ చేయుట ద్వారా దుష్ఫలితాలు దూరం అవుతాయి.

ఏప్రిల్ : కుటుంబ వ్యవహారములలో అనుకూలం తక్కువ. ఉద్యోగం, వ్యాపారం విషయాలలో జాగ్రత్తలు పాటించాలి. దైనందిన కార్యక్రమాలు, ఆర్థిక విషయాలు అనుకూలం తక్కువ. **మే :** ప్రతిపనీ కూడా అధికారుల యొక్క అండదండలతో పూర్తి చేసుకుంటారు. ఈ నెలలో బంధుమిత్రులు యొక్క రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ప్రతివిషయంలోనూ ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తారు. **జూన్ :** శత్రుబాధ బాగా పెరుగుతుంది. మీకు సంబంధించిన విషయములు చౌర్యము నకు గురవుతాయి. కుటుంబంలో భార్యాపుత్రులతో కలహం ఎక్కువ అవుతుంది. **జూలై :** వర్కర్స్‌తో ప్రాబ్లమ్ ఎక్కువగా వుంటుంది. ఆదాయం చాలా తక్కువగా ఉం టుంది. ఖర్చులుబాగా పెరుగుతాయి. ఉద్యోగ విషంలో వ్యాపార విషయంలో వర్కర్స్‌తో అనుకూలం తక్కువ. **ఆగస్టు :** దూరప్రాంత ప్రయాణాలు అధికంగా చేస్తారు. కుటుంబ సభ్యుల యొక్క సహాయ సహకారాలు బాగుంటాయి. మొండి ధైర్యంతో ముందుకు సాగిపోతారు. ప్రతిపనీ విజయవంతమవుతుంది. **సెప్టెంబర్ :** ఆర్థిక ఆరోగ్య విషయాలు కుటుంబ విషయాలు ఉద్యో గ వ్యాపార విషయాలు ప్రత్యేకమైన శ్రద్ధ జాగ్రత్తలతో చేసుకోవలసిన అవసరం ఉంటుంది. దైనందిన కార్యక్రమాలు అస్తవ్యస్తంగా నడుస్తాయి. **అక్టోబర్ :** ఆర్థిక కార్యకలాపాలు సరిగా వుండవు. అలం కరణ వస్తు విషయంగా ఖర్చు పెరుగుతుంది. పనిముట్ల వాడకంలో గాయాలు అవ్వకుండా జాగ్రత్త తీసుకోండి. అసంతృప్తికి బాగా లోనవు తారు. **నవంబర్ :** ప్రతిపనిలోనూ కూడా ధనవ్యయం బాగా జరుగు తుంది. మొండిధైర్యం ప్రదర్శిస్తారు. కుటుంబ సభ్యుల యొక్క ప్రోత్సా హం చాలా తక్కువ. ఋణములు తీసుకున్న చోట అవమానం జరిగే అవకాశం వుంది. **డిసెంబర్ :** చిన్న చిన్న వ్యవహారములలో కూడా అధిక ధనవ్యయం అవుతుంది. ఇతరుల వ్యవహారాలలో కలుగజేసు కొని సమస్యలు కొనితెచ్చుకుంటారు. తరచుగా దూరప్రాంతాలు ప్రయాణం చేస్తారు. **జనవరి :** శుభకార్యాలు, పుణ్యకార్యాలు నిమిత్తంగా చర్చలు జరుగుతాయి. ఉద్యోగం, వ్యాపారం చాలా అను కూలం. విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలు. షేర్ వ్యాపారంలో ఉన్నవారికి అధిక జాగ్రత్తలు అవసరం. **ఫిబ్రవరి :** ఆర్థిక లావాదేవీలు సరిగా సాగవు. విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలు స్థిరాస్థి కొనుగోలు ప్రయత్నాలు, కోర్టు వ్యవహారాలు వీటిలో పాల్గొనే వారికి చికాకులు తప్పవు. **మార్చి :** దైనందిన కార్యక్రమాలు బాగుంటాయి. కుటుంబ విషయాలు బాగుంటాయి. ఆర్థిక ఆరోగ్య విషయాలు నూతన ఉద్యోగ వ్యాపార ప్రయత్నాలు చాలా సానుకూలంగా సాగుతాయి.

శ్రీమన్నృసింహ విభవే గరుడధ్వజాయ
తాపత్రయోపశమనాయ భవౌషధాయ
తృషాణదివృశ్చిక జలాగ్నిభుజంగరోగ
క్లేశవ్యయాయ హరయే గురవే నమస్తే ॥
రోజూ 108 సార్లు పారాయణ చేయండి.

ధనస్సు

మూల4పా॥లు, పూర్వాషాఢ 4పా॥లు ఉత్తరాషాఢ 1వపా॥

ఆదాయం - 5 ఖర్చు - 5; రాజపూజ్యం - 1; అవమానం - 5

ఈ సంవత్సరం సెప్టెంబరు25 వరకు గురువు తులారాశి లాభం యందు అనంతరం వృశ్చికరాశి వ్యయం యందు వుంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి జన్మం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి అష్టమంలోను కేతువు మకరరాశి ద్వితీయం యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలింపగా ఏలి నాటి శని రెండవ భాగం మరియు అష్టమరాహు ప్రభావం చేత కొంచెం చికాకులు ఎక్కువగా కలిగే అంశమే. అయితే గురుబలం ఉన్నదికదా ! అందువలన అక్టోబర్ 11 వరకు ఫరవాలేదు. కానీ అక్టోబర్ 1 వరువాత యిబ్బందులు ఎక్కువగా రాగలవు ఏలినాటి శని జన్మంలో ఉండగా సహజంగా శరీరక తేజస్సు తగ్గిపోవడం, మానసికంగా చాంచల్యం అధికం అవ్వడం, హృదయ సంబంధంగా బాధలు, ప్రతి పనిలో భయము ఆందోళనలు ఎక్కువగా అగుట, బంధుసౌఖ్యం తగ్గుట వంటివి ఉంటాయి. మరి గురువు లాభంలో ఉండగా అక్టోబర్ 11 వరకు పెద్దగా యిబ్బంది తెలియదు కానీ వ్యయగురు అష్టమ రాహు ప్రభావంగా అక్టోబర్ 11 నుండి బహు ఒత్తిడి ఉంటుంది. జాగ్రత్తలు అవసరం. మీరు ప్రతిపనీ సకాలంలో చేయలేని కారణంగా అన్ని సందర్భాలలో అగౌరవం పొందుతారు. అంతే కాకుండా మీరు మీ ప్రాకృత ధర్మం తప్ప మరొక యితర కార్యముల మీద దృష్టి ఉంచకండి. అందరితో మితభాషణ అవసరము. కొన్ని సందర్భాలు అనుకూలముగా మీకు గోచరిస్తు న్ననూ మీరు బాగా శోధన చేయకుండా వాటి జోలికి వెళ్ళవద్దు. సమయపాలన విషయమే మీకు అన్ని అంశాలను పాడు చేస్తుంది. వాహనాలు తరచుగా రిపేర్ యిస్తుంటాయి. కొన్ని పుణ్య కార్యములలో మంచి అనుకూలము ఉంటుంది. దూర ప్రాంత ప్రయాణములు, ఒంటరి ప్రయాణం చేయవద్దు. ద్వితీయంలో కుజుడు స్తంభన ఫలితాలు సాధారణంగా శరీరంలో బలహీనతలు రావడం, మీనఃక్లేశము, ప్రయత్న కార్యములలో భంగము, చెడుకు ఆకర్షితులు అవ్వడం, ధనవ్యయం ఉంటాయి. కుటుంబ విషయాలు పరిశీలింపగా అక్టోబర్ దాకా గురుబలం దృష్ట్యా సమస్యలను దాటు కుంటూ ముందుకు వెడతారు. అయితే అక్టోబర్ తర్వాత చికాకులు తట్టుకోలేని స్థితి రాగలదు. మీ పెద్దలు పిల్లలు తలొక దోవలోను సమస్యలను సృష్టిస్తారు. అనవసర విచిత్ర సమస్యలు రాగలవు. ఆరోగ్య విషయములలో బహు జాగ్రత్తలు అవసరం. తరచుగా యిబ్బందులు రాగలవు. పాత సమస్యలు వున్నవారు జూన్ దగ్గర నుండి కొంత యిబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆర్థిక విషయములయందు ఆదాయము వ్యయము మీ పరిధిలో వుండవు. అక్టోబర్ వరకు ఖర్చు నియంత్రణ లేకపోయినా ఆదాయం బాగుంటుంది. అక్టోబర్ నుండి ఆదాయం కూడా తగ్గుతుంది. మరొక విషయం అనవసర ఖర్చులు, ధననష్టం రాకుండా జాగ్రత్తపడితే అంతా శ్రేయోదాయకమే. ఉద్యోగస్తులకు కూడా ఈ సంవత్సరం పనులు సకాలంలో పూర్తికాకపోవడం తద్వారా అధికారుల ద్వారా ఒత్తిడి పెరగడం జరుగుతుంది. మీకు రావలసిన లాభాలు సౌకర్యాలు సకాలంలో అందవు. నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి శ్రమ ఎక్కువ ఫలితం సానుకూలం కాదు. ఎవరిమీదా ఆధారపడ వద్దు. వ్యాపారులకు బహు జాగ్రత్తలు అవసరం. ప్రధానంగా నమ్మ కంగా మోసం చేయువారు ఎక్కువ. మొండి బాకీలు ఎక్కువ అవు తాయి. అయితే గురుబలం అనుకూలం దృష్ట్యా నష్టాలు రాకుండా కాలక్షేపం చేస్తారు. నూతన వ్యాపార ప్రయత్నాలలో ఉన్నవారికి పనులు ఆలస్యం అవుతాయి. ప్రారంభం 4 మాసాలు అనుకూలము రైతులకు చాలా శ్రమ ఎక్కువ అవుతుంది. అక్టోబర్ దాకా గురు బలం అనుకూలం దృష్ట్యా నష్టాలు ఉండవు. జాగ్రత్త అవసరం. షేర్ వ్యాపారులకు అక్టోబర్ వరకు శ్రమ మరియు లాభాలు ఉం టాయి. అక్టోబర్ నుండి శ్రమ, ఒత్తిడి, నష్టాలు తప్పవు. విద్యార్థులకు ఇతర వ్యాపకాలు పెరుగుతాయి. విద్య మీద దృష్టి తగ్గుతుంది.

శాంతి : శని రాహు కుజ గ్రహములకు ప్రారంభంలోను సెప్టెంబర్ 25తరువాత శని రాహు కుజ గురు గ్రహములకు శాంతి చేయించడం చాలా అవసరం. తరచుగా దుర్గా ఆరాధన మృత్యుం జయ ఆరాధన చేయండి. రోజూ ఆంజనేయస్వామికి 11 ప్రదక్షిణాలు చేయండి. పిప్పలాదకృత శని స్తోత్రం పారాయణ చేయండి.

ఏప్రిల్ : స్వతంత్ర ఆలోచనలతో చాలా లాభాలు ఆదుకుంటారు. దేహంలో బలహీనత ఏర్పడుతుంది. పిల్లలద్వారా, స్నేహితుల ద్వారా చాలా పనులు పూర్తి చేసుకుంటారు. ఆర్థిక వెసులుబాటు బాగుం టుంది. **మే :** తరచుగా ప్రతి పనిని వదిలివేసే ఆలోచనలు వస్తుం టాయి. ఆర్థిక ఆరోగ్య ఉద్యోగ విషయాలలో అనుకూల స్థితి తక్కువ. అభివృద్ధి తక్కువ.మితభాషణ అవసరం. **జూన్ :** కొంచెం అభివృద్ధి లోకి వెళ్ళే అవకాశం వుంటుంది. కుటుంబ విషయాలలో అనుకూలం తక్కువగా వుంటుంది. విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలలో దైనం దిన కార్యక్రమాలలో అనుకూలం తక్కువగా వుండే అవకావం వుంది. **జూలై :** అన్ని పనులలోనూ కూడా ఆలస్యం చోటు చేసుకుంటుంది. ఉద్యోగ వ్యాపార విషయాలలో ఆర్థిక ఆరోగ్య విషయాలలో స్వతంత్ర నిర్ణయాలు అనుకూలం ఉండవు. **ఆగస్టు :** మితభాషన అవసరం. ధైర్యంగా ప్రతిపనీ చేస్తారు. ఉద్యోగ వియంలో వ్యాపార విషయంలో నూతన ఉద్యోగ వ్యాపార ప్రయత్నాలలో కూడా మంచి సహకారం అందుతుంది. **సెప్టెంబర్ :** విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలు, స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలలో మోసపూరితమైన వాతావరణం వెంబడిస్తుంది. కుటుంబ విషయాలు చాలా అనుకూలం. విద్యార్థులకు కాలం అనుకూలం. **అక్టోబర్ :** శ్రమతో కూడుకొని ప్రతిపనీ పూర్తవు తుంది. ఆలస్యంగా కొన్ని నిజాలు మీకు తెలుస్తాయి. కుటుంబ విషయంలో ఉగ్యోగ విషయంలో మంచి ఫలితాలు అందుకుంటారు. **నవంబర్ :** ఆర్థిక వెసులుబాటు చాలా తక్కువ. కుటుంబ పరంగా, ఉద్యోగపరంగా ఇబ్బందులు పెరిగే అవకాశం వుంది. ఆర్థిక వ్యవహా రాలలో ఋణ వ్యవహారాలలో అవమానకర ఘటనలు ఎదురౌతాయి. **డిసెంబర్ :** దూర ప్రాంత ప్రయాణాలు చేయవద్దు. విదేశీ నివాస ప్రయాణ ప్రయత్నాలు స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, కోర్టు వ్యవహా రాలు చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. **జనవరి :** అందరితోనూ ప్రతిపనిలోనూ కూడా కలహాలు వస్తుంటాయి. తెలివిగా సమస్యలు దాటతారు. ఉద్యోగం, వ్యాపారం విషయంలో కూడా అనుకూలస్థితి తక్కువ. **ఫిబ్రవరి :** దైనందిన కార్యక్రమాలు అస్తవ్యస్తంగా నడుస్తాయి. నష్టంలేని జీవితం గడుస్తుంది. నూతన ప్రయోగాలు చేయడానికి అనుకూలమైన కాలం కాదు. కొత్త ఋణములు చేయవద్దు. **మార్చి:** ఉగ్యోద విషయంలో వ్యాపార విషయంలో ఆర్థిక ఆరోగ్య విషయా లలో సాధారణ స్థితి నెలకొని ఉంటుంది. నూతన ప్రయత్నాలకు అనుకూలమైన కాలము కాదు.

కోణస్థః పింగళో బభ్రుః కృష్ణో రౌద్రోంతకోయమః
సౌరిః శనైశ్చరో సుందః పిప్పలాదేనా సంస్తుతః
రోజూ 108 సార్లు పారాయణ చేయండి.

మకరం

ఉత్తరాషాఢ 2,3,4పా॥ శ్రవణము 4పా॥ ధనిష్ట 1,2పా॥
ఆదాయం - 8 ఖర్చు - 14; రాజపూజ్యం - 4 అవమానం - 5

ఈ సంవత్సరం సెప్టెంబర్25 వరకు గురువు తులారాశి రాజ్యం యందు అనంతరం వృశ్చికరాశి లాభం యందు ఉంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి వ్యయం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి సప్తమంలోను కేతువు మకరరాశి జన్మం యందు సంచరిస్తారు. సంవత్సరం సాముదాయం పరిశీలింపగా ఏలినాటి శని ప్రథమభాగము మరియు రాహు ప్రతికూల సంచారం గురు అనుకూల సంచారం దృష్ట్యా ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు అందుతాయి. శని కుజ రాహు సంచారం ద్వారా కష్టనష్టాలు ఎదురౌ తున్నప్పటికీ కేవలం గురుబలం ద్వారా బుద్ధి వికాసం దైవబలం సహకారంతో సమస్యలు దాటగలుగుతారు. మీకు ఏలినాటి శని ప్రథమభాగం ప్రభావం శరీరం, ముఖము తేజస్సు కోల్పోవడం, మానసిక అశాంతి ఏ పనిలోను ఉత్సాహంగా పాల్గొనలేకపోవడం, భోజనం మీద అయిష్టత, అధికశ్రమ వుంటాయి. అయితే గురు ప్రభావం దీనిని విరుద్ధంగా అక్టోబర్ నుండి ఉంటుంది. కొంత సానుకూలము స్వస్థత చేకూరుతుంది. అక్టోబర్ దాకా యిబ్బందులు ఎక్కువగా చూపుతాయి. మీ యొక్క వస్తువులకు నష్టం రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. మీరు చేయు ప్రతిపనీ ముఖ్యులతో మాత్రమే చర్చించండి. గోప్యము చాలా అవసరం. శుభకార్య, పుణ్యకార్య, తీర్థయాత్ర విషయాలలో కూడా అవరోధములు వస్తుంటాయి. అనుకోని అంశాలలో ఖర్చులు ఉంటాయి. మీకు అక్టోబర్ నుండి ప్రతి పనిలోను సహకరించేవారు ఉంటారు. అయినా ప్రతిపనీ స్వయంగా చేసుకోవడమే మంచిది. యితరుల యొక్క వ్యవహారము లలో జోక్యము అనవసరము. సాంఘీక కార్యకలాపాలలో అవమానము జరగకుండా జాగ్రత్తపడండి. జన్మంలో కుజుడు స్తంభించినప్పుడు సహజంగా, జ్వరబాధ తరచుగా రావడం గాయ ములు భార్యాపుత్రులతో కలహాలు, రావడం అప్రయత్నంగా ప్రయా ణం చేయడంవంటివి ఉంటాయి. కుటుంబ విషయాలు పరిశీలింపగా అంతా మిశ్రమ ఫలితాలతో నడుచును. ఎవరూ సరిగా సహకరిం చరు. పిల్లల నుండి మీరు ఆశించిన ఫలితాలు సంతృప్తికరంగా వుండవు. మరి పెద్దల యొక్క విషయం యిబ్బందికరము. మీకు పాత ఆరోగ్య సమస్యలు తిరగబెట్టే అవకాశం వున్నది. ఆరోగ్య విషయ ములలో చాలా జాగ్రత్తలు పాటించాలి. చిన్న విషయం కూడా పెద్ద స్థాయిగా వైద్యం చేయించుకోండి. అలసత్వం ప్రమాద. స్వంత వైద్యం వద్దు. గాయములు అవుతాయి. ఆర్థిక విషయముల యందు ఆదాయం అందకముందే ఖర్చులు వస్తుంటాయి. ఆదాయము ఋణము ఖర్చు ఒక పద్ధతి లేకుండా వుండడం దృష్ట్యా మీకు సాను కూలం లేని కారణంగా అక్టోబర్ దాకా చికాకుపడతారు. అక్టోబర్ తర్వాత వాటిని ఒక దిశగా సాధిస్తారు. ఉద్యోగస్తులకు ప్రత్యేక జాగ్ర త్తలు పాటించాల్సిన కాలము మరి ప్రతిపనీ స్వయంగా చూసుకొంటూ మీ దగ్గరి వర్కర్స్, తోటివారు, అధికారులు అందరూ కూడా సహ కారం చేయరు అని సూచన నూతన ఉద్యోగ ప్రయత్నాలలో వున్నవారికి ఎవరి మీదా ఆధారపడవద్దని ఎవరినీ నమ్మి కార్యం చేయవద్దని సూచన. వ్యాపారులకు అధిక జాగ్రత్తలు అవసరం. ప్రతి పనిలోను మానసిక ఒత్తిడి, కార్యవిలంబం రెండూ మిమ్మల్ని యిబ్బంది పెడతాయి. అయితే గురుబలం దృష్ట్యా నష్టాల నుండి బయటపడ తారు. నూతన వ్యాపార ప్రయత్నాలలో ఉన్నవారికి మంచి ఆలోచనలు సహకారము అందిననూ మందగమన ఫలితాలే రైతులకు గురుబలం దృష్ట్యా మంచి లాభాలు వస్తాయి. కానీ బహుశ్రమ, మోసపూరిత వాతావరణం ఉంటాయి. షేర్ వ్యాపారులకు ఈ సంవత్సరం లాభాలు అందుతున్నప్పటికీ ఆలోచనా తీరు తరచుగా మారుతుంటుంది. విద్యా ర్థులకు శ్రమ ఎక్కువ శ్రమకు తగిన ఫలితాలు అందవు మరి ఒత్తిడికి లోనవుతారు.

శాంతి : రాహు శని గ్రహములకు శాంతి అవసరము. రోజూ సంక్షిప్త సుందరకాండ పారాయణ దుర్గా సప్తశ్లోకీ పారాయణ చేయండి. ఎర్రటి పుష్పాలతో జగన్మాత అర్చన నిత్యం చేయండి. భువనేశ్వరీ స్తోత్ర పారాయణ చేయండి. గజేంద్రమోక్షం ఘట్టం పారా యణ చేయండి.

ఏప్రిల్ : ప్రతిపనీ ఓర్పుతో, నేర్పుతో చేసుకొని వెళుతుంటారు. వ్యాపారం చేసే స్థలంలో యజమానితో కలహం తప్పదు. దూరప్రాంత ప్రయాణాలు చేయవద్దు. ఆరోగ్య విషయం జాగ్రత్త. **మే :** కుటుంబ విషయాలలో కూడా అనుకూల వాతావరణం ఉంటుంది. పుణ్య కార్యాలు,శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయాలలో ధనవ్యయం బాగ జరుగుతుంది. **జూన్:** ఉ ద్యోగం, వ్యాపారం అనుకూల స్థితి తక్కువ. ఆరోగ్యస్థితిలో ప్రత్యేక మైన జాగ్రత్తలు పాటించండి. నేత్రములకు సంబంధించి ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. అవమానకరమైన వాతావరణ తరచుగా వుం టుంది. **జూలై :** తరచుగా బుద్ధిమాంద్యమునకు గురౌతుంటారు. విద్యార్థులకు విద్యాభంగం, అకాలంలో భోజనం చేయవలసి వస్తుంది. ఆరోగ్యవిషయంలో అనుకూలం తక్కువగా ఉంటుంది. **ఆగస్టు:** మోస పూరితమైన వాతావరణం తరచుగా మీ వెంబడి వుంటుంది. కుటుంబ వ్యవహారములలో ఆర్థిక ఆరోగ్య వ్యవహారాలలో చాలా జాగ్రత్తలు పాటించాలి. మితభాషణ ఓర్పు చాలా అవసరము. **సెప్టెంబర్ :** అందరూ సహకరిస్తున్నట్టే ఉంటారు. కానీ కలహములు తప్పవు. నిత్యకృత్యాలు ఆలస్యమవుతాయి. కొత్త కార్యక్రమాలలో అనుకూలం తక్కువ. ఉద్యోగ భద్రత కూడా తక్కువ. **అక్టోబర్:** కుటుంబ సభ్యుల ప్రోత్సాహం బాగుంటుంది. చాలా సమస్యలకు పరిష్కారాలు వెతుకుతారు. ఆరోగ్యం అనుకూలం తక్కువ. అప్రయ త్నంగా ప్రయాణములు చేయవలసి వస్తుంది. **నవంబర్:** వాహన విషయంగా చికాకులు ఉంటాయి. ఆర్థిక లావాదేవీలు, ఋణ విషయా లలో మంచిఫలితాలు ఉంటాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. **డిసెంబర్ :** దైనందిన కార్యక్రమాలు కుటుంబ విష యాలు. ఉద్యోగ వ్యాపార విషయాలు ఆర్థిక ఆరోగ్య విషయాలలో చాలా మంచి ఫలితాలు అందుతాయి. ఆనందంగా కాలక్షేపం చేస్తారు. **జనవరి :** పుణ్యకార్యాలు శుభకార్యాలు దూరప్రాంత ప్రయాణాలు గురువుల యొక్క దర్శనం బంధుమిత్రుల యొక్క కలయిక యిలా చాలా ఆనందంగా ఈ నెల అంతా గడిచిపోతుంది. **ఫిబ్రవరి :** ఉ ద్యోగ వ్యాపార విషయాలలో అనుకూల స్థాయి ఫలితాలు అందవు. ఆర్థిక లావాదేవీలు ఆరోగ్య విషయాలలో సంతృప్తికరమైన వాతావర ణం ఉండదు. పిల్లల వలన యిబ్బందులు ఉంటాయి. **మార్చి :** ఉ ద్యోగ విషయంగా ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. మానసిక అశాంతి తరచుగా ఉంటుంది. ఆర్థిక ఆరోగ్య విషయాలలో ప్రత్యేక మైన జాగ్రత్తలు పాటించాలి.

శక్తిహస్తం విరూపాక్షం శిఖివాహనం షడాననం
దారుణం రిపురోగఘ్నం భావయే కుక్కుటధ్వజం
రోజూ 108 సార్లు పారాయణ చేసుకోండి.

కుంభం

ధనిష్ఠ 3,4పా॥ శతభిషం 4పా॥ పూర్వభాద్ర 1,2,3పా॥

ఆదాయం - 8 ఖర్చు - 14; రాజపూజ్యం - 7 అవమానం - 5

ఈ సంవత్సరం సెప్టెంబర్25వరకు గురువు తులారాశి నవమం యందు అనంతరం వృశ్చికరాశి దశమం యందు వుంటారు. శని సంవత్సరం అంతా ధనస్సురాశి లాభం యందు సంచరిస్తారు. రాహువు కర్కాటకరాశి షష్ఠంలోను కేతువు మకరరాశి వ్యయం యందు సంచరిస్తారు. సంవత్సర సాముదాయం పరిశీలింపగా గురు శని రాహువులు అందరూ అనుకూల ఫలితాలు యిచ్చేవిగావున్నాయి. చాలామంది జీవనం సాగుతుంది. వ్యయంలో కుజస్తంభన దృష్ట్యా రావలసిన చెడుఫలితాలు కూడా ఈ సంవత్సరం కనబడవు. అంతే కాదు ధర్మకార్యాచరణ పుణ్యకార్యాచరణల మీద దృష్టి పెరగుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతుఆయి. క్షణం వృధా చేయ కుండా శ్రమచేసిన ఎడల పాత సమస్యలకు పరిష్కారములు దొరుకు తాయి. కొత్త ప్రణాళికలకు కావలసిన ఉపకరణాలు సమకూర్చుకోవ డంలో కృతకృత్యులు అవుతారు. లాభంలో శని సంచారం ఫలితాలు ధనలాభములు, ఆరోగ్యసిద్ధి, భార్యాపుత్రులు ఆరోగ్యంగా ఉండుట మానసిక శాంతి, ఇష్టార్థసిద్ధి రాహుగురువులు కూడా యిదే స్థాయి ఫలితాలు యిస్తారు. అందువలన కుజస్తంభన పెద్దగా ప్రభావం చూపదు. సంతృప్తికరమైన జీవితం సాధిస్తారు. పట్టుదలతో ప్రతి విషయంలో విజయశాతం పెంచుకుంటారు. బంధువులు స్నేహంగా మారతారు. ప్రతి కార్యములో సహకరించేవారు ఎక్కువగా ఉంటారు. ప్రతిరోజూ ప్రతి విషయం సానుకూలం అవడం ద్వారా మీ జీవన శైలి ఆరోగ్యకరంగా వుంటుంది. దూరం అయిన జనం దగ్గర అవు తారు. తీర్థయాత్రలు చేస్తారు. కొత్త కార్యములకు శ్రీకారం చుడతారు. మరి మీ యొక్క ఆలోచనా తీరు యితరులకు కూడా బాగా సహకారం అవుతుంది. ఒక గొప్ప జీవితం గడుపుతారు. అభివృద్ధి ఎక్కువ. సహజంగా వ్యయంలో కుజుడు స్తంభనలో వుండగా దేశాంతర వాసము చేయుట. ఆరోగ్య ఇబ్బందులు రావడం, బంధుద్వేషము కలుగుట, శరీరబాధ, అపనిందలు ఉండాలి. అయితే తక్కువ కుటుంబ విషయాలు పరిశీలింపగా అందరి నుండి సహకారం బాగా వుంటుంది. భార్యాపుత్రులల ఆరోగ్యం బాగా ఉండడం, వారితో మీకు, మీతోవారికి స్నేహపూర్వక సంచారం వుంటుంది. మరి పెద్దల ఆరోగ్యస్థితి బాగుంటుంది. పిల్లల యొక్క అభివృద్ధి వార్తలు వింటారు. తద్వారా శుభము ఆరోగ్య విషయములలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించి మీరు చాలా ఆనందంగా వుంటారు. ఆరోగ్య ఇబ్బంది గతనుండి వున్నవారు కూడా ఈ సంవత్సరం వాటిని సరిచేసుకోగలుగుతారు. మంచి వైద్యం అందును. ఆర్థిక విషయ ములయందు ఆదాయం బాగుంటుంది. ప్రధానంగా ఖర్చులు నియం త్రించ గలుగుతారు. అలంకరణ వస్తువులు గృహోపకరణములు స్థిరాస్తులు వంటివి చేకూర్చుకునే దిశగా ఆలోచనలు చేస్తారు. మీరు సమృద్ధిగా ఉ ంటూ భవిష్యత్తుకు కావలసిన ఏర్పాట్లు చేసుకోగలరు. ఉద్యోగస్తులకు వర్కర్స్ మీ కింద పనిచేయువారి సహకారం చాలా బాగా ఉంటుంది. తద్వారా ఈ సంవత్సరం ఎక్కువ శాతం అనుకూల ఫలితాలు పెంచుకుంటూ ముందుకు వెడతారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి కాలం సరియగు విధానంలో ఉన్నది. అక్టోబర్‌లోపు శు భపరిణామం, వ్యాపారులకు కాలం బహు అను కూలము. వీరికి ఆర్థిక వనరులు చేకూరు విషయంలోను, వర్కర్స్‌తో సహకారం విషయంలోను అధికారుల నుండి ప్రోత్సాహం విషయం లోను లాభదాయక ఫలితాలు ఉంటాయి. నూతన వ్యాపార ప్రయ త్నాలలో ఉన్నవారికి అంతా ప్రోత్సాహక అంశములతో కాలం నడ చును. రైతులకు కూడా శ్రమకు తగిన ఫలితాలు అందుతాయి. మంచి అభివృద్ధి, మంచి లాభాలు అందుతాయి. షేర్ వ్యాపారులకు కూడా లాభదాయక ఫలితాలు అందుతాయి. నూతనోత్సాహంతో రోజూ వ్యాపారం చేస్తారు. విద్యార్థులకు అంతా మంచికాలమే అయితే మధ్యమధ్య కొంత అవాంతరములు వస్తుంటాయి.

శాంతి : తరచుగా కుజగ్రహముకు శాంతి చేయించండి. మరి సుబ్రహ్మణ్య ఆరాధన కూడా తరచుగా చేయడం మంచిది. గోపూజ, నవగ్రహపూజ చేయుట ద్వారా చాలా మంచిఫలితాలు పెరుగుతాయి. అంతేకాకుండా తెల్ల జిల్లేడు పూలతో గణపతిని అర్చించండి.

